నేటి దినపత్రిక

సూర్య

www.suryaa.com

visit us @ http://epaper.suryaa.com

గురువారం | 31 జనవరి 2019 | విజయవాడ

సంపుటి 12 | సంచిక 92

| పేజీలు 12+16 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

అనుగ్రహం

శ్రీ విళంబి నామ సంవత్సరం, ఉత్తరాయనం, హేమంత రుతువు, పుష్యమాసం, బహుళ పక్ష తిథి : ఏకాదశి రా.7.29, నక్షత్రం. జ్యేష్ఠ రా.9.10, వర్జ్యం లేదు

రాహుకాలం: మ.1.30 నుంచి 3.00 వరకు, దుర్ముహూర్తం: ఉ.10.00 నుంచి 10.48 వరకు, తిరిగి మ. 2.48 నుంచి 3.36 వరకు సూర్యోదయం : ఉ.6.37 గం; సూర్యాస్తమయం: సా.5.56

పదేళ్లలో నం.1

ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ నరసింహన్



సంక్షేమానికి అధిక ప్రాధాన్యం | ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల రెట్టింపు

- రాష్ట్ర నాయకత్వంతో కష్టాల నుంచి గట్టెక్కాం
- 2029 నాటికి ఏపీ నంబర్ వన్
- కేంద్ర మద్దతు లేకపోయినా అభివృద్ధి
- ఇబ్బందులున్నా 'సంక్షేమం' కొనసాగిస్తున్నాం'
- నిధులు వెనక్కి తీసుకోవడం ఊహించని పరిణామం
- రాష్ట్ర గవర్నర్ ఈ.యస్.ఎల్ నరసింహన్

సంక్షేమానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నాం. ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను రెట్టింపు చేశామని రాష్ట్ర గవర్నర్ ఈ.యస్.ఎల్ నరసింహన్ తెలిపారు. ఏపీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు బుధవారం ప్రారంభమయ్యాయి. ఫిబ్రవరి 5న ఓటాన్ అకౌంట్‌ను సభలో ప్రవేశపెట్టనున్నారు. ఉభయసభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగించారు. "సంక్షేమానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నాం. వ్యవసాయం, అనుబంధరంగాల్లో 11 శాతం వద్ధిరేటు. 2050 నాటికి ప్రపంచంలోనే ప్రముఖ ప్రాంతంగా ఏపీ ఉంది. ఆదరణ పథకం కింద వత్తిదారులకు పరికరాలు ఇస్తున్నాం" అని గవర్నర్ చెప్పారు. ఆటోలు, ట్రాక్టర్లకు పన్నుమినహాయింపునిచ్చామని, నాలుగున్నరేళ్లలో విభజన సమస్యలు పరిష్కారానికి నోచుకోలేదని విమర్శించారు. ఏపీ విభజన అసంబద్ధంగా జరిగిందన్నారు.

(అమరావతి సూర్య ప్రధాన ప్రతినిధి) : విభజన కారంగాణ ఏపీ ఎంతో నష్టపో యిందని, ఏపీకి ఇస్తామన్న ప్రత్యేక హోదా ఇవ్వలేదని ఆయన ఆరోపించారు. ఏపీ అభివద్ధిపై ఇది తీవ్ర ప్రభావం చూపిందని, కేంద్ర మద్దతు లేకపోయినా అభివద్ధిలో దూసుకెళ్తున్నామని గవర్నర్ వివరించారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నా సంక్షేమ పథకా లు కొనసాగిస్తున్నామని తెలిపారు. 10 శాతం ఈడబ్ల్యూఎస్‌లో 5 శాతం కావులకు ఇవ్వబోతున్నామని, 2029 నాటికి ఏపీ నెంబర్ వన్ రాష్ట్రంగా అవతరిస్తుందని పేర్కొన్నారు. అనేక బీసీ ఫెడరేషన్లకు కార్పొ రేషన్లుగా మారుస్తామని, ఆకస్మిక మరణా లతో ఆవ్తులను కోల్పోయినవారికి చేయూ తనిస్తున్నామని నరసింహన్ తెలిపారు. ఇబ్బందులున్నా 'సంక్షేమం' కొనసాగి స్తున్నాం : రాష్ట్రం విభజన నష్టాల నుంచి కోలుకుని అభివద్ధి పథంలో మిగతా 6లో



రానున్నది మధ్యంతర బడ్జెట్



- స్పష్టం చేసిన పియూష్ గోయల్
- ఓటాన్ అకౌంట్‌కే మొగ్గు
- పూర్తి స్థాయి బడ్జెట్‌ను కేంద్రం ప్రవేశపెట్టబోతుందని వార్తలు
- ఈ వార్తలను ఖండించిన కేంద్ర ఆర్థిక శాఖ
- ఫిబ్రవరి 1న బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్న పియూష్ గోయల్

వివరాలు 5లో

ఎన్నికలకు ముందు మత ఘర్షణలు



- అమెరికా హెచ్చరిక
- మోడీ హిందుత్వ నినాదాన్ని ఎత్తుకుంటే ఇబ్బందే
- దేశంలో ముస్లింలు ఏకాకి అయిపోతారు
- ఉగ్రవాదులకు మంచి అవకాశం దొరుకుతుంది
- పాక్ ప్రేరేపిత ఉగ్రవాదులు రెచ్చిపోయే అవకాశం
- అదే జరిగితే భారత్‌కు ఇబ్బందే
- యూఎస్ తాజా నివేదిక

వివరాలు 6లో

రూ. 34 వేలకు బంగారం ధర



- బుధవారం రూ. 330 పెరిగిన పది గ్రాముల పసిడి ధర
- అత్యంత గరిష్ఠానికి బులియన్ మార్కెట్
- ఆచితూచి వ్యవహరించిన ఇన్వెస్టర్లు
- ఫ్లాట్‌గా ముగిసిన మార్కెట్లు
- అమెరికా-చైనాల మధ్య జరగనున్న వాణిజ్య చర్చలు
- ఒక పాయింట్ నష్టపోయిన సెన్సెక్స్

వివరాలు 5లో

అన్నా హజారే దీక్ష



వివరాలు లోపలి పేజీల్లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

ఎపిలో వైసిపికి 23, టిడిపికి 2, తెలంగాణలో టిఆర్ఎస్‌కు 10

హంగ్ లోక్‌సభే



- హంగ్ లోక్‌సభకే అవకాశం
- 'టైమ్స్ నౌ- విఎంఆర్' సర్వే
- ఎన్‌డిఎకు 251, యుపిఎకు 156
- బీజేపీకి కష్టకాలమేనని అంచనా
- లోక్‌సభ ఎన్నికల సర్వే

రానున్న లోక్‌సభ ఎన్నికలకు ముందుగా దేశంలో వివిధ మీడియా సంస్థలు సర్వేల పేరిట జనాభిప్రాయ సేకరణలు చేస్తున్నాయి. తాజాగా 'టైమ్స్ నౌ, విఎంఆర్' సంయుక్తంగా నిర్వహించిన ఒక సర్వేలో ఆసక్తికరమైన ఫలితాలు వెలువడ్డాయి. సర్వే ప్రకారం హంగ్ లోక్‌సభ ఏర్పడే అవకాశాలు కనిపిస్తున్నాయి.

న్యూఢిల్లీ : ప్రస్తుతం అధికారంలో ఉన్న జాతీయ ప్రజాస్వామ్య కూటమి (ఎన్‌డిఎ)కు 251 సీట్లు, ప్రతిపక్ష ఐక్య ప్రజాస్వామ్య కూటమి (యుపిఎ)కు 156 సీట్లు రావచ్చునని సర్వే సూచించింది. యుపిఎ సంఖ్యలో ఉత్తర ప్రదేశ్‌లోని సమాజ్‌వాది పార్టీ (ఎస్‌పి), బహుజన్ సమాజ్ పార్టీ (బిఎస్‌పి) వచ్చే అవకాశం ఉన్న 51 సీట్లు కూడా కలిశాయి. ఇది ఇలా ఉండగా, దక్షిణాదిన రెండు తెలుగు రాష్ట్రాలలోకి ఆంధ్ర ప్రదేశ్‌లో ఉన్న 25 లోక్‌సభ స్థానాలలో ప్రతిపక్షం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ స్వీప్ చేయవచ్చని ఆ సర్వే సూచించింది. ఆ పార్టీకి 23 సీట్లు లభించగలవని సర్వే తెలిపింది. రాష్ట్రంలో అధికారంలో ఉన్న తెలుగు దేశం పార్టీకి తక్కిన రెండు సీట్లు వస్తాయని సర్వే పేర్కొన్నది. జాతీయ ప్రజాస్వామ్య కూటమి (ఎన్‌డిఎ)కు, ఐక్య ప్రగతిశీల కూటమి (యుపిఎ)కు ఒక్క సీటు కూడా రాదని సర్వే సూచించింది. ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఎన్‌డిఎ పని కష్టమేనని సర్వే పేర్కొన్నది. ఇక తెలంగాణలో ఉన్న 17 సీట్లకు సంబంధించి అధికార తెలంగాణ రాష్ట్ర సమితి (టిఆర్ఎస్) పది సీట్లను గెలుచుకుంటుందని సర్వే సూచించింది. యుపిఎకు 5 సీట్లు, ఎన్‌డిఎకు, ఇతరులకు ఒక్కొక్క సీటు రావచ్చని సర్వే పేర్కొన్నది. కాగా, ఆ పర్వే ప్రకారం, అత్యధిక స్థానాలు గల ప్రధాన రాష్ట్రం ఉత్తర ప్రదేశ్‌లో సమాజ్‌వాది పార్టీ (ఎస్‌పి), బహుజన్ సమాజ్ పార్టీ (బిఎస్‌పి) సారథ్యంలోని మహాఘట్‌బంధన్‌దే పైచేయి కావచ్చు. మిగతా 6లో

పెద్ద నోట్ల రద్దు వల్లే అందుబాటులో ఇళ్లు



- నోట్ల రద్దుతో మేలే జరిగింది
- ఎన్నో ఉత్పత్తుల ధరలు తగ్గాయి
- సూరత్ విమానాశ్రయ విస్తరణ
- అభివృద్ధి దిశగా భారతావని: మోడీ
- నరేంద్ర మోడీ ప్రసంగానికి మధ్యలో ఆటంకం

సూరత్ : సొంత ఇంటి కోసం యువత కనే కలలు పెద్ద నోట్ల చలామణీ రద్దు వల్ల సాకారం అవుతున్నాయని ప్రధాని నరేంద్ర మోడీ చెప్పారు. రూ. 500, రూ.1000 నోట్ల చలామణీని రద్దు చే యడం వల్ల ఇళ్ల దరలు తగ్గాయ న్నారు. తాను ఇప్పటి వరకు చేసిన పనులను గత ప్రభుత్వాలు చేయాలంటే, వారికి మరో పాతికేళ్లు పట్టి ఉండేదన్నారు. గుజరాత్‌లోని సూరత్ విమానాశ్రయంలో నూతన టెర్మినల్ విస్తరణకు మోడీ బుధవారం శంకుస్థాపన చేశారు. అనంతరం బహిరంగ సభలో మాట్లా డారు. 'పెద్ద నోట్ల చలామణీ రద్దు వల్ల ఏమి లాభంజరిగిందని నన్ను అడుగుతూ ఉంటారు. ఈ నిర్ణయం మిగతా 6లో

ప్రశ్నలు అడిగితే దిక్కులు చూస్తారా?



- నరేంద్ర మోడీపై మండిపడ్డ కాంగ్రెస్ అధ్యక్షుడు
- నేను మూడు నాలుగు ప్రశ్నలు అడిగాను
- సమాధానం చెప్పే ధైర్యం మోడీకి లేకపోయింది
- తనవైపు చూసే సాహసం చేయలేదన్న రాహుల్

న్యూఢిల్లీ : ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వంపై కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్ గాంధీ మరోసారి మండిపడ్డారు. రఫేల్ యుద్ధ విమానాల ఒప్పందంపై ప్రభుత్వంలోనే అసమ్మతి ఉందని, దీంతో ప్రధాని మోడీకి నిద్ర పట్టడం లేదని ఆరోపించారు. తల్కతోర స్టేడియంలో బుధవారం జరిగిన బహిరంగ సభలో రాహుల్ మాట్లాడారు. తాను ప్రధాని మోడీని మూడు, నాలుగు ప్రశ్నలు అడిగానని, ఆయన అటు, ఇటు, క్రింద, పైన చూశారని, కానీ తన వైపు, తన కళ్లలోకి కళ్లు పెట్టి మాత్రం చూడలేకపోయారని రాహుల్ చెప్పారు. 'కాపలాదారు నా కళ్లలోకి కళ్లు పెట్టి చూడలేకపోయారు' అని మిగతా 6లో

నుమాయిష్‌లో ఘోర ప్రమాదం



- సుమారు 400కుపైగా దుకాణాలకు మంటలు
- తప్పిన ప్రాణ నష్టం-భారీగా ఆస్తి నష్టం
- పొగవల్ల 17 మంది స్వల్ప అస్వస్థతకు గురి
- ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో ఉరుకులు,పరుగులు తీసిన సందర్శకులు
- మంటలను ఆర్పిన 10 అగ్నిమాపక దళాలు
- ఎగ్జిబిషన్ సందర్శకులు ఉచితంగా ప్రయాణం కల్పించిన మెట్రో రైలు యాజమాన్యం
- ఎగ్జిబిషన్‌ను సందర్శించిన జిహెచ్ఎంసి మేయర్, కమిషనర్,నగర పోలీస్ కమిషనర్

వివరాలు 11లో

అంతే ఇంతే!



ప్రియాంక వచ్చాక విశ్వాసం పెరిగినట్టుంది.

కులాల కురుక్షేత్రం?

- ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో జోరందుకొన్న కుల రాజకీయాలు
- బీసీలపై వలవేసేందుకు అన్ని పార్టీల యత్నాలు
- బీసీ నేతల అనైక్యతే ఆ వర్గాల రాజ్యాధికారానికి శాపమా
- చిన్న కులాలకు సైతం వలవేసే పనిలో ప్రధాన పార్టీలు
- మెజారిటి ఓటు బ్యాంకుగా ఉన్న బీసీలు ఓటర్లుగానే మిగులుతున్న వైనం
- కొన్ని కులాల చేతుల్లోనే పార్టీల నాయకత్వ పగ్గాలు
- సరికొత్త రాజకీయ వేదిక దిశగా బీసీల ఆలోచన సాగాలి

(ఏపీ-పొలిటికల్‌బ్యూరో) దేశ సార్వత్రిక ఎన్నికలు, వివిధ రాష్ట్రాల ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో కుల రాజకీయాలు జోరందుకొన్నాయి. ఓ రకంగా కులాల కురుక్షేత్రం జరుగుతోందా అన్న తరహాలో ఎన్నికల వ్యూహాలను ప్రధాన పార్టీలు పదునుపెడుతున్నాయి. పరిమిత సంఖ్యలోనున్న కులాలను మొదలుకొని మెజార్టీ ఓటు బ్యాంకుగానున్న బీసీలను మచ్చికచేసుకొనే పనిలో ప్రధాన రాజకీయ పార్టీలు తలమునక లవుతున్నాయి. కుల రాజకీయాలు అంటే దక్షణాధి రాష్ట్రాలేనని పేరున్నా వాటిలో మిగతా 6లో



తెలంగాణ ఎన్నికల ఫలితాలపై

అనుమానాలున్నాయి

- పదేపదే జర్నలిస్టులు అడిగితేనే ఫలితాలు చెప్పాను
- ఇకపై ముందస్తు ఫలితాలను అంచనా వేయబోను
- టీఎస్ ఈసీపై అనుమానం ఉందన్న లగడపాటి రాజగోపాల్



ఢిల్లీ, సూర్య ప్రతినిధి : ఇకపై ముందస్తు ఫలితాలు చెప్పనని మాజీ ఎంపీ లగడపాటి రాజగోపాల్ తేల్చిచెప్పారు. ఢిల్లీలో మీడియాతో మాట్లాడిన ఆయన ఎన్నికల తర్వాతే తన సర్వే ఫలితాలుంటాయన్నారు. తనపై అనుమానాలు నివత్తి చేయడానికే ఈ నిర్ణయం తీసుకుంటున్నానని చెప్పారు. తిరుపతిలో పదేపదే జర్నలిస్టులు అడగడం వల్లే అప్పుడు ఎన్నికల గురించి మాట్లాడనన్నారు. అంతేకానీ ఎవరి ప్రభావంతోనో తాను ఫలితాలు ప్రకటించలేదన్నారు. తెలంగాణ ఎన్నికల ఫలితాలకు సంబంధించి తన దగ్గర కొన్ని కచ్చితమైన రుజువులున్నాయన్నారు. పార్లమెంట్ ఎన్నికల తర్వాత ఆ విషయాలు చెబుతానన్నారు. తానేమీ నోటి మాటలు చెప్పడం లేదని తెలిపారు. తానేది చాటుమాటుగా చేయనన్నారు. అనుమానాలున్న ఈ సందర్భంలో అధికారంలో ఉన్న వాళ్లు తమ బాధ్యతను నిర్వర్తించాలన్నారు. తన వ్యక్తిత్వంపై మచ్చ వేశారు కాబట్టి ఇవాళ బయటకు వచ్చి సమాధానం చెబుతున్నానన్నారు. బెట్టింగ్‌ల కోసం దొంగ సర్వేలు చేస్తాననడంలో ఏమ్రాత్రం నిజం లేదన్నారు. అదే నిజమైతే మీడియా ముందుకు వచ్చి సర్వేల వివరాలు ఎందుకు బయటపెడతానని రాజగోపాల్ అన్నారు.

ఎన్‌టీఆర్ స్ఫూర్తి అంటే కాంగ్రెస్‌తో పొత్తా :సోము వీర్రాజు



విజయవాడ, మేజర్‌న్యూస్: దివంగత నేత ఎన్టీఆర్ స్ఫూర్తితో పాలన జరిగితే కాంగ్రెస్‌తో టీడీపీ ఎలా పొత్తుపెట్టుకుంటుందని బీజేపీ నేత సోము వీర్రాజు ప్రశ్నించారు. అసెంబ్లీ వేదికగా గవర్నర్ నరసింహన్ అసత్యాలు ప్రసంగించారని మండిపడ్డారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ చంద్రబాబు బీసీ కులాలకు ఎక్కడ మేలు చేశారో చెప్పాలన్నారు. కాపులను బీసీల్లో చేరుస్తామన్న హామీ ఎందుకు నెరవేర్చలేదో తెలపాలన్నారు. కేంద్రం చేసిన వాటన్నటినీ చంద్రబాబు తన ఖాతాలో వేసుకునేందుకు ప్రయత్నిస్తున్నారని చెప్పారు. కేంద్ర సాయం వల్లే రాష్ట్ర ప్రభుత్వం విజయాలు సాధించిందని, 24 గంటల విద్యుత్ సరఫరా కేంద్ర సహకారంతోనే సాధ్యమైందన్నారు. ప్రైవేట్ సంస్థలకు మేలు చేసేందుకే ప్రభుత్వ ప్లాంట్‌లు మూసి ఉత్పత్తి నిలిపేశారని, ఉపాధి హామీ నిధుల్లో వేల కోట్ల దుర్వినియోగం జరిగిందని ఆరోపించారు. 74 అంశాల్లో రాష్ట్రానికి కేంద్రం సహకరిస్తోందని, కేంద్రం సహకరించడం లేదనడం అవాస్తవమన్నారు. కేంద్ర ప్రభుత్వ నిధులతోనే రాష్ట్ర ప్రభుత్వం విజయవంతంగా పథకాలు అమలు చేస్తోందని, రూ.వేల కోట్లు ఇస్తే కేంద్రం సహకరించలేదనడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. ఉపాధిహామి పథకంలో భాగంగా రూ. 9 వేల కోట్ల నిధులను రాష్ట్రానికి ఇచ్చారని, అభివృద్ధి పథకాల అమలులో కేంద్రం భాగస్వామ్యం ఉందని స్పష్టం చేశారు. చంద్రబాబు విడుదల చేసిన 10శ్వేత పత్రాలు అబద్ధాలతో నిండివని విమర్శించారు.

జగన్ చేతిలో..."బీసీ బ్రహ్మాస్త్రం"

● నామినేటెడ్ పోస్టుల్లో మెజార్టి బీసీలకే ● 19న బీసీ గర్జనలో "బీసీ డిక్లరేషన్" వెల్లడి ● పార్లమెంటు సీట్లపైనే ఇప్పటికే హామీలు ●ఎమ్మెల్సీ సీట్లకు అదే తరహా భరోసా ● ప్రజా సంకల్పయాత్రలో బీసీలపై జగన్ హామీల వర్షం ● బీసీల సత్తా గుర్తిస్తున్న జగన్ ● టీడీపీ ఓటు బ్యాంకుపై ప్రత్యేక గురి? ● టీడీపీని చిత్తుచేయడమే లక్ష్యంగా ముందుకు ● ఇటు తెలంగాణలోనూ కేసీఆర్‌ది అదే వ్యూహం ● బీసీలకు పెద్దపీట వేస్తూ ముందుకు ● ఇప్పటికే రెండు రాజ్యసభ సీట్లు బడుగు వర్గాలకు కేటాయించిన కేసీఆర్ ● అన్ని పార్టీలలోని బడుగు నేతలపై వల...టిక్కెట్‌పై హామీ ● సగం సీట్లు బీసీలకేనని ప్రకటించిన కేసీఆర్



(ఏపీ-పొలిటికల్ బ్యూరో) : రాష్ట్రంలో గెలుపును నిర్ణయించే మెజార్టీ ఓటు బ్యాంకుపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ దృష్టిసారిస్తోంది. రాష్ట్ర జనాభాలో సగానికిపైగా ఉన్న బీసీ ఓట్లే లక్ష్యంగా ఆ పార్టీ నాయకత్వం పావులు కదుపుతోంది. ఇందుకోసం బీసీ సంతృప్తి అజెండా చేపట్టాలని నిర్ణయించుకొన్నట్లు సమాచారం. ప్రజా సంకల్ప పాదయాత్ర ముగిసిన నేపథ్యంలో వచ్చే నెల 19వ తేదీన భారీ ఎత్తున్న బీసీ గర్జన చేపట్టాలని వైసీపీ నిర్ణయించిన విషయం తెలిసిందే. వచ్చే నెల 19న జరిగే బీసీ గర్జనలో బీసీ డిక్లరేషన్ ప్రకటించనున్నట్లు ఇప్పటికే వైసీపీ ప్రకటించింది. ఈ నేపథ్యంలో ఈ బీసీ గర్జన ద్వారా ఆ వర్గాలకు ఏం చేయబోయేది ప్రకటించడంతోపాటు ఆచరణలో కూడా చూపాలని వైసీపీ నాయకత్వం భావిస్తోంది. ఇదిలావుంటే ఇప్పటికే బీసీ బలాన్ని గుర్తించిన టీఆర్ఎస్ అధినేత, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర్‌రావు తనదైన శైలీలో బీసీలను ఆకట్టుకొన్నారు. తాను చేపట్టే ప్రతి ప్రభుత్వ కార్యక్రమాన్ని సామాజిక కోణంలో ప్రారంభించడంతో టీఆర్ఎస్‌కు ఎనలేని మైలేజీ తెచ్చిపెడుతోంది. బీసీల విశ్వాసాన్ని గెలుచుకోవడానికి ఏకంగా ఇటీవల ఖాళీ అయిన మూడు రాజ్యసబ సీట్లలో రెండింటిని కేసీఆర్ బడుగువర్గాలకే కేటాయించారు. మరోవైపు ఆంధ్రప్రదేశ్‌లోని ప్రధాన ప్రతిపక్షనేత బీసీల ఓట్లే లక్ష్యంగా అనేక నిర్ణయాలు తీసుకొన్నారు. ఈ కారణంతోనే కేసీఆర్ తిరిగి రెండోసారి తెలంగాణ రాష్ట్రానికి సీఎం అయ్యారు అని రాజకీయ వర్గాలు పేర్కొంటున్నాయి. వచ్చే ఎన్నికల్లో పార్లమెంటు, అసెంబ్లీ టిక్కెట్ల కేటాయింపుల విషయంలో ఇప్పటికే స్పష్టత ఇస్తున్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తాను అధికారంలోకి వస్తే నామినేటెడ్ పదవుల్లో కూడా యాభైశాతానికి పైగా బీసీలకు కేటాయిస్తామన్న హామీని ఇచ్చేందుకు ఆ పార్టీ సిద్ధమవుతోంది. త్వరలో జరగనున్న బీసీ గర్జనలో ఆ విషయంపై వైసీపీ ఓ ప్రకటన చేయనున్నట్లు సమాచారం.

టీడీపీ బీసీ ఓటు బ్యాంకు చేజారనున్నదా...? : నాడు ఎన్‌టిఆర్ తెలుగుదేశం పార్టీని అనతి కాలంలోనే రాష్ట్రంలో అధికారంలోకి తీసుకొని రావడం వెనక ప్రధాన కారణం బీసీ ఓట్లే . అందుకే తన పాలనలో సైతం ఎన్‌టిఆర్ నాడు బీసీలకు పెద్దపీట వేశారు. నాటి నుంచి మొన్నటి ఎన్నికల వరకు బీసీలు టీడీపీ వెంటే నడిచారని చెప్పడంలో ఎలాంటి సందేహం అక్కర్లేదు. ఈ వాస్తవాన్ని గ్రహించకపోవడంవల్లే అధికారానికి దైరమయ్యామన్న భావనలో ఉన్న వైసీపీ నాయకత్వం ఇప్పుడు బీసీలను ఆకట్టుకోవాలన్న ప్రత్యేక అజెండాతో ముందుకెళ్తోంది. రాష్ట్ర జనాభాలో సగమున్న బీసీ ఓట్లను సాధించుకోవడమే లక్ష్యంగా ముందుకెళ్లేందుకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి అందుకు అనుగుణంగా బీసీలపై వరాలు ప్రకటించేందుకు సిద్ధమవుతున్నారు. ఎన్నికలు సమీపిస్తున్న కొద్ది బీసీ వర్గాలకు దగ్గరయ్యేందుకు తనదైన శైలీలో హామీల వర్షం కురిపిస్తున్నారు. రాష్ట్ర శాసనసభ, పార్లమెంటులో తమ జనాభా దామాషా ప్రకారం సీట్లు అడుగుతున్న బీసీల మెప్పుకొసం అందుకు అనుగుణంగా వై.ఎస్.జగన్ వరాలు కురిపిస్తున్నారు. మొన్నటి వరకు టీడీపీ ఓటు బ్యాంకుగా ఉన్న బీసీలను తనవైపు తిప్పుకొనేందుకు తనదైన శైలీలో వ్యవహరిస్తున్నారు. ప్రజా సంకల్పయాత్రలో భాగంగా తనను కలుస్తున్న సామాజికి వర్గానికి అభయమిస్తున్న వై.ఎస్.జగన్ బీసీ సామాజిక వర్గంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. బీసీల ఆత్మీయ భేటీలు ఇప్పటికే పలు జిల్లాలలో పాదయాత్ర సందర్భంగా నిర్వహించిన వై.ఎస్.జగన్ రాష్ట్రంలో ఫలాన చోటు మికు పార్లమెంటు సీటు, ఫలాన చోటు ఎమ్మెల్యే సీటు ఇస్తానని, చట్టసభల్లో ప్రాతినిధ్యం లేని బీసీ కులాలకు ఎమ్మెల్సీగా అవకాశమిస్తానని వై.ఎస్.జగన్ ఇస్తున్న హామీలు బీసీ వర్గాల్లో సైతం ఆత్మవిశ్వాసం పెంపొందిస్తోందని ఆ వర్గాల ప్రతినిధులు సైతం పేర్కొంటున్నారు. మరోవైపు గతానికి భిన్నంగా బీసీ వర్గాలపై ప్రత్యేక శ్రద్ధను వై.ఎస్.జగన్ చూపడంతో వైసీపీ బీసీ నేతలు సైతం సంతోషం వ్యక్తంచేస్తున్నారు. ఇకపై తమ పార్టీపైనా రెడ్డి పార్టీ అన్న ముద్రపోయి అన్ని వర్గాల పక్షపాతి అన్న ముద్ర వస్తుందని వారు ధీమాను వ్యక్తంచేస్తున్నారు.



నామినేటెడ్ వరాలు...? : ప్రతి రాష్ట్రంలో కార్పొరేషన్ ఛైర్మన్ పదవులు మొదలు, డైరెక్టర్లు, దేవాలయ కమిటీలతోపాటు ఇతర ప్రభుత్వ కమిటీలలో నామినేటెడ్ పదవులకు ఆస్కార ముంటుంది. ఇలా ప్రతి రాష్ట్రంలో దాదాపు రెండువేల వరకు నామినేటెడ్ పోస్టులు ఉంటాయి. దీంతో ఎమ్మెల్యే టిక్కెట్లు దొరకని అభ్యర్థులు సైతం నామినేటెడ్ పోస్టులపై ప్రత్యేక దృష్టిపెడుతుంటారు. అయితే ఇప్పటి వరకు ఏ పార్టీ ప్రభుత్వం వచ్చినా నామినేటెడ్ పోస్టులు కేటాయించే విషయంలో బీసీలకు తీవ్ర అన్యాయం చేశారన్న ఆరోపణలు మాత్రం ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఈ ఆరోపణ రాకుండా చూసుకోవడంతోపాటు ఈ నామినేటెడ్ పదవుల్లో బీసీలకు జనాభా దామాషా ప్రకారం న్యాయం చేస్తామన్న హామీని వైసీపీ నాయకత్వం ఇచ్చేందుకు సిద్ధమవుతోంది. త్వరలో జరిగే బీసీ గర్జనలో ఈ ప్రకటనను స్వయంగా వైసీపీ అధినేత వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి చేయనున్నట్లు సమాచారం. రెండువేల వరకు ఉండే నామినేటెడ్ పోస్టులో వెయ్యికి పైగా బీసీ సామాజిక వర్గానికి కేటాయించాలని వైసీపీ అధినేత వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి యోచిస్తున్నట్లు సమాచారం.

పార్టీ పదవుల్లోనూ ప్రాముఖ్యత...? : ఇప్పటి వరకు టీడీపీ ఓటు బ్యాంకుగా ఉన్న బీసీలను తనవైపు క్రమక్రమంగా తిప్పుకోవడంలో వైసీపీ సఫలీకృతమవుతోందని రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు. గత ఎన్నికల్లో సరైన బీసీ విధానం లేకపోవడం వల్లే ఓటమి పాలయ్యామని గుర్తిస్తున్న వైసీపీ నాయకత్వం ఈ సారి మాత్రం బీసీ బాట పట్టాలని నిశ్చయించుకొంది. ఈ నేపథ్యంలోనే వైసీపీ అధినేత వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి మరో కీలక నిర్ణయం తీసుకొన్నట్లు తెలుస్తోంది. వైసీపీ ఇప్పడిప్పుడే సంస్థాగతంగా బలోపేతమవుతోంది. ఈ నేపథ్యంలో పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసే క్రమంలోనే స్థానికంగా మొదలు రాష్ట్ర స్థాయిలో పార్టీలోని వివిధ హోదాల పదవుల్లో బీసీలకు సమన్యాయం చేయాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి భావిస్తున్నట్లు సమాచారం.

ఎన్నికలకు ముందే బీసీలకు భరోసా...? : టీడీపీ ఎప్పుడు విజయం సాధించిన అందులో బీసీ ఓటర్ల పాత్రే కీలకంగా పేర్కొంటుంటారు రాజకీయ విశ్లేషకులు. ఇప్పుడు ఆ సత్యాన్ని గ్రహించిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకత్వం ఈ బీసీ వర్గాల విశ్వాసాన్ని గెలిచేందుకు ఓ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టాలని భావిస్తోంది. ఎన్నికలకు ముందే బీసీల విశ్వాసాన్ని గెలవాలన్న యోచన ఆ పార్టీ నాయకత్వంలో ఉంది. ప్రస్తుతం ఎన్నికల ఏడాది కాబట్టి ప్రతి పార్టీలో ఎన్నికల టీం రూపొందడం సహజం. ఇదే ప్రక్రియ వైసీపీలోనూ ఉంటుంది. అంటే వచ్చే ఎన్నికల్లో గెలుపును సొంతం చేసుకొనే దిశగా వైసీపీ నాయకత్వం కూడా పార్టీలో పలు ప్రక్షాళనలు చేపట్టే అవకాశముందని తెలుస్తోంది. ఇలా పార్టీలో ప్రక్షాళన చేపడితే వివిధ పదవుల భర్తీ కీలకంగా మారుతుంది. ఈ నేపథ్యంలో ప్రక్షాళన చేపడితే, పార్టీని బూత్ స్థాయి నుంచి బలోపేతం చేసే క్రమంలో మెజార్టీ పదవులు బీసీలకు కట్టబెట్టాలని వైసీపీ యోచిస్తున్నట్లు సమాచారం. తద్వారా వచ్చే ఎన్నికలకు ముందు బీసీలకు వైసీపీ అండగా ఉంటుందన్న భావనను కలిగించాలని ఆ పార్టీ నాయకత్వం యోచిస్తున్నట్లు తెలుస్తోంది. వచ్చే అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల్లోనూ బీసీలకు సముచిత ప్రాధాన్యత కల్పిస్తే అప్పుడు కచ్చితంగా ఈ వర్గ ప్రజలు వైసీపీని విశ్వసిస్తారని ఆ పార్టీ నాయకత్వం సమాలోచనలు చేస్తోంది. టీడీపీ తొలినుంచి బీసీ ఓటు బ్యాంకును వాడుకొన్న పార్టీ పదవుల్లో, ఇతర ప్రభుత్వ పదవుల్లో తామ సామాజిక వర్గానికే పెద్దపీట వేసిందన్న ప్రచారాన్ని విస్తృతం చేయాలని వైసీపీ సమాలోచనలు చేస్తోంది. ఇలా ముందే బీసీల విశ్వాసాన్ని గెలిచి ఆపై ఎన్నికల్లో నెగ్గుకురావాలని వైసీపీ నాయకత్వం సమాలోచనలు చేస్తున్నట్లు సమాచారం.

బీసీలకు జై కొట్టిన కేసీఆర్...? : తెలంగాణ ప్రాంతంలో జరిగిన బీసీ ఉద్యమాలపై పట్టున్న కేసీఆర్ తన పాలనలో ప్రతి పథకం సామాజిక కోణంలో తేవగలుగుతున్నారు. దీంతో బీసీల ఆత్మవిశ్వాసం పొందుతున్న కేసీఆర్ ఇటీవల రాజ్యసభ సభ ఎన్నికల్లో రెండు సీట్లు బడుగువర్గాలకు కేటాయించి తన విశ్వాసాన్ని, చిత్తశుద్ధిని ప్రకటించుకోగలిగారని రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు. ఇటీవల బీసీ కుల వృత్తుల పరిరక్షణ, ఆధునీకరణ చేపడుతూ ప్రత్యేక పథకాలను కేసీఆర్ సర్కార్ తీసుకొచ్చిన విషయం తెలిసిందే. కళ్యాణ లక్ష్మి పథకం పేద బీసీ అవివాహితుల కళ్యాణం కోసం తీసుకొచ్చి ఆ వర్గాల్లో ప్రత్యేక ముద్రను సాధించుకొన్నారు. వచ్చే ఎన్నికల్లో బీసీ జనాభా దామాషా ప్రకారం టిక్కెట్లు కేటాయిస్తానని ఇటీవల ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర్‌రావు ప్రకటించిన విషయం తెలిసిందే. తద్వారా బీసీ వర్గాలకు చేరువయ్యేందుకు కేసీఆర్ సఫలీకృతమవుతున్నారని రాజకీయ వర్గాలు పేర్కొంటున్నాయి.

తొలినుంచి బీసీ బాటలో గులాబి అధినేత....? : బీసీ ఓట్ల సతా ఏమిటో తెలిసిన నేతగా కేసీఆర్ తాను అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఆ వర్గాలకు చేరవయ్యేందుకు ప్రతి అడుగు వేస్తూ వస్తున్నారు. తన ప్రభుత్వ పథకాల్లో సామాజిక కోణం జొప్పించడంతోపాటు ఇతర పార్టీల నుంచి వచ్చిన బీసీ నేతలకు కూడా కేసీఆర్ పార్టీలో, ప్రభుత్వ పదవుల్లో సముచిత స్థానం కల్పించారు. రాష్ట్ర ఏర్పాటుకు పూర్వమే కాంగ్రెస్ పార్టీని వీడి టీఆర్ఎస్‌లోకి వచ్చిన సీనియర్ నేత కె.కేశవరావుకు ఏకంగా రాజ్యసభ ఇచ్చి కేసీఆర్ గౌరవించారు. అంతేకాకుండా అదే కాంగ్రెస్ నుంచి వచ్చిన డి.శ్రీనివాస్‌కు సైతం తెలంగాణ ప్రభుత్వ సలహాదారుగా పదవి ఇచ్చి గౌరవించారు. తెలంగాణ కాంగ్రెస్‌లో మరో బీసీ నేతగా పేరున్న దానం నాగేందర్‌ను సైతం టీఆర్ఎస్‌లో చేర్చుకొన్న కేసీఆర్ ఆయన విషయంలోనూ సమన్యాయం పాటించి బీసీలకు మరోసారి దగ్గరయ్యే ప్రయత్నం చేస్తున్నట్లు సమాచారం.

జగన్‌తో అమెరికా కాన్సులేట్ చీఫ్ భేటీ



హైదరాబాద్, మేజర్‌న్యూస్: ఏపీ ప్రతిపక్ష నేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని అమెరికన్ కాన్సులేట్ అధికారి క్యాథరిన్ బి హడ్డా బుధవారం ఆయన నివాసం లోటస్‌పాండ్‌లో కలిశారు. మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా జగన్ మోహన్ రెడ్డి, క్యాథరిన్ లోటస్‌పాండ్‌లోనే గాంధీ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి వైసీపీ మాజీ ఎంపీ పీ.మిథున్ రెడ్డి, పార్టీ రాజ్యసభ సభ్యుడు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి తదితరులు హాజరయ్యారు.

గవర్నర్ చేత అబద్ధాలు చదివించారు

వైసీపీ ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి



హైదరాబాద్, మేజర్‌న్యూస్: అసెంబ్లీ సాక్షిగా గవర్నర్ చేత 40 పేజీల అబద్ధాలు చదవించారని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు గడికోట శ్రీకాంత్‌రెడ్డి విమర్శలు గుప్పించారు. గవర్నర్ ఈఎస్ఎల్ నరసిం హన్ ప్రసంగం అబద్ధాల కరపత్రమని ఎద్దేవా చేశారు. రాజ్యాంగ పదవిలో ఉన్న గవర్నర్ టీడీపీ అబద్ధాల కరపత్రం చదవడం దుర దృష్టకరం. అది ఏపీ ప్రజలు వినాల్సి రావడం దురతదృష్టకరమని వ్యాఖ్యానించారు. పార్టీ కేంద్ర కార్యాలయంలో బుధవారం ఆయన మీడియాతో మాట్లాడారు. గవర్నర్ ప్రసంగంలో సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్లు అని చెప్పించారు. అంటే అసెంబ్లీ దెయ్యాల కొంపనా అని ప్రశ్నించారు. 23 మంది ఎమ్మెల్యేలను కొనుగోలు చేసి, రాజ్యాంగ విలువలను తుంగలో తొక్కిన టీడీపీ ప్రభుత్వ తీరుతో అసెంబ్లీని దెయ్యాల కొంపగా భావించాల్సిన పరిస్థితి తెచ్చారని మండిపడ్డారు. స్పీకర్ పదవికి ఉన్న గౌరవాన్ని కోడెల శివప్రసాద్ కాలరాస్తున్నారని అన్నారు. వైసీపీ ఎమ్మెల్యేలను అసెంబ్లీకి ఆహ్వానించినా రావడం లేదని ఆయన దొంగమాటలు మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. పార్టీ కండువాలు కప్పుకొని కోడెల టీడీపీ సభల్లో పాల్గొంటున్నారని ఫైర్ అయ్యారు. రాష్ట్రాన్ని విడదీసింది కాంగ్రెస్ పార్టీ, విభజన ద్వారా తలెత్తిన సమస్యలను పరిష్కరించాల్సింది కేంద్రంలోని ఎన్డీయే. కానీ, నాలుగేళ్లు ఎన్డీయేతో అధికారాన్ని పంచుకున్న చంద్రబాబు, మళ్లీ ఇప్పుడు గవర్నర్ ప్రసంగంలో కేంద్రం రాష్ట్రానికి అన్యాయం చేసిందని చెప్పించడం దారుణం అన్నారు. జపాన్, సింగపూర్ తరహాలో రాష్ట్రం అభివృద్ధి చెందిందని గవర్నర్ చెప్పారు. జాతీయ సగటు కన్నా ఏపీ వృద్ధి రేటు ఎక్కువని అన్నారు. 55 శాతం వృద్ధి పెరిగినట్లు పేర్కొన్నారు. నిజంగా వృద్ధి పెరిగినట్టు నిరూపించగలరా అని సవాల్ విసిరారు.

17న వైసీపీ బీసీ డిక్లరేషన్ : వై.వి.సుబ్బారెడ్డి



విజయవాడ, మేజర్‌న్యూస్: ఐదేళ్ల పాలనలో బీసీలకు చంద్రబాబు నాయుడు చేసిందేమి లేదని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మాజీ ఎంపీ వైవీ సుబ్బారెడ్డి విమర్శించారు. చంద్రబాబు ప్రభుత్వంలో ఏ వర్గానికీ న్యాయం జరగలేదన్నారు. బుధవారం ఆయన వైసీపీ బీసీ సెల్ అధ్యక్షుడు జంగా కృష్ణమూర్తితో కలిసి మీడియాతో మాట్లాడిన ఆయన రాష్ట్రంలో బీసీల జీవితాలు దుర్భర పరిస్థితిలో ఉన్నాయన్నారు. బీసీలకు న్యాయం చేయాలని పార్టీ అధినేత వైఎస్ జగన్ ఆదేశాల మేరకు ఏడాదిన్నర క్రితమే బీసీ అధ్యయన కమిటీ ఏర్పాటు చేశామని చెప్పారు. బీసీల పరిస్థితిపై కమిటీ అధ్యయనం చేసిందన్నారు. రాష్ట్రంలోని అన్ని బీసీ కుల సంఘాలతో సమావేశమై నివేదిక రూపొందించామని తెలిపారు. ఫిబ్రవరి 17న ఏలూరులో జరిగే బీసీ గర్జనలో వైఎస్ జగన్ బీసీ డిక్లరేషన్ ప్రకటిస్తారని చెప్పారు. బీసీలు ఎవరూ బాబును నమ్మడం లేదు-జంగా : ఐదేళ్లుగా బీసీలను గాలికొదిలేసిన చంద్రబాబు ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో జయహో బీసీ అంటూ మరోసారి మోసం చేయడానికి ప్రయత్నిస్తున్నారని వైసీపీ బీసీ సెల్ అధ్యక్షుడు జంగా కృష్ణమూర్తి విమర్శించారు. చంద్రబాబు పాలనలో బీసీల జీవితాలు దుర్భర పరిస్థితికి వచ్చాయని ఆరోపించారు. ఐదేళ్ల కాలంలో బీసీలకు చంద్రబాబు చేసిందేమిలేదన్నారు. చంద్రబాబు బీసీలపై చేసే వ్యాఖ్యలు దయ్యాలు వేదాలు వల్లించి నట్లు ఉన్నాయని ఎద్దేవా చేశారు. బీసీలు ఎవరూ చంద్రబాబుని నమ్మడంలేదన్నారు. వైఎస్ జగన్ మాత్రమే బీసీలకు న్యాయం చేస్తారని ప్రజలు నమ్ముతు న్నా రని చెప్పారు. వైసీపీ బీసీ అధ్యయన కమిటీ రాష్ట్రమంతా పర్యటించి సమస్య లను గుర్తించిదని, వాటి పరిష్కారం కొరకు వైఎస్ జగన్ బీసీ డిక్లరేషన్ ప్రకటిస్తారని తెలిపారు. బీసీ కులాలన్ని ఏకమై చంద్రబాబుకు బుద్ధి చెప్పాలని కోరారు.

భాషాపండితులకు త్వరలోనే పదోన్నతులు

మండలి చీఫ్‌విప్ పాతూరి సుధాకర్‌రెడ్డి



హైదరాబాద్, మేజర్‌న్యూస్ : భాషాపండితులకు స్కూల్ అసిస్టెంట్ టీచర్లుగా పదోన్నతి కల్పించే హామీ నెరవేర్చే దిశగా రాష్ట్రప్రభుత్వం కసరత్తు ప్రారంభించిందని శాసన మండలి చీఫ్ విప్ పాతూరి సుధాకర్ రెడ్డి తెలిపారు .ముఖ్యమంత్రి ఓఎస్డీ దేశపతి శ్రీనివాస్ తో కలిసి పాఠశాల విద్య శాఖ డైరెక్టర్ విజయ్ కుమార్ తో బుధవారం నాడు ఈ అంశం పై లోతుగా చర్చించానన్నారు.తమ ప్రతిపాదనలను వెంటనే ప్రభుత్వానికి నివేదిస్తానని విజయ్ కుమార్ హామీ ఇచ్చారని పాతూరి తెలిపారు .ప్రాథమికోన్నత పాఠశాలలు ,ఉన్నత పాఠశాలల్లో పనిచేసే వివిధ సబ్జెక్టుల స్కూల్ అసిస్టెంట్ టీచర్ల తరహాలోనే భాషా పండితులకు పదోన్నతి కల్పించేవిషయమై ప్రపంచ తెలుగు మహాసభల సందర్భంగా ముఖ్యమంత్రి కె .చంద్రశేఖర్ రావు ఇచ్చిన హామీ కనుగుణంగా చర్యలు ప్రారంభించాలని పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ ను కోరగా, ఆయన సానుకూలంగా స్పందించారన్నారు .త్వరలోనే భాషాపండితులు తీపి కబురు వింటారని పాతూరి ఆశాభావం వ్యక్తం చేశారు .

హక్కులకై బీసీలు ఉద్యమించాలి

● జనాభా ప్రకారం అన్ని రంగాలలో రిజర్వేషన్లు పెంచాల్సిందే
● బీసీల పై క్రీమీలేయర్‌ను ఎత్తివేయాలి
● బీసీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలి
● రాష్ట్ర వైద్యారోగ్య శాఖ బీసీ ఉద్యోగుల సంఘం సమావేశంలో ఆర్.కృష్ణయ్య



హైదరాబాద్, మేజర్‌న్యూస్ః బీసీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు పెట్టాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం కోఠి మెడికల్ హాల్లో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ బీసీ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు వారాల శ్రీనివాస్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం వచ్చి 71ఏళ్లు గడుస్తున్నా..బీసీలకు రాజ్యాంగ బద్ధమైన హక్కులు దక్కడం లేదన్నారు. దేశంలో 56శాతం బీసీలకు అన్ని రంగాలలో తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. ఉద్యోగ రంగలో 9శాతం, రాజకీయ రంగంలో 14శాతం, పారిశ్రామిక, వాణిజ్య రంగాలలో ఒక్క శాతం కూడా ప్రాతినిథ్యం దక్కడం లేదంటే ఇదెక్కడి ప్రజాస్వామ్యం అని ఆయన ప్రశ్నించారు. బీసీల ఎదుగుదలకు అడ్డంకిగా ఉన్న క్రిమిలేయర్‌ను ఎత్తివేయాలని ఆయన డిమాండ్ చేశారు.

ఇది ప్రజాస్వామ్యదేశం అన్ని కులాలకు, సామాజిక వర్గాలకు వారి, వారి జనాభా ప్రకారం వాటా దక్కవలిసిందే. అప్పుడే దేశంలో సమైక్యత, సమగ్రత, శాంతి, సామరస్యం ఉంటుంది. బలమైన సామాజిక వ్యవస్థ నిర్మాణం కావాలంటే పటిష్టమైన, సమగ్రమైన రాజకీయ వ్యవస్థ ఉండాలి. పటిష్టమైన భారత జాతి నిర్మాణానికి సమర్థవంతమైన రాజకీయ వ్యవస్థ, ఆర్థిక వ్యవస్థల ద్వారా నిర్మించాగలం. కాని భారతదేశంలో పటిష్టమైన వ్యవస్థ నిర్మాణానికి కుల వివక్ష ఒక అవాంచనీయ శక్తిగా ఎదిగి జాతి పరస్పరం సంఘర్శించుకొని వేలాది కులాలుగా చీలిపోయింది. దీనిమూలంగా జాతి ఐఖ్యత, సామాజిక సామరస్యానికి, మానవ వికాసానికి అవరోధంగా తయారైంది. సామాజిక రంగంలో, ఆర్థిక రంగంలో ఈ కుల వివక్ష తొలగాలంటే అన్ని రంగాలలో ముఖ్యంగా విద్యా, ఉద్యోగాలతో పాటు రాజకీయ రంగం, పాలన రంగంలో ఈ కులాలకు ప్రాతినిథ్యం ఇవ్వడం చారిత్రక అవసరం. అందుకోసం దేశవ్యాప్తంగా ఉన్న 2600 బి.సి కులాలకు రావాల్సిన వాటా కోసం మరోసారి అధ్యయనం జరగాలి. చర్చ జరగాలి. బి సి లకు రాజ్యాంగ బద్ధమైన హక్కులు వాటా కల్పించవలసిన సమయం ఆసన్నమైనది. ఎందుకంటే బి సి లు పన్నులు కట్టి రాష్ట్ర కేంద్ర బడ్జెట్ లు పెంచుతున్నారు. బి సి లు కష్టపడి పనిచేసే దేశ సంపద సృష్టిస్తున్నారు. బి.సి లు ఓట్లేసి రాజ్యదికారాన్ని ఇస్తున్నారు. ఇది ఒక కోణం ఇంకొక కోణంలో బి.సి ల మానవ వనరులను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాల్సిన అవసరమం ఉంది. భారతదేశం అగ్రదేశం కావాలంటే దేశ జనాభాలో56 శాతం జనాభా గల బి సి లను అభివృద్ధి చేయకపోతే ఎలా అవుతుంది? అమెరికా లాంటి అగ్రదేశంలో కూడా నల్లజాతియుడైన ఒబామా ఆ దేశ అద్యక్షుడయ్యాడు. కాని ఈ దేశంలో కుల వివక్షకు గురైన శుద్రజాతి బి.సిలకు రాజ్యదికారంలో కనీస వాటా రాకపోవడం ప్రజాస్వామ్యానికి మచ్చ.

రాజ్యాంగ రచన సమయంలోనే బి.సిలకు విద్యా, ఉద్యోగ, రాజకీయ, సామాజిక రంగాలలో రిజర్వేషన్లు పెడితే ఎంతో ప్రగతి జరిగేది. కులతత్వం కనీస స్థాయికి వచ్చేది. బి.సిలకు ఏయే రంగాలాలో అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీలు మరో పోరాటానికి సిద్ధం కావాలని కృష్ణయ్య పిలుపునిచ్చారు.

రాజధాని నిర్మాణంపై అఖిలపక్షం పిలిచారా?

వైసీపీ నేత పేర్ని నాని



విజయవాడ, మేజర్‌న్యూస్: అఖిలపక్షం పేరుతో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కొత్త డ్రామాకు తెరతీశారని వైసీపీ అధికార ప్రతినిధి పేర్ని నాని విమర్శించారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ చంద్రబాబుకు అఖిల పక్షం ఏర్పాటు చేసే అర్హత ఉందా అని ప్రశ్నించారు. పైగా విపక్షాలు హాజరు కాలేదని గగ్గోలు పెడుతున్నారని వ్యాఖ్యానించారు. రాజధాని నిర్మాణం విషయంలో అఖిలపక్షాన్ని పిలిచారా అని నిలదీశారు. టీడీపీ నేతలు భూములు కొనుకున్న చోటునే చంద్రబాబు రాజధాని ప్రకటించారని గుర్తుచేశారు. ఎవరి సలహాలు తీసుకోకుండా రాష్ట్రాన్ని చీకటిమయం చేశారని మండిపడ్డారు. వ్యక్తిగత అవసరాల కోసం చంద్రబాబు ప్రధాని నరేంద్ర మోదీతో లాలుచీ పడ్డారని ఆరోపించారు. ఇప్పుడు ప్రజలు ఛీదరించుకుంటారనే అఖిలపక్షం ఏర్పాటు పేరుతో చంద్రబాబు నాటకాలు ఆడుతున్నారని విమర్శించారు. టీడీపీ, బీజేపీలు కలిసి రాష్ట్ర ప్రజలను వంచన చేశాయని తెలిపారు. చంద్రబాబు దిగజారుడు రాజకీయాలను అందరు గమనిస్తున్నారని, అందుకే ప్రజాపక్షాలు చంద్రబాబు అఖిలపక్షాన్ని బహిష్కరించాయని అన్నారు.



రైతుల ఆదాయం పెంపునకు అన్ని స్థాయిల్లో కృషి జరగాలి

హైదరాబాద్, మేజర్‌న్యూస్: రైతుల ఆదాయం రెట్టింపు కోసం అన్ని స్థాయిల్లో కృషి జరగాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్‌కే జోషి అన్నారు. తరగిపోతున్న సహజ వనరులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు, రసాయన ఎరువులు అందించాలని అధికారులను ఆదేశించారు. నగరంలోని మ్యారిగోల్డ్ హోటల్‌లో నాబార్డు రాష్ట్ర ప్రణాళిక సదస్సు జరిగింది. ఈ సదస్సుకు ఎస్‌కే జోషి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ దూరదృష్టితో వినూత్న పథకాలకు రూపకల్పన చేశారని పేర్కొన్నారు. వ్యవసాయంలో యాంత్రీకరణకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని సీఎస్ సూచించారు. ఖర్చులు తగ్గించి ఉత్పత్తి, ఉత్పాదకత సాధన ద్వారానే ఆదాయం పెంపు సాధ్యమవుతుందని ఎస్‌కే జోషి స్పష్టం చేశారు. సకాలంలో రైతులకు బ్యాంకులు రుణాలు అందజేయాలన్న జోషి, ఈసందర్భంగా 2019-20 వార్షిక ప్రణాళికను విడుదల చేశారు.

మోఢీ రాహుల్ గ్రాఫ్ పడిపోతోంది

- జాతీయ స్థాయిలో ప్రాంతీయ పార్టీలదే కీలకపాత్ర
- విభజన హామీల అమలు నుంచి నిధుల కేటాయింపు వరకు
- తెలంగాణపై వివక్ష చూపుతున్న ప్రధాని మోఢీ
- ఫెడరల్ ఫ్రంట్ ఏర్పాటు కోసం జగన్‌తోపాటు ఇతరులను కలుస్తాం
- ఫెడరల్ ఫ్రంట్ గురించి మాట్లాడే నైతిక హక్కు బాబుకు లేదు
- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, నిజామాబాద్ ఎంపీ కవిత



హైదరాబాద్, మేజర్‌న్యూస్ః ప్రధాని నరేంద్ర మోదీ గ్రాఫ్ రోజు రోజుకు పడిపోతుందని, కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్ గ్రాఫ్‌లో ఎలాంటి పెరుగుదల లేదని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, నిజామాబాద్ టీఆర్‌ఎస్ ఎంపీ కవిత అన్నారు.అందువల్ల జాతీయ స్థాయిలో ప్రాంతీయ పార్టీలు కీలక భూమిక పోషించనున్నాయన్నారు. అన్ని రాష్ట్రాల్లో ప్రాంతీయ పార్టీలు సత్తా చాటుతున్నాయన్నారు. దేశ రాజకీయాల్లో ఫెడరల్ ఫ్రంట్ కీలక పాత్ర పోషిస్తుందని చెప్పారు. చౌపాల్ ఆన్ ట్విట్టర్ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు అడిగిన ప్రశ్నలకు కవిత సమాధానాలిస్తూ ఎంపీ నిధులు ఏడాదికి కనీసం రూ. 25 కోట్లు ఉండాలన్నారు. మోదీ ప్రభుత్వానికి పూర్తి మెజార్టీ ఉన్నా మహిళలకు 33 శాతం రిజర్వేషన్ల చట్టం ఆమోదించలేదని విమర్శించారు. రక్షణ రంగంలో భారత్ స్వావలంబన సాధించాలన్న ఆమె, టీఆర్‌ఎస్ పార్టీ విద్యార్థులను రాజకీయాల్లో ప్రోత్సహిస్తోందని చెప్పారు. నిజామాబాద్‌లో అభివృద్ధి పనులు జరుగుతున్నందున వల్ల ప్రజలకు కొంత అసౌకర్యం కలిగిందన్నారు. రాబోయే రోజుల్లో నిజామాబాద్‌లో మంచినీటి సమస్య, డ్రైనేజీ సమస్యలు ఉండవని చెప్పారు. పసుపు బోర్డు కోసం తమ పోరాటం కొనసాగుతోందన్నారు. పసుపు బోర్డు ఏర్పాటుకు మద్దతు కూడగట్టేందుకు దేశంలోని ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులను కలవడం జరిగిందన్న కవిత, నిజామాబాద్‌లో పసుపు బోర్డు ఏర్పాటు చేయాలని కేంద్రమంత్రులను కలిసి అనేకమార్లు విజ్ఞప్తి చేయడం జరిగిందన్నారు. పసుపు బోర్డు ఏర్పాటుతోనే పసుపు రైతులకు మేలు జరుగుతుందన్నారు. రాష్ట్ర విభజన హామీల అమలు నుంచి మొదలుకొని రాష్ట్రానికి కేటాయించే నిధుల వరకు ప్రధాని మోదీ తెలంగాణపై వివక్ష చూపించారని ఆమె మండిపడ్డారు. ఫెడరల్ ఫ్రంట్ ఏర్పాటు కోసమే వైస్సార్సీపీ అధినేత జగన్మోహన్‌రెడ్డిని కలువడం జరిగిందన్న కవిత, రాబోయే రోజుల్లో వైసీపీతో పాటు ఇతర పార్టీలను కలుస్తామని చెప్పారు.

లోక్‌సభ ఎన్నికల్లో 16 సీట్లు గెలుస్తాం ...

వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో వార్ వన్ సైడేనని ఎంపీ కవిత ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో 16 పార్లమెంట్ స్థానాలను టీఆర్‌ఎస్ కైవసం చేసుకుంటుందని ఆమె పేర్కొన్నారు. మరొక సీటు ఎంఐఎం గెలుచుకుంటుందన్నారు. తెలంగాణలోని 16 ఎంపీ సీట్లలో టీఆర్‌ఎస్‌దే విజయమన్నారు. ఆంధ్రప్రదేశ్ సంక్షేమంపై సీఎం చంద్రబాబు నాయుడుకు చిత్తశుద్ధి లేదని టీఆర్‌ఎస్ ఎంపీ కవిత అన్నారు. బుధవారం జరిగిన మూడో విడత పంచాయతీ ఎన్నికల్లో భాగంగా నిజామాబాద్ జిల్లాలోని పొతంగల్ గ్రామంలో ఆమె ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా లోక్‌సభ సమావేశాల్లో టీఆర్‌ఎస్ అనుసరించనున్న వైఖరిపై, ప్రస్తుత రాజకీయా పరిణామాలపై ఆమె మీడియాతో మాట్లాడారు. సర్పంచ్ ఎన్నికల్లో టీఆర్‌ఎస్ స్వీప్ చేసిందని, రానున్న లోక్‌సభ ఎన్నికల్లో కూడా ఘనవిజయం సాధించనుందని ధీమా వ్యక్తం చేసారు. కేంద్రం ప్రవేశపెట్టనున్న చివరి బడ్జెట్‌పై పెద్దగా ఆశలు లేవని, తెలంగాణకు రావాల్సిన నిధులకు సంబంధించి కేంద్రంపై ఒత్తిడి తీసుకువస్తామని అన్నారు. దేశంలో ప్రధాని నరేంద్ర మోదీ గ్రాఫ్ తగ్గిపోతుందని.. కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్ గాంధీ గ్రాఫ్ పెరగడం లేదని వ్యాఖ్యానించారు. అందుకోసమే తెలంగాణ సీఎం కేసీఆర్ ఫెడరల్ ఫ్రంట్ పేరిట నాన్ బీజేపీ, నాన్ కాంగ్రెస్ నినాదంతో ముందుకు వెళ్తున్నారని తెలిపారు. ఫెడరల్ ఫ్రంట్‌పై చంద్రబాబు చేసిన వ్యాఖ్యలను ఆమె తిప్పికొట్టారు. కేసీఆర్ ఫ్రంట్‌పై మాట్లాడే నైతిక హక్కు చంద్రబాబుకు లేదన్నారు. ఏపీకి ప్రత్యేక హోదా వద్దు.. ప్యాకేజీయే ముద్దు అని చంద్రబాబు అన్న మాటను గుర్తుచేశారు. నాలుగేళ్లుగా దేశానికి బీజేపీనే అవసరమని చెప్పిన చంద్రబాబు, ఇప్పుడు స్వార్థం కోసం కాంగ్రెస్‌తో చేతులు కలిపారని ఎద్దేవా చేశారు. ప్రజల ఆదరణ కోల్పోయిన చంద్రబాబు టెన్షన్‌లో ఉన్నారని తెలిపారు. తెలంగాణ క్యాబినేట్‌పై ఎదురైన ప్రశ్నపై స్పందించిన ఆమె తగిన సమయంలో మంత్రివర్గ విస్తరణ ఉంటుందని అన్నారు.

రక్షణభూములు కేంద్రం కేటాయించడం లేదు...

సచివాలయ నిర్మాణం కోసం డిఫెన్స్ ల్యాండ్ విషయంలో కేంద్రం సహకరించడం లేదని కవిత అన్నారు. ఇదే విషయమై కేంద్ర మంత్రులను కలిసేందుకు ఢిల్లీకి వెళ్తున్నట్లు చెప్పారు. పార్లమెంట్‌లో టీఆర్‌ఎస్ ఎంపీలమంతా పోరాటం చేస్తామని, ప్రధాని మోదీని కూడా కలిసి నిలదీస్తామని తెలిపారు. గరీబీ హఠావో లాంటి కాంగ్రెస్ నినాదాలు స్లోగన్స్ వరకే మిగిలిపోతున్నాయని ఎద్దేవా చేశారు.

క్రియాశీలక రాజకీయాల్లోకి ప్రియాంక గాంధీ వచ్చినా దేశానికి ఒరిగిదేమీ లేదన్న కవిత, బీజేపీ-కాంగ్రెసేతర పార్టీలు కేంద్రంలో రావాలన్నారు. గల్ఫ్ బాధితుల విషయంలో ఏజెంట్లపై చర్యలు తీసుకునే ప్రక్రియ చేపడుతున్నామని కవిత పేర్కొన్నారు.

అమెరికా ఇంటలిజెన్స్ నివేదికపై అసదుద్దీన్ ఫైర్



హైదరాబాద్, మేజర్‌న్యూస్ః అమెరికా ఇంటలిజెన్స్ నివేదికపై మజ్లిస్ పార్టీ అధినేత అసదుద్దీన్ ఒవైసీ స్పందించారు. బుధవారం సోషల్ మీడియా ప్లాట్ ఫాం ట్విట్టర్‌లో స్పందిస్తూ.. మిత్రులారా.. ఖాకీ చెడ్డీలు వేసుకునేవారి(ఆరెస్సె స్) ఎన్నికల ప్రణాళికలపై ఇప్పుడు అమెరిక న్లు కూడా అనుమానం వ్యక్తం చేస్తున్నా రు. కానీ భారతీయ ప్రజలు మాత్రం ఈ హింసను జరగనివ్వరు అని ట్వీట్ చేశారు. అలాగే డేనియల్ కోట్స్ నివేదికపై ఇండియన్ ఎక్స్ ప్రెస్ పత్రికలో ప్రచురితమైన కథనం లింక్ ను ఒవైసీ ఈ ట్వీట్ కు జతచేశారు. కాగా..లోక్ సభ ఎన్నికలకు ముందు భారత్‌లో మత ఘర్షణలు జరిగే అవకాశముందని అమెరికా నేషనల్ ఇంటెలిజెన్స్ కమిటీ చీఫ్ డేనియల్ కోట్స్ చెప్పిన సంగతి తెలిసిందే. మోదీ హిందుత్వ నినాదాన్ని తలకెత్తుకుంటే మత ఘర్షణలు తప్పకపోవచ్చనీ స్పష్టం చేశారు. దీనివల్ల భారత్‌లో ఇస్లామిక్ ఉగ్రవాద సంస్థలు సులభంగా ప్రవేశిస్తాయని హెచ్చరించారు. ఈ మేరకు ఆయన సెనెట్ సెలక్ట్ కమిటీకి ఓ నివేదికను సమర్పించారు.

ఈవీఎంలతో ప్రజలను ఓడించారు : అద్దంకి



హైదరాబాద్, మేజర్‌న్యూస్: తెలంగాణలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఈవీఎంలతో ప్రజలను ఓడించారని రాష్ట్ర కాంగ్రెస్ నేత అద్దంకి దయాకర్ విమర్శించారు. గాంధీభవన్‌లో బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ పోలింగ్ జరిగిన 12గంటల తర్వాత ఈవీఎంలను స్ట్రాంగ్ రూంకి తరలించారని, కొత్త ఈవీఎంలపై తమకు సమాచారం ఇవ్వలేదని విమర్శించారు. 40 రోజులైనా ఈసీ వీవీ ప్యాట్ స్లిప్పుల సమాచారం ఇవ్వడం లేదన్నారు. కాలయాపనతో సాక్ష్యాలు తారుమారయ్యే అవకాశం ఉందని ఆయన అనుమానం వ్యక్తం చేశారు. ఎన్నికల్లో అవకతవకలపై పోరాటం కొనసాగిస్తామన్నారు. అలాగే రానున్న లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేస్తానని అద్దంకి దయాకర్ స్పష్టం చేశారు.

కాంగ్రెస్‌తోనే వెలుగొండ పూర్తి



- ఈ ప్రాజెక్టు కోసం బడ్జెట్‌లో రూ.1500 కోట్లు కేటాయించాలి
- ప్రాణాలు అర్పించైనా రాహుల్‌ను ప్రధానిని చేస్తాం : బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి
- వెలుగొండ ప్రాజెక్టు కోసం ఏలూరి రామచంద్రారెడ్డి దీక్ష

మార్కాపురం, మేజర్‌న్యూస్ః కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే వెలుగొండ ప్రాజెక్టు పూర్తవుతుందని ఆ పార్టీ నేత, నందికొట్కూరు మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. పశ్చిమ ప్రకాశం జిల్లాకు న్యాయం జరగాలంటే, అక్కడి కరువును తరమాలంటే ఈ వెలుగుగొండ ప్రాజెక్టు వెంటనే పూర్తికావాల్సి ఉందన్నారు. ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వం వచ్చే బడ్జెట్‌లో రూ.1500 కోట్లు కేటాయించాలని బైరెడ్డి డిమాండ్ చేశారు. వెలుగొండ ప్రాజెక్టును త్వరగా పూర్తిచేయాలని- రూ.1500 కోట్లు బడ్జెట్‌లో కేటాయించాలని కోరుతూ ప్రకాశంజిల్లా మార్కాపురంలో ఏపీ పీసీసీ అధికార ప్రతినిధి ఏలూరి రామచంద్రారెడ్డి దీక్ష చేపట్టారు. ఈ దీక్షకు ముఖ్య అతిథిగా విచ్చేసిన బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రకాశంజిల్లా ఏర్పడ్డి 50 ఏళ్లు గడిచినా అభివృద్ధి జరగక ఎక్కడేసిన గొంగలి అక్కడే అన్నట్లుగా ఉందన్నారు. వెలుగుగొండ ప్రాజెక్టు విషయంలో చంద్రబాబు సర్కార్ వివక్షను ప్రదర్శిస్తోందన్నారు. కరువు వల్ల రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. దీక్ష చేపట్టిన ఏపీ పీసీసీ అధికార ప్రతినిధి ఏలూరి రామచంద్రారెడ్డి మట్లాడుతూ ఈ ప్రాజెక్టు నిర్మాణ త్వరగా పూర్తిచేసేందుకు వీలుగా ప్రభుత్వంపై ఒత్తిడిని తీవ్రం చేస్తామన్నారు. ఇందుకోసం దశల వారీ ఉద్యమం ఉధృతం చేసి ప్రభుత్వాన్ని నిలదీస్తామన్నారు. ఈ ఉద్యమంలో పార్టీలకు, వర్గాలకు అతీతంగా అందరూ కలసి రావాలని ఆయన పిలుపునిచ్చారు.

ప్రాణాలు అర్పించైనా రాహుల్‌ను ప్రధానిని చేస్తాం-బైరెడ్డి

ప్రాణాలు అర్పించైనా రాహుల్ గాంధీని ప్రధానిని చేస్తామని కాంగ్రెస్ నేత బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ రాహుల్, ప్రియాంకను కర్నూలుకు తీసుకువస్తామని తెలిపారు. కోట్ల కాంగ్రెస్‌ను వీడినా పార్టీకి నష్టం లేదని, జిల్లాలో పార్టీ పటిష్టంగా ఉందని పేర్కొన్నారు. ఇతర పార్టీల నుంచి నాయకుల్ని లాక్కోవడం చంద్రబాబుకు వెన్నతో పెట్టిన విద్య అని వ్యాఖ్యానించారు. జిల్లాలో రెండు పార్లమెంటు, 14 అసెంబ్లీ స్థానాల్లో కాంగ్రెస్ పోటీ చేస్తుందని బైరెడ్డి వెల్లడించారు.

కేసీఆర్‌లాంటి దమ్మున్న నేత దేశానికి అవసరం

టీఆర్‌ఎస్ ఆస్ట్రేలియా అధ్యక్షుడు కాసర్ల నాగేందర్

హైదరాబాద్, మేజర్‌న్యూస్ : తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలోని ఫెడరల్ ఫ్రంట్ ఆవశ్యకతను ప్రపంచా నికి తెలియజేస్తామని టీఆర్‌ఎస్ ఆస్ట్రేలియా అధ్యక్షుడు కాసర్ల నాగేంద ర్ రెడ్డి తెలిపారు. ఫెడరల్ ఫ్రంట్ ఆవశ్యకతను ప్రపంచ వ్యాప్తంగా ఉన్న భారతీయులందరికీ తెలిసేలా సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం చేస్తామని ఆయన చెప్పారు. మేధావులు, వ్యాపారవేత్తలు, మహి ళలు, యువతతో చర్చలు నిర్వహిస్తామన్నారు. ప్రపంచ దేశాలతో భారత దేశం పోటీ పడాలంటే కేసీఆర్ లాంటి దమ్మున్న నాయకుడు దేశ ప్రజలకు అవసరమని నాగేందర్ రెడ్డి అన్నారు. అన్ని వర్గాల వారు అభివృద్ధి చెందాలంటే కేసీఆర్ దేశ రాజకీయాల్లో కీలకపాత్ర పోషించాల్సిన అవసరం ఉందన్నారు. మొన్న ట్రంప్, నిన్న మోదీ సోషల్ మీడియా ద్వారానే ప్రపంచ దృష్టిని ఆకర్షించారని, ఆ విధంగానే కేసీఆర్ ఫెడరల్ ఫ్రంట్‌కు ప్రచారం కల్పిస్తామని నాగేందర్ రెడ్డి తెలిపారు.

అందుకే బహిష్కరించాం

వైసీపీ నేత విజయసాయిరెడ్డి



విశాఖపట్నం, మేజర్ న్యూస్: రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడిన స్పీకర్ నేతృత్వంలో జరిగే అసెంబ్లీ సమావేశాలు ఫలితాలు అందించలేవని, అందుకే అసెంబ్లీ సమావేశాలను బహిష్కరించామని వైసీపీ నేత విజయసాయి రెడ్డి తెలిపారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ అభివృద్ధి నిరోధకశక్తిగా మారిన టీడీపీ అఖిలపక్ష సమావేశం నిర్వహించడం హాస్యాస్పదమన్నారు. తప్పులను కప్పిపుచ్చుకునేందుకే అఖిలపక్ష భేటీ అని వ్యాఖ్యానించారు. ప్రత్యేక హోదాపై అన్ని పార్టీలు యూటర్న్ తీసుకున్నాయని విమర్శించారు. వైసీపీ మొదటి నుంచి హోదా కోసం పోరాడుతోందని చెప్పారు. స్వార్థ ప్రయోజనాల కోసం చంద్రబాబు ప్రత్యేక ప్యాకేజీ అన్నారని విజయసాయిరెడ్డి దుయ్యబట్టారు.

ఓటు వినియోగంపై అవగాహన కల్పించాలి

రజత్ కుమార్



హైదరాబాద్, మేజర్‌న్యూస్: ఓటు హక్కు వినియోగంపై అవగాహన కల్పించాల్సిన బాధ్యత మీడియాపై ఉ ందని ఎన్నికల ప్రధానాధికారి రజత్ కుమార్ అన్నారు. బుధవారం ఎన్ని కల నిర్వహణ – ఓటు హక్కు నమోదుపై ఎన్నికల కమిషన్ అవగాహన కార్యక్రమం నిర్వహించింది. ఈ కార్యక్రమంలో ఎన్నికల ప్రధానాధికారి రజత్ కుమార్, ఆమ్రపాలి పాల్గొన్నారు. రజత్ కుమార్ మాట్లాడు తూ.. ఓటు హక్కు వినియోగంపై అ వగాహన కల్పించాల్సిన బాధ్యత మీడియా రంగంపై ఉందన్నారు. రేడియో కార్యక్రమాల ద్వారా ప్ర జల సందేహాలు తీర్చవచ్చు అని సూచించారు. ట్యాంపరింగ్ జరిగిన ట్లు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఒక వ్యక్తి చెప్పారని పేర్కొన్నారు. ఈవీఎంలను తయారు చేసే కంపెనీకి కూడా తెలియదు అవి ఎక్కడికి డిస్పాచ్ అవుతాయో. తప్పు డు విషయా లను ప్రచారం చేయడం బాధాకరమని రజత్‌కుమార్ పేర్కొన్నారు.

గాంధీకి టి.కాంగ్రెస్ నివాళి




హైదరాబాద్, మేజర్‌న్యూస్ః జాతి పిత మహాత్మ గాంధీ 71 వ వర్ధంతి సందర్భంగా తెలంగాణ కాంగ్రెస్ నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ మేరకు బుధవారం గాంధీభవన్‌లో టీపీసీసీ అధ్యక్షులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీఎల్పీ నాయకులు భట్టి విక్రమార్క, నగర అధ్యక్షులు అంజన్ కుమార్ యాదవ్, టీపీసీసీ ఉపాధ్యక్షులు మల్లు రవి, కుమార్ రావ్ ప్రధాన కార్యదర్శులు బొల్లు కిషన్, ప్రేమ లాల్, సీజే శ్రీనివాస్, కైలాష్, నగేష్ తడితరులు మహాత్మా గాంధీ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మల్లురవి మాట్లాడుతూ రాహుల్ గాంధీ నేతృత్వంలో రెండో స్వతంత్ర పోరాటం మొదలైందని, మోదీ నియంత పాలనను ఓడించి ప్రజా స్వామ్య ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని అన్నారు. నేటి బీజేపీ ప్రభుత్వం గాడ్సేను అనుసరిస్తు ఆయన ఆశయాలు అమలు చేస్తున్నారని గాంధీ ఆశయాల అమలు కోసం కాంగ్రెస్ పోరాటం చేస్తున్నదని మల్లు రవి అన్నారు.

స్వస్థలాలకు బయలుదేరిన గల్ఫ్ బాధితులు




హైదరాబాద్, మేజర్‌న్యూస్ : నిజామాబాద్ ఎంపీ కవిత సహకారంతో 15 మంది గల్ఫ్ బాధితులు హైదరాబాద్ కు చేరుకున్నారు. బాధితులు ఇరాక్ నుంచి మంగళవారం ఢిల్లీకి చేరుకుని అక్కడి నుంచి సంపర్క్ క్రాంతి రైల్‌లో బుధవారం నగరానికి చేరుకున్నారు. 15 మందిని వారి స్వస్థలాలకు పంపించేందుకు తెలంగాణ జాగృతి కార్యకర్తలు అన్ని ఏర్పాట్లు చేశారు. తమకు అన్ని విధాలా సాయం అందించిన ఎంపీ కవితకు జీవితాంతం రుణపడి ఉంటామని బాధితులు పేర్కొన్నారు. ఏజెంట్ల చేతిలో మోసపోయి ఇరాక్ లో చిక్కుకున్న 15 మంది బాధితులను స్వస్థలాలకు తీసుకువచ్చేందుకు ఎంపీ కవిత కృషి చేశారు. బాధితులకు విమాన, రైల్వే ఛార్జీలతో పాటు భోజన ఖర్చులను భరించి, వారు క్షేమంగా స్వస్థలాలు చేరుకునేలా చర్యలు తీసుకున్నారు.

మిషన్ భగీరథ ప్రాజెక్టుపై 3రోజులు వర్క్‌షాప్



హైదరాబాద్, మేజర్‌న్యూస్ః ఇచ్చిన మాట ప్రకారం ప్రజలకు సురక్షిత మంచి నీటిని అందిస్తున్న ప్రభుత్వం, మిషన్ భగీరథ ప్రాజెక్టు సమర్థ నిర్వహణ పై దృష్టి పెట్టింది. వేలకోట్ల రూపాయల ప్రజాధనంతో నిర్మించిన ప్రతిష్టాత్మక ప్రాజెక్టు నిర్వహణ కోసం అత్యుత్తమ పద్ధతులను అన్వేషిస్తోంది. ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర రావు ఆదేశాలతో మిషన్ భగీరథ విభాగం వివిధ దేశాలతో పాటు, దేశంలోని ఇతర రాష్ట్రాలు అవలంబిస్తున్న విధానాలను అధ్యయనం చేస్తోంది. ఈ క్రమంలో నేటి నుంచి మూడు రోజుల పాటు గచ్చిబౌలిలోని ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా ఇస్కీలో వర్క్ షాప్ నిర్వహిస్తోంది. ఈ వర్క్ షాప్ లో మిషన్ భగీరథ ఇంజనీర్లు, అధికారులతో పాటు తాగునీటి సరాఫరా విభాగంలో అనుభవజ్ఞులైన రిటైర్డ్ ఇంజనీర్లు, పలు సంస్థలు పాల్గొంటాయి. ఎలాంటి లోపాలు లేకుండా సమర్థవంతమైన తాగునీటి సరాఫరాకు కావాల్సిన విధానాలపై మూడు రోజుల పాటు సమావేశంలో చర్చిస్తారు. పొద్దున 9 గంటల నుంచి రాత్రి7 గంటల వరకు ఈ వర్క్ షాప్ జరుగుతుంది.

రాష్ట్ర హైకోర్టు చీఫ్ జస్టిస్‌తో బిసి కమిషన్ భేటీ



హైదరాబాద్, మేజర్‌న్యూస్: తెలంగాణ రాష్ట్ర హైకోర్టు తొలి చీఫ్ జస్టిస్ తొట్టతిల్ బి. రాధాకృష్ణన్‌తో బిసి కమిషన్ ఛైర్మన్ బిఎస్.రాములు, సభ్యులు డాక్టర్ వకుళాభరణం కృష్ణమోహన్ రావు, ఆంజనేయగౌడ్ లు ప్రత్యేకంగా సమావేశ మయ్యా రు. బుధవారం హైకోర్టులోని చీఫ్ జస్టిస్ ఛాం బర్‌లో ఈ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ కమిషన్ ఇంగ్లీషు, తెలు గు భాషలలో ప్రచురించి న పలు బిసి కమిషన్ల నివేదికలను, గ్రంథాలను ఆయన కు అంద జేశారు. అలాగే బిసి కమిషన్ రిజర్వేషన్ల పెంపుదలకు సిఫారసు చే స్తూ ప్రభు త్వానికి గతంలో సమర్పించిన తొలి నివేదికలోని పలు అంశాలను చీఫ్ జస్టిస్ దృష్టికి తీసుకెళ్లినట్లు కమిషన్ ఛైర్మన్ తెలిపారు. రాష్ట్రంలో అమలు లో ఉన్న రిజర్వేషన్ల తీరుతెన్నులను, దేశంలో బిసి రిజర్వేషన్లకు ప్రామాణికంగా నిల్చిన పలు కమిషన్ల సిఫార్సులపై చర్చించినట్లు బిఎస్. రాములు తెలిపారు.

సంపాదకీయం

editpage@suryaa.com

పుట్టింటిలోనూ స్థానం కోల్పోయిన కనకదుర్గ!

తిరువనంతపురం : శబరిమలలోని అయ్యప్ప దేవాలయా నికితన మిత్రురాలు బిందుతో కలసివెళ్లి, పోలీసుల సాయం తో స్వామిని దర్శించుకున్న కనకదుర్గ పరిస్థితి ఇప్పు డు మరింత డోలాయమానంలో పడింది. ఇప్పటికే ఆమెను భర్త, అత్త ఇంటివారు ఇంటిలోకి రానిచ్చేందుకు నిరాకరిం చగా, ఆమె ఇప్పుడు ఓ ప్రభుత్వ హోమ్‌లో ఉంటోంది. తాజాగా, పుట్టింటిలోనూ ఇదే పరిస్థితి ఎదురైంది. అత్త ఇం టి వారు ఆదరించని పుట్టింటికైనా వెళ్లాలని ఆమె ప్రయ త్నించగా, సోదరుడు ఆమెను ఇంటిలోకి రానివ్వలేదట. ఈ విషయాన్ని మీడియాకు వెల్లడించిన కనకదుర్గ తమవారం తా తనపై చాలా కోపంగా ఉన్నారని వాపోయింది. అత్త తన తలపై బలంగా కొట్టడంతో దాదాపు వారం రోజులకు పైగా ఆసుపత్రిలో చికిత్స పొంది, ఆపై పుట్టింటికి వెళ్లగా ఆమె సోదరుడు బయటకు తరిమేశాడు. ఇంటిలోకి వెళ్లేందుకు చట్టబద్ధంగా పోరాడనున్నానని వెల్లడించింది.

జీఎస్‌టి ఆదా ఎందుకు తగ్గుతోంది!

కిందటేడాది బడ్జెట్‌ను ప్రవేశపెడుతున్న సందర్భంగా ఆర్థిక లోటును ఆరు లక్షల 24వేల 276కోట్లకు తగ్గిస్తామని లేదా స్థూల జాతీయో త్పత్తిని 3.3శాతానికి పెంచుతామనీ అప్పటి ఆర్థిక శాఖ మంత్రి అరుణ్ జైట్లీ చెప్పారు. ఆ ఏడాది ఏప్రిల్-నవంబర్ మధ్యలోనే ఆర్థికలోటు ఏడు లక్షల 16వేల 625 కోట్లకు పెరిగింది. దీనికి ప్రధాన కారణం జీఎస్‌టి ఆదాయం ఊహించినట్లుగా రాకవపోవడం. ఆరు లక్షల మూడు వేల 900 కోట్ల రూపాయలను జీఎస్‌టి ద్వారా సంపాదించగలమని ప్రభుత్వం భావించింది. ఈ ఆర్థిక సంవత్సరం తొలి తొమ్మిది నెలల్లో ప్రభుత్వం జీఎస్‌టి ద్వారా తెచ్చుకోగలిగింది 3 లక్షల 41వేల 146 కోట్లు మాత్రమే. వార్షిక ఆదాయ లక్ష్యానికి ఇది 56.5శాతం తక్కువ. ఇదే కొనసాగితే మరో లక్షా 49వేల కోట్ల రూపాయలను సముపార్జిం చగలదు. ఇది కూడా పెద్ద సంఖ్య కింద లెక్కే. జీఎస్‌టి ఆదాయం తగ్గిపోవడానికి కారణం ప్రజలు జీఎస్‌టిని సక్రమంగా చెల్లించకపోవడమే. పన్ను చెల్లింపుదారులు జీఎస్‌టి రిటర్న్‌ను దాఖలు చేయడం లేదు. జీఎస్‌టిని ప్రవేశపెట్టిన దగ్గర్నుంచీ ఇదే తీరులో ఉంది. ఆర్థిక సంవత్సరం నడు స్తూ ఉండగా, రేట్లను తగ్గించడం ద్వారా ఈ పరిస్థితి నుంచి బయట పడాలని ప్రయత్నించింది. జులై, డిసెంబర్ నెల ల్లో పన్ను రేట్లను తగ్గిం చింది. ఎక్కువ పన్ను రేట్లు ప్రజలను పన్నులు చెల్లించకుండా ఉండేం దుకు దోహదం చేశాయని జీఎస్‌టి కౌన్సిల్ అంచనా వేసింది. ఇది ఒక కారణం కాగా, ఈవ్యవస్థ మొత్తం సంక్లిష్టం గా మారడాన్ని తప్పుపట్టాలి.

అట్టహాసంగా ప్రవేశపెట్టిన గూడ్స్ అండ్ సర్వీసెస్ టాక్స్(జీఎస్‌టి) కౌన్సిల్ సమావేశమైనప్పుడల్లా ఏదో ఒక సరళీకరణ చేస్తూనే ఉంది. గుజరాత్ అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఆభరణాల వర్తకులకు రాయితీ ఇవ్వడంతో మొదలైన సరళీకరణ తాజాగా కూడా సాగింది. సుశీల్ కుమార్ మోదీ.. బీహార్ ఉప ముఖ్యమంత్రి. నితీశ్ కుమార్ లాలూను వదిలించుకుని బీజేపీ సాయంతో తిరిగి ముఖ్యమంత్రిగా అయిన తరవాత బీజేపీకి దక్కిన ప్రతిఫలమే ఈ ముఖ్యమంత్రి పదవి. ఇక్కడ సుశీల్ ప్రస్తావన ఎందుకంటే పరోక్ష పన్నుల సరళీకరణ ప్రక్రియలో కీలకమైన పాత్ర పోషించారు. ఆసియాలోనే మూడో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థయిన భారత్‌లో ఏకీకృత పరోక్ష పన్ను దేశవ్యాప్తంగా ఎప్పుడో అమలై ఉండేది. లోక్ సభ ఎన్నికలు సమీపంలో ఉండడంతో ప్రధాని మోడీ రాష్ట్రాల ఆర్థికమంత్రుల వినతులను వింటూనే రాజకీయ కోణంలోనూ ఆలోచించారు. పన్ను వివాదాలను పరిష్కరించడానికి ప్రయత్నించారు. జీఎస్‌టి కౌన్సిల్ సైతం పన్ను చెల్లింపుదారులకు ఉపశ మనం కలిగించడానికి అనేక మార్పులను చేస్తోంది. స్వాతంత్ర్యా నంతరం చేపట్టిన అతి పెద్ద పన్ను సరళీకరణ ప్రభుత్వానికి ఏ రకంగా సహాయపడుతుంది? వ్యాపారం చేసుకునే వారు తమ లక్ష్యాన్ని 20 లేదా 40లక్షల రూపాయలుగా నమోదు చేసుకోవడానికి వీలుకల్పిం చారు. ఇది పన్ను విధానాన్ని క్లిష్టంగా మారుస్తుందా అనే అనుమా నమూ లేకపోలేదు. జీఎస్‌టి రిజిస్ట్రేషన్ 50 లక్షల రూపాయల నుంచి ప్రారంభం కావాలని అనేక రాష్ట్రాలు కోరుకున్నాయి. ప్రపంచంలో ఏ ప్రాంతాన్ని పరిగణనలోకి తీసుకున్నప్పటికీ ఇది పెద్ద మొత్తం. జీఎస్‌టిని రూపొందిస్తున్నప్పుడు కూడా 40లక్షల రూపాయల పరిమితి చాలునని భావించారు. 50 లక్షల రూపాయల పరిమితి కావాలని కొన్ని రాష్ట్రాలు కోరుకున్నాయి. పరిమితి పదిలక్షలు పెరిగినా ఆ పరిధిలోకి వచ్చే డీలర్లు రమారమి లక్షమంది ఉంటారు. అంటే పెద్దగా మార్పు లేనట్లే. అలాంటప్పుడు 40 లక్షలైన పెద్దగా ప్రభావం ఉండదని ఆ మేరకు పరిమితిని కౌన్సిల్ సడలించివంది. చత్తీస్‌ఘర్ ఆశ్చర్యకరంగా దీనిని వ్యతిరేకించింది. అప్పట్లో అది బీజేపీ పాలనలో ఉన్న విషయం గమనార్హం. తనకున్న 20లక్షల పరిమితిని సడలించవద్దని పట్టుబట్టింది. కర్ణాటక, పంజాబ్ వంటి కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలు సైతం పరిమితిని పెంచడానికి అంగీకరించనప్పటికీ, ఎట్టకేలకూ 40లక్షల పరిమితిని నిర్ణయించడానికి అంగీకరించాయి. కేరళ, చత్తీస్‌ఘర్ మాత్రమే 20లక్షల పరిమితి ఉండాలని పట్టుబట్టాయి. ఆ సమయంలో కేరళ చరిత్రలోనే అత్యంత దుర్భరమైన వరదల బారిన పడి కోలు కుంటోంది. రిజిస్ట్రేషన్ పరిమితులు రెండు ఉండడం అభిలషణీయం కాదని ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ అభిప్రాయపడ్డారు. స్పెషల్ క్యాటగిరీ ఉన్న కొన్ని రాష్ట్రాలు పదిలక్షల పరిమితి ఉండాలని కూడా కోరాయి. ఈ అంశంపై జైట్లీ ఓటింగ్ వద్దని నిర్ణయించారు. ఎట్టకేలకూ రెండు పరిమితులకు అంగీకరించక తప్పలేదు. ఇది రాష్ట్రాలలో కొద్దిపాటి ఇబ్బందిని సృష్టించింది. వ్యాపారులు 20లక్షల పరిమితికే మొగ్గుచూపారు. ఈ అంశాన్ని రాజకీయ కోణాన్నుంచి చూడరాదు. ఇదంతా చిన్న వ్యాపారుల లబ్ధి కోసమేనని భావించాలి. ఖజానాకు వీరే పెద్దమొత్తంలో పన్నులను చెల్లిస్తారు. కేరళ పరిస్థితిని అర్థం చేసుకోగలిగినప్పటికీ, ఆ రాష్ట్రం జీఎస్‌టిలో పన్ను రాయితీలకు వ్యతి రేకంగా వాదిస్తూ వచ్చిన అంశం ఇక్కడ ప్రాధాన్యతను సంతరిం చుకుంది. సమావేశం బయట రాష్ట్రాల ఆర్థిక మంత్రులు సరళీకరణ గురించి అనుకూలంగానే సంభాషించు కున్నారు. కౌన్సిల్‌లో మాత్రం వ్యతిరేకించేవారు. ఈ విషయాన్ని సుశీల్ కుమార్ మోడీ చెప్పడాన్ని అధికార పక్షం తరఫున సకారాత్మకంగానూ, ప్రతిపక్షం తరఫున నకారాత్మకంగానూ తీసుకోవాల్సిందే.

కాంగ్రెస్ ట్రంప్ కార్డ్ ప్రియాంక

అనితర సాధ్యం



అనితా సలూజ, న్యూఢిల్లీ


- యూపీ కాంగ్రెస్‌లో హుషారు
- ఎన్నికల తరవాతే పొత్తుల ఎత్తులు
- ఇక్కడ ఆధిపత్యం సాధించిన పార్టీదే ఢిల్లీ గద్దె
- తమ్ముడికి మద్దతుగా ప్రియాంక
- వారణాసిలో మోడీపై ప్రియాంక పోటీ?

ఇందిరా గాంధీ పోలికలతో ఉండి.. మంచి వాగ్ధాటితో ఆకట్టుకునే తత్త్వము న్న ప్రియాంక గాంధీ ఎట్టకేలకు క్రియాశీల రాజకీయాల్లోకి అడుగు పెట్టారు. ఆమె రాజకీయాల్లోకి వస్తారా రారా అని జర్నలిస్టులు దశాబ్దకాలంగా వేస్తున్న ప్రశ్నలకు ఎట్టకేలకు ఆమె స్పందించినట్టుంది. ఎట్టకేలకూ రాహుల్ గాంధీ ఆమెను ఏఐసీసీ ప్రధాన కార్యదర్శిగానూ, తూర్పు ఉత్తర ప్రదేశ్‌కు కాంగ్రెస్ ఇన్చార్జిగానూ నియమించినట్లు వెల్లడించారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకీ, యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌కూ ఉత్తర ప్రదేశ్ కీలకం. సరిగ్గా ఆ స్థానానికే ఆమెను ఇన్చార్జిగా ప్రకటించడం సంచలనమే. నిజానికి సోనియా గాంధీకే రాజకీయాలలోకి రావడం ఇష్టం లేదు. అప్పటి పరిస్థితులు ఆమెను రాజకీయాల్లోకి వచ్చేలా ఒత్తిడి తెచ్చాయి. ఆ విధంగా 10 జన్‌పథ్ నుంచి సోనియా బయటకు అడుగుపెట్టారు. ఇది కాంగ్రెస్‌ను రక్షించడం కోసమే చేశారు. బాబ్రీ మసీదును కూల్చివేసిన సమయంలో కాంగ్రెస్ అధ్యక్షుడుగా సీతారం కేసరి వ్యవహరిస్తున్నారు. ఈ సమయంలో కాంగ్రెస్ పార్టీని రక్షించుకునేందుకు సోనియా ప్రచారం చేయడానికి అంగీకరించారు. ఏకే ఆంటోనీ, అహ్మద్ పటేల్, గులాం నబీ ఆజాద్, ప్రణబ్ ముఖర్జీ, పి. చిదంబరం వంటి సీనియర్ నేతలు ఆమెను రాజకీయాల్లోకి వచ్చేలా ఒప్పించగలిగారు. ఆ ఎన్నికలలో సోనియా కాంగ్రెస్‌కు మెజారిటీని సాధించడంలో విఫలమయ్యారు. 1998లో అటల్ బిహారీ వాజపేయి ప్రధాన మంత్రి అయ్యారు. ఇప్పుడు కూడా కాంగ్రెస్ ఇదే రకమైన సవాలును ఎదుర్కొంటోంది. ముందు నొయ్యి-వెనుక గొయ్యిలా పరిణామాలు ఎదురవుతు న్నాయి. చంపడమో లేక చావడమో చేయక తప్పనిసరి పరిస్థితి. డిసెంబర్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో మూడు రాష్ట్రాలను కాంగ్రెస్ ఖాతాలో వేయడంలో రాహుల్ గాంధీ కృతకృత్యుడైనప్పటికీ, ఉత్తర ప్రదేశ్‌లో ఆయన కఠినాతికఠినమైన పోరాటాన్ని ఎదుర్కొనవలసి ఉంటుంది. రాష్ట్రంలో కార్యకర్తలలో నైతిక స్థైర్యాన్ని నింపి, ఎక్కువ ఎంపీలను గెలిపించుకోగలిగితే కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసుకునే అవకాశం ఏర్పడుతుంది.

1989లో నారాయణ దత్ తివారి ముఖ్యమంత్రిగా వ్యవహరించిన తదుపరి కాంగ్రెస్ అంత బలీయంగా ఉన్నట్లు ఎప్పుడూ కనిపించదు. బహుజన్ సమాజ్ పార్టీ, సమాజ్ వాదీ పార్టీ ఆవిర్భావానంతరం కుల సమీకరణాలు ప్రభావం పెరిగింది. అదే సమయంలో అగ్ర వర్ణాలలో ఉన్న పరపతి వల్ల రెండు ప్రాంతీయ పార్టీలతో కాంగ్రెస్ పోటీ పడుతోంది. 2014లో 42.3శాతం ఓట్లతో 71 ఎంపీ స్థానాలను గెలిచినంత సులభసాధ్యమైన పరిస్థితి ఇప్పుడు లేదని బీజేపీ గ్రహించింది. అప్పట్లో మోడీ వేవ్ బీజేపీ అప్రతిహతంగా దూసుకుపోయేలా చేసింది. ప్రస్తుత పరిస్థితిని దృష్టిలో ఉంచుకునే అగ్ర కులాలలో పేదలకు పది శాతం రిజర్వేషన్ ఇస్తూ నిర్ణయం తీసుకుంది. అన్ని పార్టీలకూ ఉత్తర ప్రదేశ్ నిజమైన యుద్ధ భూమి. బీజేపీ, కాంగ్రెస్‌లకు అత్యంత సవాలును విసురుతున్నది ఈ రాష్ట్రమే. కేంద్రంలో ప్రభుత్వం ఏర్పాటుచేయడానికి ఈ రెండు పార్టీలూ పోటీ పడుతున్నాయి. మిగిలి పార్టీలకు ఇది కష్టసాధ్యమే. ఎస్పీ, బీఎస్పీలు సైతం దీనికి అతీతం కాదు. అందుకే ఈ రెండు పార్టీలు చేతులు కలిపాయి. కాంగ్రెస్, బీజేపీలు ఎదగకుండా చేయాలనేది వీటి వ్యూహం. బీజేపీకి అడ్డుకట్ట వేయాలనేది మాయావతి, అఖిలేశ్ యాదవ్ ప్రణాళిక. అదే సమయంలో కాంగ్రెస్‌నూ కట్టడి చేయాలనుకుంటున్నాయి. కాంగ్రెస్‌కు కొన్ని సీట్లను విడిచిపెడితే, ఈ రెండు పార్టీల సీట్లు తగ్గిపోతాయి. ఈ ఉద్దేశంతోనే ఎస్పీ, బీఎస్పీలు కాంగ్రెస్‌ను మహాకూటమిలో కలుపుకోలేదు. అందరూ తన ఎదుగుదలను అడ్డుకోవాలని చూస్తున్నారన్న విషయం వెల్లడైన దిశలో చేసేదేమీ లేక కాంగ్రెస్ తన ట్రంప్ కార్డును బయటకు తీసింది. ప్రియాంక గాంధీ గతంలో సైతం తల్లి, తమ్ముడి నియోజకవర్గాలైన రాయబరేలీ, అమేథీలలో ప్రచారం చేశారు. 33సీట్లున్న ఉత్తరప్రదేశ్‌లో తూర్పు ప్రాంతాన్ని ఆమెకు అప్పజెప్పింది పార్టీ. ఈ ప్రాంతంలోని 20 జిల్లాల్లో 2014లో బీజేపీ తుడిచిపెట్టేసింది. ఓబీసీలు, అత్యంత వెనుకబడిన తరగతులవారు ఈ ప్రాంతంలో 40శాతం పైగానే ఉండడం దీనికి కారణం.



ప్రియాంక గాంధీ ప్రచారం ఈ ప్రాంతంలో వేడిని పెంచుతుందనడంలో సందేహం లేదు. ఆమెలో ఇందిరాగాంధీ పోలికలు ఎక్కువగా ఉండడం పార్టీకి కలిసొచ్చే అంశం. ఆమె వాక్చాతుర్యం, ఛరిష్మాలు వేరెవరితో పోల్చలేనివి. అది మాయావతి కావచ్చు. అఖిలేశ్ కావచ్చు.. మరో రకంగా చెబితే మోడీ కూడా ఆమెతో సరిపోలలేరు. ప్రియాంక రంగంలో ఉండడం కాంగ్రెస్ కార్యకర్తలకు చెప్పలేని బలాన్నిస్తుంది. ఒక్క ఉత్తరప్రదేశ్‌లోనే కాకుండా మొత్తం హిందీ రాష్ట్రాలలో కూడా ప్రభావాన్ని చూపిస్తుందనడంలో ఎటువంటి సందేహమూ లేదు. 2014నాటి ఓట్ల శాతాన్ని నిలబెట్టుకోవడానికి బీజేపీ తీవ్రంగా శ్రమించాల్సి ఉంటుంది.



2014లో కాంగ్రెస్ పార్టీకి 7.5శాతం ఓట్లు పొందింది. ఈ సారి ఈ శాతం కచ్చితంగా పెంపొందుతుందనేది ఖాయం.

ఇప్పటి వరకూ సోనియా గాంధీకి ప్రియాంక అండదండలుగా నిలిచారనేది బహిరంగ రహస్యం. ఇటీవలి కాలంలో రాహుల్ అధ్యక్ష పదవిని స్వీకరించినప్పటి నుంచి ఆమె మరింత చురుగ్గా వ్యవహరిస్తున్నారు. ఇటీవల ముగిసిన ఏఐసీసీ సమావేశాలలో ప్రియాంక అంతా తానై నడిపించారు. ఇద్దరూ తోడబుట్టిన వారైనందున తన తమ్ముడి రక్షణకు ప్రియాంక ముందుండడం ఎంతో సహజం. ముఖ్యంగా కాంగ్రెస్ మనుగడ కోసం ప్రస్తుతం పోరాడుతున్న దశలో ప్రియాంక తన తమ్ముడికి మరింత అండదండలుగా నిలుస్తారు. వీరిద్దరూ ఎంపీ సీట్లను పెంచుకునేందుకు ఉన్న ఏ అవకాశాన్నీ విడిచిపెట్టరు. ఫిబ్రవరిలో ఏర్పాటయ్యే పది ర్యాలీలలో రాహుల్ ప్రసంగించనున్నారు. లక్నో ఒక ర్యాలీతో ఇద్దరూ తమ ప్రచారాన్ని ప్రారంభించనున్నారు. దీనికి ముందు వారిద్దరూ ప్రయాగ్‌రాజ్‌లో గంగా స్నానం చేయన్నురు. అగ్ర కులాలను ఆకట్టుకోవడానికే ఈ స్నానమనేది ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. బ్రాహ్మన్ కార్డ్ ప్రయోగించడమో, మత సెంటిమెంటును ఉపయోగించడమో లేదా ఇతర కులాలను ఆకట్టుకోవడమో .... ఏం చేసినా లోక్ సభ ఎన్నికలలో విజయమే లక్ష్యంగా కాంగ్రెస్ అడుగులేస్తోంది. పార్టీ కార్యకర్తల డిమాండ్ మేరకు ప్రియాంక గాంధీని వారణాసిలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీపై పోటీకి దింపినా దింపచ్చు. ఇందులో ఆశ్చర్యపడాల్సిందేమీ లేదు. ఉత్తర ప్రదేశ్‌లో రాజకీయ వేడిని ఇది మరింత పెంచుతుంది. బీజేపీని ఇంతకుముందెన్నడూ లేనంత ఒత్తిడిలోకి నెడుతుంది.



పది సీట్లు కేటాయించడం ద్వారా కాంగ్రెస్‌తో ఎస్పీ-బీఎస్పీ చేతులు కలుపుతాయనుకోవడం లేదు. రాహుల్ గాంధీ మూడు పార్టీలూ కలిసి మహాకూటమిని ఏర్పాటుచేయాలని భావిస్తున్నారు. కానీ ఇది అంతగా సాధ్యపడేలా లేదు. లోక్ సభ ఎన్నికల ముందు అసలు అవకాశం లేదు. కూటమి అనేది ఎన్నికల తరవాత పరిస్థితిపైనే ఆధారపడి ఉంటుంది. ఉత్తరప్రదేశ్‌పై దృష్టిని కేంద్రీకరించడం ద్వారా కాంగ్రెస్ అత్యంత ఉత్తమమైన ప్రయత్నాన్ని చేస్తోంది. ఉత్తర ప్రదేశ్‌లో గెలవబోయే స్థానాలపైనే భవిత ఆధార పడి ఉందని అందరికీ తెలుసు. ఆశలు



చిగురించే అవకాశమున్న రాష్ట్రం ఇదొక్కటే. ప్రియాంక గాంధీని తూర్పు యూపీకి ఇన్చార్జిని చేయడంతో పాటు, జ్యోతిరాదిత్య సింధియాకు బాధ్యతను కేటాయించి, పార్టీలోకి కొత్త శక్తిని కాంగ్రెస్ చొప్పించింది. ప్రియాంక, జ్యోతిరాదిత్య ఇద్దరూ తమ పూర్తి శక్తిని వినియోగించి, రాష్ట్రంలో కాంగ్రెస్‌కు పునరుత్తేజాన్ని కలిగిస్తారనడంలో ఎటువంటి సందేహమూ లేదు. కొత్త అవతారంతో రాహుల్ గాంధీ ఎప్పుడూ లేనంత శక్తిమంతంగానూ, ఆత్మవిశ్వాసంతోనూ కనిపిస్తున్నారు.

విశ్వసనీయత లేని డీఎస్సీ పరీక్షలు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆన్ లైన్లో నిర్వహిస్తున్న ఉపాధ్యాయ నియామక (డీఎస్సీ) పరీక్షలు నిరుద్యోగులకు తీవ్ర నిరాశను కలిగిస్తున్నాయి. ఏడాదిగా నిరుద్యోగులను ఊరించిన డీఎస్సీ ప్రకటన అభ్యర్థులకు ఆశలు కల్పించింది. ఈ నెల 18 నుండి ప్రారంభమైన డీఎస్సీ (ఎస్జీటీ) ఆన్ లైన్ పరీక్షలు ఉపాధ్యాయ అభ్యర్థులకు చుక్కలు చూపిస్తున్నాయి. ఇప్పటి వరకూ జరిగిన ఎస్జీటీ పరీక్షల్లో ప్రశ్నాపత్రాలు రోజుకో రకంగా ఉన్నాయి. విశ్వసనీయత, సప్రమాణత పాటించకుండా రూపొందించిన ప్రశ్నాపత్రాలతో నిర్వహిస్తున్న ఈ డీఎస్సీ పరీక్షలు అభ్యర్థుల తలరాతలను మార్చేస్తున్నాయి. సులభంగా ప్రశ్నాపత్రం వచ్చిన రోజుల్లో పరీక్షలు రాసిన అభ్యర్థులేమో ఎక్కువ మార్కులు పొందుతుంటే, ప్రశ్నాపత్రం కఠినంగా ఇచ్చిన రోజుల్లో పరీక్షలు రాసిన నిరుద్యోగులు అత్తెసరు మార్కులు పొందుతున్నారు. దీంతో అభ్యర్థులంతా ఇవేం డీఎస్సీ పరీక్షలంటూ తీవ్ర మానసిక క్షోభకు గురవుతున్నారు. ముఖ్యంగా నెల్లూరు, చిత్తూ రు, కడప తదితర జిల్లాలలో 40 లోపే ఎస్జీటీ నియామకాలు చేపడుతుండటంతో కొన్ని కులాల వారికి రిజర్వేషన్ కేటగిరీలో ఒక్క పోస్టు కూడా లేకుండా పోయింది. ఓపెన్ కేటగిరీలో ఉన్న పదిలోపు ఉద్యోగాలనూ ప్రశ్నాపత్రం సులభంగా ఉన్న రోజుల్లో పరీక్ష రాసిన వారు మాత్రమే ఉద్యోగాలు సాధించనున్నారు.

వ్యయప్రయాసల కోర్చి కోచింగ్ లు తీసుకుని అహరహం శ్రమించిన లక్షలాది మంది తెలివైన అభ్యర్థులకు అన్యాయం ఎదురవుతోంది. తక్కువ పోస్టులు.. ఆన్ లైన్ విధానం వెరసి నిరుద్యోగుల పరిస్థితి మూలిగే నక్కపై తాటిపండు పడ్డట్టయ్యింది. దీనికంతటికీ ప్రధానకారణం ఆన్ లైన్ పరీక్ష విధానమే! ఒకవేళ ఈ ప్రభుత్వానికి ఆన్ లైన్ విధానం పై అంత మోజే ఉంటే డీఎస్సీ అనేది ఉద్యోగ నియామక పరీక్ష కాబట్టి ఒక జిల్లా అభ్యర్థులందరికీ ఒకే రోజు పరీక్ష పెట్టాలన్న కనీస అవగాహన ఈ ప్రభుత్వానికి కానీ అధికారులకు కానీ లేదా? అని అభ్యర్థులు ఆవేదన చెందుతున్నారు. గతంలో కూడా 'టెట్' పరీక్షను రెండు సార్లు ఆన్‌లైన్‌లో నిర్వహించి అభాసుపాలైన విద్యాశాఖ, డీఎస్సీ పరీక్షలనూ ఆన్ లైన్‌లో నిర్వహిస్తూ తప్పు మీద తప్పు చేస్తోంది. డీఎస్సీ పరీక్షలు ఆన్ లైన్‌లో పెట్టవద్దని లక్షలాది మంది నిరుద్యోగులు ఎంత మొరపెట్టుకున్నా ప్రభుత్వం పెడచెవిన పెట్టింది. వారి జీవితాలతో ఆడుకుంటోంది. అసలు ఈ ప్రభుత్వానికి నిరుద్యోగులకు అందరూ మెచ్చే పద్ధతిలో ఉద్యోగాలు ఇవ్వడం ఇష్టం లేదా? అని కంటతడి పెడుతున్నారు. కాగితం మీద (ఆఫ్ లైన్ లో) పరీక్షలు నిర్వహించే సత్తా ఈ ప్రభుత్వానికి లేదా? అని ప్రశ్నిస్తున్నారు. నిరుద్యోగుల మనోభీష్టాలకు వ్యతిరేకంగా వ్యవహరించడమే ఈ ప్రభుత్వ కర్తవ్యమా? అని వాపోతున్నారు. మన పొరుగు రాష్ట్రం తెలంగాణ సైతం ఆఫ్ లైన్ లోనే డీఎస్సీ పరీక్షలు నిర్వహిస్తోంది కదా. అలాంటపుడు మన ప్రభుత్వం ఎందుకు కాగితంపై డీఎస్సీ పరీక్షలు నిర్వహించలేక పోతుందో అన్నది వేయి డాలర్ల ప్రశ్నగా మిగిలిపోయింది.

బట్టా రామకృష్ణ, నెల్లూరు.

లంబాడీ తండాలు గులాబీ మయం

మరోసారి టిఆర్ఎస్‌కు పట్టం గట్టారు'
కేసీఆర్ తోనే అభివృద్ధి సాధ్యమని రుజువు
పంచాయతీ ఎన్నికల్లో ఆమోదయోగ్యమైన తీర్పు



తెలంగాణ రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికల్లో లంబాడీ తాండలలో వాన్ సైడ్ వార్ అయింది. మరోసారి గిరిజన లంబాడాలు పార్టీకి పట్టం కట్టి కేసీఆర్ నాయకత్వాన్ని మరింత పట్టిస్తును బలపరిచారు, రాష్ట్రంలో తొలి గ్రామ పంచాయతీ పాలక వర్గ ఎన్నికల్లో గులాబీ జెండాను ప్రతి తండా పంచాయతీల పైనా ఎగురవేశారు, రాష్ట్ర వ్యాప్తంగా తాండలన్నీ గులాబీ మయమయ్యాయి. ముఖ్యమంత్రి కేసీఆర్ గ్రామాలు, తాండలు అభివృద్ధి చెందితేనే రాష్ట్రం అభివృద్ధి సాధ్యమనే మాటను నమ్మి, లంబాడీలు కేసీఆర్ పట్ల విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. తండాలన్నీ తొలి పాలకవర్గం ఏకగ్రీవం చేసుకుని ప్రభుత్వం నుంచి వచ్చే10లక్షల రూపాయలను అభివృద్ధికి ఖర్చు పెట్టచ్చని తీర్మానించుకున్నాయి. కొన్ని చోట్ల పంచాయతీ కార్యాలయం నిర్మించుకోవచ్చు. బహిరంగ సభలు, ధర్నాలు, సమావేశాలు నిర్వహించిన్నవుడు కూడా తండోపతండాలుగా లంబాడీలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మానుకోట ఘటనలో లంబాడీలు కీలక భూమికను పోషించారు. పంచాయతీ ఎన్నికల్లో ప్రతి తండాలో గులాబీ జండా రెపరేప లాడేలా తండా పంచాయతీ ఎన్నికల ఫలితాలు రుజువు చేశాయి. గులాబీ వనంతో తండా లన్ని కేసీఆర్ మాకు సేవాలాల్ మహరాజ్ రూపంలో అండగా ఉంటున్నారని సంతోషాన్ని వ్యక్తం చేశాయి. కేసీఆర్ మాట బంగారు తెలంగాణ బాట అని తండా లని కేసీఆర్ వైపు అని మరోసారి రుజువు అయింది

లంబాడీలు ఎన్నికల లో మహా కూటమి దొంగ హామీలను, మాటలను నమ్మకుండా తండాలో, కారు గుర్తు కు ఓటు వేశారు మళ్ళీ అదే తీర్పును ఇవ్వాలి ఇదే మన తండాలో ఒక సవాల్ గా తీసుకొని అందరు కలిసి తాండల సర్పంచ్ లను ఏకీగ్రీవం చేసుకొని తాండల అభివృద్ధికి పాటుబడాలి, దశాబ్దాలుగా వెనుకబాటుకు గురైన గిరిజనతండాలను గ్రామ పంచాయతీలుగా టీఆర్ఎస్ సర్కార్ గుర్తించింది. వంద శాతం గిరిజనులు ఉన్నటువంటి తండాలను గిరిజనులకే రిజర్వు చేయనుండడంతో మన మీద బాధ్యత పెరిగింది.... ఇక మన తండాల్లో మన స్వయం పాలన రాబోతుంది. దీనిని మనమందరం కలిసి తొలి పాలకవర్గం ఏకీగ్రీవంగా చేసుకోని చరిత్ర తిరగరాద్దాం.. మొదటి ప్రాధ్యానత ఏకీగ్రీవం చేసుకోవడాము, ఇంకా పోటీ తప్పదు అన్నప్పుడు అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలి గిరిజనులలో ఐక్యమతం రాష్ట్రంలో నలుమూలలు వెల్లువెత్తుతున్న ఆనందోత్సాహాలు

ఎన్నోఏళ్ళ కలసాకారం తోనే సాధ్యం అయింది కాబట్టి కేసీఆర్ కి ఋణపడి ఉండాలి. అన్ని తండాలలో పంచాయతీ సర్పంచ్‌లు విజయం సాధించి, సంచలనం సృష్టించి చరిత్రలో చిరస్థాయిగా నిలిచి పోయేలా గిరిజన లంబాడీలు ఐకమత్యంతో ఒకటి రెండు సార్లు ఆలోచించి నిర్ణయం తీసుకోవాలి. రాజకీయాలకు అతీతంగా సర్పంచ్ ఎన్నిక తెలంగాణ ప్రభుత్వం కేటీఆర్ ప్రకటించిన 10 లక్షల నజరానాతో అభివృద్ధికి ప్రణాళికలు ఏకగ్రీవాలపై కులపెద్దలు , గ్రామస్థులను ఏకంచేస్తున్న తండాలో యువత తమ భుజస్కంధాలపై న వేసుకుని ప్రజలకు అవగాహన కల్పిస్తు టీఆర్ఎస్ శ్రేణులు పోటీలేకుండా ఎన్నికవుతున్న సర్పంచ్లు,అలాగే ఏనాడు లేనివిధంగా వేలాదిమంది గిరిజనులకు రాజకీయగా భవిష్యత్తు ఇచ్చిన ముఖ్యమంత్రి కేసీఆర్ ఋణం తీర్చుకోవాలి అంటే కొత్త పంచాయతీ ఎన్నికల్లో పోటీ లేకుండా ఏకగ్రీవంగా చేసుకొని కేసీఆర్ కానుకగా ఇవ్వాలి.

మాతండాలో... మారాజ్యం సాకారం దిశగా ఇప్పటికే తండాలు గూడలు కొత్త గ్రామ పంచాయతీలుగా ఏర్పడి ఎన్నికలు జరుగుతున్న శుభ సందర్భంగా తండాలో కొత్త కోలాహలం వెలువేతడంతో నవ యువ నాయకత్వాన్ని గ్రామ సర్పంచిగా గ్రామపంచాయతీ సర్పంచ్ లను ఎన్నుకోవడానికి తండా ప్రజలందరూ ఆసక్తి చూపిస్తూ తొలి పాలక వర్గానికి ఏకీగ్రీవం మొగ్గు చూవుతున్నారు. తండా యువత ఉద్యోగు లు అందరు కలిసి తండా అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని తాండల అభివృద్ధి పట్ల అవగాహన ఉన్న వ్యక్తి, చదువుకొని ఉన్న వ్యక్తి ఏకీగ్రీవం చేయడానికి సర్వ ప్రయత్నాలు చేస్తున్నారు గతపాలకులు తాండలను అభివృద్ధికి నిధులు కేటాయించడంలో నిర్లక్ష్యం, మౌలిక సదుపాయాల కల్పిచడంలో విఫలం కావడంతో గిరిజన తాండలు అభివృద్ధికి దూరంగా ఉన్నయి. తొలి సారిగా ఎన్నికయిన వారితో తాండల అభివృద్ధికి రూపురేఖలు మారనున్నాయి. తెలంగాణలో మొత్తం 2,130 పంచాయతీలు ఏకగ్రీవమయ్యాయి. వాటికి రూ. 10 లక్షల రూపాయల చొప్పున కేటాయిస్తేరూ 212 కోట్ల రూపాయలు అవుతుంది. స్థానిక ఎమ్మెల్యే లు కూడా ఒక్కొక్కదగ్గర 10, 15 లక్షల రూపాయల ఇస్తామని హామీ ఇచ్చారు. ఈ లెక్కల ప్రకారం గ్రామంలో అభివృద్ధికి మంచి ప్రోత్సాహం అందుతుంది. ఏకగ్రీవంగా ఎన్నికయిన గ్రామాలలో అభివృద్ధి పరుగులు తీస్తుంది. మొత్తానికి కేసీఆర్ ప్రభుత్వంలో గ్రామాలు అభివృద్ధి ఖాయం అనిపిస్తోంది. ఇది తెలంగాణ రాష్ట్రానికి శుభపరిణామమని చెప్పవచ్చు.

గుగులోతు శంకర్ నాయక్, 9908817986

గాడి తప్పుతున్న విద్యా వ్యవస్థ పయనమెటో తెలియదెవరికి?

డా. పోలం సైదులు
9441930361.

దేశ భవిష్యత్ తరగతి గదిలో నిర్మితమవుతుందంటారు, నేటి పౌరులే రేపటి భావి భారత పౌరులంటారు, కానీ నేటి విద్య వ్యవస్థను చూసిన, విద్యా ర్థుల మనుగడ చూసిన , ఆశ్చర్యబోయే విషయాలెన్నో వెల్లడ వుతాయి. వీటన్నింటిని చూస్తుంటే భవిష్యత్ తరాలను తలు చుకుంటేనే బాధేస్తుంది, భయమేస్తుందనడంలో ఎలాంటి ఆశ్చర్యం అక్కర్లేదు. ఒకప్పుడు మన అభివృద్ధికి నిరక్ష రాస్యత ఆటంకమని తలిచారు. క్రమంగా అక్షరాస్యత పెరు గుతున్నప్పటికీ, పరిణామాల తీరు ఒకింత బాధను గురిచే స్తున్నదనడంలో ఆశ్చర్యం అక్కర్లేదు. గతంలో పాఠశాల విద్య పూర్తిచేస్తేనే ఎన్నో ఉపాధి అవకాశాలు, ఎంతో క్రమశిక్షణ తో కూడిన జ్ఞానం అలవడేవి. నేడు ఆ పరిస్థితి లేదు. గతంలో కేవలం ప్రభుత్వ పాఠశాలలున్న సమయంలో అరకొర ప్రయి వేటు పాఠశాలలో చదువుకున్న విద్యార్థులకు ఉపాధ్యాయు డంటే అమితమైన గౌరవం భయం ఉండేది . ఉపాధ్యాయు లను చూస్తే విద్యార్థులు ఆ రకంగా భయపడే వారు . చూస్తేనే భయపడి దాక్కునే పరిస్థితి ఉండేది . అసలు కారణం దండన , వారిచ్చే పనిష్మెం ట్ ఆ రకంగా ఉండేది . కానీ పరిస్థితులన్నీ మారాయి. అన్నీ తిరోగమన మార్గంలో పయనిస్తున్నాయి. నేడు ప్రభుత్వ పాఠశాల లో చదివే విద్యార్థులు తక్కువయ్యారు అంటే దీనికో కారణం వుంది. అదేమిటంటే ప్రస్తుత వ్యవస్థలో ఎన్నో , మరెన్నో విద్య సంస్థలు పుట్టగొడుగుల్లా వెలిశాయి. ప్రభుత్వ ఉపాధ్యాయు లు సహా, అన్ని తరగుతుల ఉద్యోగస్థుల పిల్లలు సైతం ప్రైవేటు విద్యాసంస్థలలో ప్రవేశిస్తున్నారు. వారిని చూసి, దారిద్ర్య రేఖకు దిగువనున్న కుటుంబాలు సైతం వారి పిల్లల ను ప్రైవేటు పాఠశాలలో చేర్పించడానికే ఎక్కువ మక్కువ చూపి, అష్ట కష్టాలు పడుతూ చదివిస్తున్నారు. కానీ విషయ మేమిటో అర్థం కావటంలేదు . పిల్లలపై గల ప్రేమ కారణ మా? ప్రభుత్వ ఉద్యోగులు తగిన సమయం కేటాయించక, తగిన న్యాయం చేయలేమని తలచి వారిపిల్లలను ప్రైవేట్ కు పంపిస్తున్నామనే వార్తా సమాజానికి ఇస్తున్నట్లే కదా ? గతం లో ప్రైవేట్ విద్యాసంస్థలలో సైతం వాటి జీవన మనుగడకై ప్రభుత్వ విద్యా సంస్థల తో పోటీపడి నాణ్యతమైన విద్యానిచ్చి, విద్యార్థులకు జ్ఞానం అందించి, వారి బ్రతుకుదెరువుకు సుమార్గాలు అందించాయి. కానీ నేటి తరంలో కేవలం వ్యాపార సంస్థలుగా మారాయనడంలో ఎలాంటి సంశయం అక్కర్లేదు. దీనికి గల కారణాలెన్నో అందరికి తెలిసిందే. నేడు ప్రైవేటు విద్యా సంస్థలో చదివే విద్యార్థులు ఏనాడో క్రమ శిక్షణ తప్పారని , వారిని చూస్తనే ఉపాధ్యాయులు భయపడే స్థితికి చేరుకున్నారన్నది జగమెరిగిన సత్యం. కారణమేమి టంటే సరైన ఉద్యోగవ కాశాలు లేక తమ కుటుంబ పోషణ నిమిత్తము ప్రైవేట్ లలో పనిచేస్తూ చెప్పుకోలేని బాధలకు గురౌతున్నా రనేది సత్యం.

ఇక్కడ విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్యనం దించాలనుకుంటే ఒక వైపు యాజమాన్యం నుండి, మరో వైపు తల్లిదండ్రుల నుండి ఒత్తిడులు ఎదుర్కో వాల్సిన పరిస్థితి నెలకొంటుంది. అందుకోసం ప్రైవేటు ఉపాధ్యా యులు సైతం కేవలం ఉద్యోగం చేస్తున్నారే తప్పా , విద్యార్థిని సక్రమైన మార్గంలో నిలుపుతూ నాణ్యతమైన విద్యనం దించలేని పరిస్థితి. ఏమైనా స్వతహాగా నిర్ణయాలు తీసుకుం టే రేపొద్దున రోడ్డున పడాల్సిన పరిస్థితి. ఎన్నో కష్టాలు అనుభవించి జ్ఞానం పొంది ఉపాధ్యాయులుగా ఉద్యోగాలు పొంది , రేపటి భావి భారత పౌరులను తీర్చిదిద్దే ప్రభుత్వ ఉపాధ్యాయులు ఎందుకు వారి పిల్లలను మరు స్తున్నారనేది జవాబులేని ప్రశ్నగా మిగిలిపోయింది. మీరు ఒక్క అడుగు ముందుకేసి మీ పిల్లలను అదే పాఠశాలలో చదివిస్తే, పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన పిల్లలు సైతం ధైర్యంతో పాఠశాలకు వస్తారు. అప్పుడు పాఠశాలలు మూతపడే పరిస్థితి ఉండదు అలాగే మరికొన్ని ఉపాధివ కాశాలు వచ్చాయి. ఆ తర్వాత ప్రతి ప్రభుత్వ ఉద్యోగి సైతం తమ పిల్లలను ఇక్కడే చదివించాలనే ఒత్తిడిని తీసుకురా వడానికి అవకాశం ఉండేది. కానీ ఏం జరుగుతుందో ఆలోచించాల్సిన అవసరముంది.విద్యావ్యవస్థ ప్రక్షాళనకై ప్రభుత్వం సైతం ఒక కమిటీని వేసి అన్ని తరహా పాఠశాలలో పరిశోధించి తగిన సమస్యలకు పరిష్కార మార్గాలను చూపు తూ నిర్ణయం తీసుకోవలసిన అవసరం ఎంతైనా ఉన్నది. ప్రభుత్వ పాఠశాలలో సైతం కొంతమంది ఉపాధ్యాయులు నిస్వార్థంతో మేలు చేయాలనే తపనతో పనిచేస్తున్నారు కానీ వారిని మనుగడలోకి రానివ్వకుండా అడ్డుకుంటున్నారనేది వాస్తవం. ఎవరు ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎన్నికవుతు న్నారు ? ఎవరికీ చట్ట సభలలో అవకాశాలు వస్తున్నాయి ? ఏమి చేస్తే వస్తున్నాయో అందరికి తెలిసిందే కదా, ప్రతి ఒక్కరు సమాజ మార్పుకై ముందుకు నడవాలని ఆశిద్దాం.



చట్టంతో ఆడుకుంటే తీవ్రమైన చర్యలు: కార్తీ చిదంబరానికి సుప్రీంకోర్టు వార్నింగ్

న్యూఢిల్లీ: ఎయిర్ సెల్-మ్యాక్సిస్ కేసులో విచారణను ఎదుర్కొంటున్న కేంద్ర మాజీ మంత్రి చిదంబరం కుమారుడు కార్తీ చిదంబరంకు విదేశాలకు వెళ్లేందుకు సుప్రీంకోర్టు అనుమతించింది. ఈ సందర్భంగా కార్తీ చిదంబరంకు సర్వోన్నత న్యాయస్థానం తీవ్ర హెచ్చరికలు జారీ చేసింది. 'మీరు ఎక్కడకు వెళ్లాలనుకుంటే అక్కడకు వెళ్లండి. ఏమి చేయాలనుకుంటే అది చేయండి. కానీ చట్టంతో ఆటలాడవద్దు. విచారణ సంస్థలకు సహకరించండి. సహకరించకపోతే తీవ్ర పరిణామాలను ఎదుర్కొంటారు. భారీ ఎత్తున మీపై చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది' అంటూ వార్నింగ్ ఇచ్చింది. మార్చి 5, 6, 7, 10 తేదీల్లో ఈడీ ముందు హాజరుకావాలని ఈ సందర్భంగా కార్తీని సుప్రీంకోర్టు ఆదేశించింది. విదేశాలకు వెళ్లేందుకు తమ వద్ద రూ. 10 కోట్లు డిపాజిట్ చేయాలని తెలిపింది. టెన్నిస్ టోర్నమెంట్లకు గాను ఫిబ్రవరి, మార్చి నెలల్లో యూకే, స్పెయిన్, జర్మనీ, ఫ్రాన్స్ లకు వెళ్లేందుకు అనుమతించాల్సిందిగా సుప్రీంను కార్తీ కోరారు. ఈ నేపథ్యంలో, గత వారం ఈ పిటిషన్ ను విచారించిన సుప్రీంకోర్టు... కేసు విచారణకు సంబంధించి కార్తీ ఎప్పుడు హాజరుకావాలో తేదీలను తమకు అందజేయాలని ఈడీని సుప్రీం సూచించింది. అయితే, విచారణకు కార్తీ సహకరించడం లేదని... దీంతో, అతన్ని విదేశాలకు వెళ్లేందుకు అనుమతించవద్దని సుప్రీంను ఈడీ కోరింది. కార్తీ విదేశీ పర్యటనల వల్ల తమ విచారణ నెమ్మదిస్తోందని తెలిపింది. ఈ నేపథ్యంలో, కార్తీకి కండిషన్లతో కూడిన అనుమతిని సుప్రీంకోర్టు ఇచ్చింది.

బిజినెస్

రానున్నది మధ్యంతర బడ్జెట్

● స్పష్టం చేసిన పియూష్ గోయల్ ● ఓటాన్ అకౌంట్‌కే మొగ్గు
● పూర్తి స్థాయి బడ్జెట్‌ను కేంద్రం ప్రవేశపెట్టబోతుందని వార్తలు
● ఈ వార్తలను ఖండించిన కేంద్ర ఆర్థిక శాఖ
● ఫిబ్రవరి 1న బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్న పియూష్ గోయల్

ఫిబ్రవరి 1న కేంద్రం పూర్తి స్థాయి బడ్జెట్ ను ప్రవేశపెట్టబోతోందంటూ వార్తలు వస్తున్న సంగతి తెలిసిందే. ఈ వార్తలకు ఆర్థిక శాఖ కొట్టిపారేసింది. తాత్కాలిక బడ్జెట్ ను ప్రవేశపెట్టబోతున్నామని తెలిపింది. కేంద్ర మంత్రి పియూష్ గోయల్ బుధవారం నాడు మీడియాతో మాట్లాడుతూ, 2019-20 ఆర్థిక సంవత్సరానికి గాను కేంద్రం తాత్కాలిక బడ్జెట్ ను మాత్రమే ప్రవేశపెడుతుందని చెప్పారు. వైద్య చికిత్స కోసం కేంద్ర ఆర్థిక మంత్రి అమెరికాకు వెళ్లడంతో... గోయల్‌కు ఆర్థిక శాఖ మంత్రిగా అదనపు బాధ్యతలను అప్పగించారు. దీంతో, పార్లమెంటులో ఆయనే బడ్జెట్ ను ప్రవేశపెట్టనున్నారు.

సాధారణంగా ఎన్నికల ఏడాది మధ్యంతర బడ్జెట్ లేదా ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌ను ప్రభుత్వం ప్రవేశపెట్టడం ఆనవాయితీ. ఎన్నికల అనంతరం కొలువుతీరే ప్రభుత్వం పూర్తిస్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెడుతుంది. ఎన్నికలకు ముందు పరిమిత కాలానికి ప్రభుత్వ వ్యయానికి సంబంధించి అనుమతి అవసరం కావడంతో ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌ను ప్రభుత్వం కొద్దినెలల కాలానికి ప్రవేశపెడుతుంది.

కాగా, ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ వైద్య చికిత్స నిమిత్తం అమెరికా వెళ్లడంతో గత వారం ఆర్థిక మంత్రిగా అదనపు బాధ్యతలు చేపట్టిన పీయూష్ గోయల్ ఫిబ్రవరి 1న బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. ఆర్థిక శాఖ సహాయమంత్రులు పొన్ రాధాకృష్ణన్, శివ్ ప్రతాప్ శుక్లాలు ఇటీవల హల్వా వేడుకతో బడ్జెట్ కసరత్తును ప్రారంభించిన సంగతి తెలిసిందే. కాగా ఫిబ్రవరి చివరిలో బడ్జెట్‌ను ప్రవేశపెట్టే సంప్రదాయానికి మోదీ సర్కార్ స్వస్తిపలుకుతూ ఫిబ్రవరి ఒకటవ తేదీనే బడ్జెట్ ప్రవేశపెడుతుండటంతో ఏప్రిల్‌లో నూతన ఆర్థిక సంవత్సరం ఆరంభానికే మంత్రిత్వ శాఖలు తమ కేటాయింపులు పొందేలా కార్యాచరణ రూపొందించుకునే వెసులుబాటు ఏర్పడింది.



గోవా బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన మనోహర్ పారికర్: గోవా ముఖ్యమంత్రి మనోహర్ పారికర్ బుధవారం శాసన సభలో బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. కొద్ది నెలలుగా ఆయన అనారోగ్యంతో బాధపడుతున్న సంగతి తెలిసిందే. బుధవారం ఆయన ముక్కులో గొట్టంతోనే శాసన సభకు బడ్జెట్‌ను సమర్పించారు. బడ్జెట్ ప్రసంగం సందర్భంగా ఆయన నెమ్మదిగా మాట్లాడారు. ఆయన ఆర్థిక మంత్రిగా కూడా బాధ్యతలు నిర్వహిస్తుండటంతో బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. ఆయనకు ఇరువైపులా సహాయకులు ఉన్నారు. మధ్య మధ్యలో మంచి నీళ్ళు తాగుతూ ప్రసంగించారు. పాంక్రియాటిస్ సంబంధిత వ్యాధితో మనోహర్ పారికర్ బాధపడుతున్న సంగతి తెలిసిందే. ఆయనకు శస్త్ర చికిత్స కూడా జరిగింది. డిసెంబరు నుంచి ఆయన కాసేపు బహిరంగ ప్రదేశాలకు వస్తున్నారు.


30-1-2019 ... మార్కెట్ సమాచారం

సెన్సెక్స్	
ఆరంభం	36,146.55
గరిష్ఠం	36,258.28
కనిష్ఠం	35,996.68
ముగింపు	**35,591.25**
మార్పు (పా)	-1.25
మార్పు (శా)	-0.01

&

నిఫ్టీ	
ఆరంభం	10,859.75
గరిష్ఠం	10,928.50
కనిష్ఠం	10,759.75
ముగింపు	**10,651.80**
మార్పు (పా)	-0.40
మార్పు (శా)	-0.01

ఎన్ఎస్ఈ ఇండియా మార్కెట్ గ్రాఫ్



సెక్టోరల్ ఇండెక్స్‌లు

ఇండెక్స్	ప్రస్తుతం	మార్పు (పా)	మార్పు (శా)
S&P BSE SENSEX 50	11,130.96	-10.10	-0.09
S&P BSE SENSEX Next 50	31,228.19	+41.40	+0.13
S&P BSE 100	10,876.62	-6.51	-0.06
S&P BSE Bharat 22 Index	3,352.44	+24.34	+0.73

అత్యధిక లాభాల్లో...

కంపెనీ (కోడ్)	ప్రస్తుతం	మార్పు (రూ)	మార్పు (శా)
DISHTV	24.10	+2.30	+10.55
GRAPHITE	514.15	+46.70	+9.99
HEG	2,171.10	+196.50	+9.95
KRBL	335.25	+24.50	+7.88
NAVKARCORP	47.15	+3.35	+7.65

భారీ నష్టంలో...

కంపెనీ (కోడ్)	ప్రస్తుతం	మార్పు (రూ)	మార్పు (శా)
GODREJCP	694.90	-62.40	-8.24
LINDEINDIA	477.95	-30.90	-6.07
IL&FSTRANS	7.80	-0.41	-4.99
DHFL	161.60	-8.45	-4.97
RCOM	11.53	-0.60	-4.95

టాప్ టర్నోవర్

కంపెనీ (కోడ్)	ధర (రూ)	టర్నోవర్	వాల్యూమ్
AXISBANK	690.90	123.48	1783015
ICICIBANK	365.25	121.28	3349570
YESBANK	199.40	119.67	5905395
DHFL	161.60	92.34	5721406
IBULHSGFIN	674.00	69.68	1031188

రూపాయి మారకపు విలువ

కరెన్సీ	మారకపు విలువ	కరెన్సీ	మారకపు విలువ
డాలర్	71.2442	యూరో	81.5380
యన్	65.20	పౌండ్	93.2867

రూ. 34 వేలకు బంగారం ధర



● బుధవారం రూ. 330 పెరిగిన పది గ్రాముల పసిడి ధర
● అత్యంత గరిష్ఠానికి బులియన్ మార్కెట్ ● ఆచితూచి వ్యవహరించిన ఇన్వెస్టర్లు ● ఫ్లాట్‌గా ముగిసిన మార్కెట్లు
● అమెరికా-చైనాల మధ్య జరగనున్న వాణిజ్య చర్చలు
● ఒక పాయింట్ నష్టపోయిన సెన్సెక్స్
● 10,651 వద్ద స్థిరపడ్డ నిఫ్టీ

న్యూఢిల్లీ : బులియన్ మార్కెట్లో బంగారం ధరలు అత్యంత గరిష్టానికి చేరాయి గత కొన్ని రోజులుగా అప్‌ట్రెండ్‌లో ఉన్న పసిడి ధర అంతర్జాతీయ కారణాలతో నింగివైపు చూస్తోంది. వరుసగా నాలుగో రోజు కూడా పాజిటివ్ ధోరణిని కనబర్చింది. బుధవారం మరింత ఎగిసి 10 గ్రా. పుత్తడి ధర 34వేల రూపాయల మార్కును టచ్ చేసింది. దీంతో ఎనిమిది నెలల గరిష్ట స్థాయికి చేరుకుంది. గ్త రెండు రోజుల్లో గోల్డ్ ధ్రు రూ. 450 పెరిగాయి. వెండి కూడా ఇదే బాటలో ఉంది. కిలో ధర 330 రూపాయలు ఎగిసి రూ.41,330లు పలుకుతోంది. ఢిల్లీలో 99.9 శాతం స్వచ్ఛత గల 10 గ్రాముల బంగారం ధర రూ. 34,070గా ఉంది. 99.5 శాతం స్వచ్ఛత గల బంగారం రూ. 33,920లు పలుకుతోంది. అదేవిధంగా సావరిన్ 8 గ్రాముల బంగారం ధర రూ. 200 పెరిగి రూ. 25,900గా ఉంది.

ఫెడ్ వడ్డీరేటు, అమెరికా - చైనా ట్రేడ్ వార్ ఆందోళనలు, చైనా టెక్ దిగ్గజం హువావేపై క్రిమినల్ ప్రొసీడింగ్స్ ప్రారంభించడంతో అనిశ్చితి ఏర్పడింది. దీంతో పెట్టుబడిదారులు బంగారం కొనుగోళ్లవైపు మొగ్గు చూపారని బులియన్ వర్గాలు తెలిపింది. అటు అంతర్జాతీయంగా కూడా పుత్తడి ధర పాజిటివ్‌గా ఉంది. స్పాట్ బంగారం 0.1 శాతం పెరిగి 1,315.93 డాలర్లు టచ్ చేసింది.

ఆచితూచి వ్యవహరించిన ఇన్వెస్టర్లు: దేశీయ స్టాక్ మార్కెట్లు ఫ్లాట్‌గా ముగిశాయి. అమెరికా-చైనాల మధ్య వాణిజ్య చర్చలు జరగబోతున్న నేపథ్యంలో, ఇన్వెస్టర్లు ఆచితూచి వ్యవహరించారు. ఈ నేపథ్యంలో, ఈ రోజు ట్రేడింగ్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 1 పాయింట్ నష్టపోయి 35,591కి చేరింది. నిఫ్టీ అర పాయింట్ కోల్పోయి 10,651 వద్ద స్థిరపడింది. బీఎస్ఈ సెన్సెక్స్ లో ఐసీఐసీఐ బ్యాంక్, టాటా స్టీల్, ఎస్బీఐ, యాక్సిస్ బ్యాంక్, బజాజ్ ఫైనాన్స్ తదితర కంపెనీలు లాభపడ్డాయి. రానున్న కేంద్ర బడ్జెట్, గురువారం ఎఫ్అండ్‌వో ముగింపు కారణంగా ట్రేడర్లు అప్రమత్తంగా వ్యవహరించినట్లు విశ్లేషకులు పేర్కొన్నారు. కొటక్ మహీంద్రా బ్యాంక్, బజాజ్ ఆటో, యస్ బ్యాంక్, ఓఎన్జీసీ, ఐటీసీ తదితర కంపెనీలు నష్టపోయాయి. మెటల్, మీడియా, బ్యాంక్స్ 2-1 శాతం లాభపడగా, ఎఫ్ఎంసీజీ, రియల్టీ, ఫార్మా 1-0.25 శాతం మధ్య బలహీనపడ్డాయి. నిఫ్టీ దిగ్గజాలలో ఐసీఐసీఐ, టాటా స్టీల్, యాక్సిస్ 6-5 శాతం మధ్య జంప్‌చేయగా.. హిందాల్కో, హెచ్‌సీఎల్ టెక్, జీ, ఎస్‌బీఐ, బజాజ్ ఫైనాన్స్, యూపీఎల్, ఎల్అండ్‌టీ 3-1 శాతం మధ్య లాభపడ్డాయి. అయితే ఐబీ హౌసింగ్ 5 శాతం పతనమైంది.

యూసీలో వైరల్ అవుతున్న బనానా చాలెంజ్



న్యూఢిల్లీ: ఇండియన్ క్రికెట్ వీరేంద్ర సెహ్వాగ్, ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ మైకేల్ క్లార్క్ చేపట్టిన బనానా చాలెంజ్ యూసీ అందిస్తున్న వీషేర్ చానల్‌లో వైరల్ అవుతోంది. వీరిద్దరూ కలసి తమాషాగా మాట్లాడుకుంటూ, బనానా గేమ్ ఆడుతూ, ఒకరిని ఒకరు చాలెంజ్ చేసుకుంటున్నారు. వీషేర్ చానల్ వినియోగదారుల్లో స్వెగ్‌కు మద్దతిచ్చేవారు ఓ వైపు, క్లార్క్‌కు మద్దతిచ్చేవారు మరోవైపు చేరగా వీరు చేస్తున్న కామెంట్లు వైరల్ అవుతున్నాయి. కళ్లకు గంతలు కొట్టుకుని వీరిద్దరూ అరటిపండ్లను వెతికే క్రమంలో పడుతున్న పాట్లు నవ్వులు పూయిస్తున్నాయి.

ధీరుప్ రాయ్‌కి ఆసియా వ్యాపారవేత్త అవార్డు

న్యూఢిల్లీ: హెచ్ఐఎల్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ అండ్ సీఈఓ ధీరుప్ రాయ్ చౌదరికి 'మోస్ట్ ప్రామిసింగ్ బిజినెస్ లీడర్ ఇన్ ఆసియా' అవార్డు లభించింది. హాంకాంగ్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో ఆయన ఈ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ, ఇంతటి ఘనమైన అవార్డు రావడం తనకెంతో ఆనందాన్ని కలిగిస్తుందన్నారు. తమ సంస్థలోని ప్రతిఒక్కరి కృషితోనే ఈ గుర్తింపు లభించిందని, ఈ అవార్డు హెచ్ఐఎల్ చరిత్రలో ఓ మైలురాయిగా నిలుస్తుందని అన్నారు.

సన్ నెక్స్‌తో వోడాఫోన్ - ఐడియా భాగస్వామ్యం




ముంబై: ప్రముఖ టెలికం నెట్‌వర్క్ వోడాఫోన్ ఐడియా లిమిటెడ్, అతిపెద్ద డీటీహెచ్ నెట్‌వర్క్ సేవల సంస్థ సన్ టీవీ నెట్‌వర్క్‌తో ఒప్పందాన్ని కుదుర్చుకుంది. ఇందులో భాగంగా సన్ నెక్స్ట్ కార్యక్రమాలు వోడాఫోన్, ఐడియా వినియోగదారులకు ప్రత్యేకంగా అందుబాటులోకి రానున్నాయని వోడాఫోన్ ఐడియా సీఎంఓ శశిశంకర్ వెల్లడించారు. నిరంతరం వినియోగదారులకు వారి భాష, సంస్కృతిని దృష్టిలో ఉంచుకుని వినోదాన్ని అందించాలన్న ఉద్దేశంతోనే ఈ భాగస్వామ్యాన్ని కుదుర్చుకున్నట్టు ఆయన వెల్లడించారు.

సెబీ అధికారాలకు కత్తెర?




ముంబై: సెక్యూరిటీ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (సెబీ) అధికారాలకు ప్రభుత్వం కత్తెర వేసేందుకు వ్యూహాన్ని సిద్ధం చేస్తున్నట్లు ఆంగ్ల పత్రికలు కథనాన్ని ప్రచురించాయి. ఇప్పటికే కేంద్రం ఆర్‌బీఐకి కళ్లెం వేసిన విషయం తెలిసిందే. సెబీ ఏవైనా నిర్ణయాలు తీసుకొనే ముందు ఆ ప్రతిపాదనలను ఒక స్వతంత్ర కమిటీకి నివేదించాలని సూచించినట్లు సమాచారం. ఈ కమిటీలో సభ్యులుగా బోర్డు డైరెక్టర్లు ఉంటారా.. బయట వ్యక్తులు ఉంటారా అనే విషయంపై ఇంకా స్పష్టతరాలేదు. ఒక వేళ ఆర్థిక మంత్రిత్వ శాఖకు చెందిన ఆర్థిక వ్యవహారాల విభాగం ఈ కమిటీ సభ్యులను నియమిస్తే ప్రభుత్వానికి సెబీపై మరింత పట్టు లభిస్తుంది. సెబీ నిబంధనలను ఆమోదించే ముందు ఆ ప్రతిపాదనలను ఒక కమిటీ ఎదుట ఉంచాలని ఆర్థిక వ్యవహారాల విభాగం సూచించినట్లు సమాచారం. దీనికి భవిష్యత్తులో సెబీ చట్టానికి సవరణ కూడా చేయాల్సి రావచ్చు. దాదావు 25 ఏళ్ల నుంచి సెబీ స్వతంత్రంగా నిర్ణయాలు తీసుకుంటోంది. కానీ ఈ కొత్త మార్పు వల్ల సెబీ నిర్ణయాలకు జవాబుదారీ బాధ్యతలు కూడా పెరుగుతాయి. కానీ సెబీ కొన్నేళ్లుగా అమల్లోకి తెచ్చిన నియమ నిబంధనల్లో ఒక్కదానిని కూడా పార్లమెంట్ మార్చలేదు. ఈ వార్తలపై సెబీ ఇంతవరకు స్పందించలేదు. అక్టోబర్ నెలలో ఆర్‌బీఐ స్వతంత్రతపై వివాదం చెలరేగింది. అప్పట్లో ప్రభుత్వం ఆర్‌బీఐపై సెక్షన్ 7ఎను ఉపయోగించినట్లు విమర్శలు వెల్లువెత్తాయి. దీని ప్రకారం ఆర్‌బీఐ ఏ నిర్ణయం తీసుకొనే ముందైన ప్రభుత్వంతో చర్చించాల్సి ఉంటుంది. దీంతో ప్రభుత్వం వెనక్కి తగ్గినట్లు అనిపించినా.. బోర్డులోని నామినేటెడ్ డైరెక్టర్ల రూపంలో ఆర్‌బీఐ పట్టు సాధించింది.

మార్చి 31 వరకూ డీ-సర్వ్ స్కీమ్



న్యూఢిల్లీ: రెగ్యులర్ క్యాబ్ మోడల్ కోసం డీ-సర్వ్ స్కీమ్‌ను ఈ సంవత్సరం మార్చి వరకూ పొడిగించినట్టు ఇసుజు వెల్లడించింది. ఇందులో భాగంగా కస్టమర్లు మూడు సంవత్సరాలు లేదా లక్ష కిలోమీటర్ల వరకూ ఉచిత పీరియాడిక్ మెయింటెనెన్స్ ప్యాకేజీని ఎటువంటి అదనపు ఖర్చు లేకుండా అందిస్తామని సంస్థ ఒక ప్రకటనలో తెలిపింది. గత సంవత్సరం సెప్టెంబర్‌లో ఈ స్కీమ్ ప్రార,నం కాగా, డీ-మ్యాక్స్ రెగ్యులర్ క్యాబ్ కొనుగోలుదారుల నుంచి అపూర్వమైన స్పందన వచ్చిందని పేర్కొంది.

సేఫ్టీకి మరింత ప్రాధాన్యం: ఉబర్



న్యూఢిల్లీ: సుఖమైన, సౌకర్యవంతమైన ప్రయాణాన్ని అందించడమే తమ లక్ష్యమని, ఇందులోసం డ్రైవర్ల ఎంపిక విషయంలో సేఫ్టీకే అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నామని ఉబర్ ప్రకటించింది. ఇటీవలే డ్రైవర్ సేఫ్టీ టూల్ కిట్‌ను ఆవిష్కరించామని, ఇందులో డ్రైవర్ల సేఫ్టీ ఫీచర్లు, రైడర్లకు ఉపయోగపడేలా కమ్యూనిటీ గైడ్‌లైన్స్ అందిస్తామని సంస్థ భారత ప్రతినిధి ప్రభ్‌జీత్ సింగ్ తెలిపారు. డ్రైవర్ల భాగస్వామ్యం లేకుండా ఉబర్‌ను ఊహించుకోలేమని, సంస్థ విస్తరణకు వారే కీలకమని ఈ సందర్భంగా ఆయన వ్యాఖ్యానించారు.

టాటా మోటార్స్ 'ఫోటో ఓకే ప్లీజ్'

న్యూఢిల్లీ: టాటా మోటార్స్ వాహనాలను నడిపే డ్రైవర్లకు మరింత దగ్గరయ్యేందుకు 'ఫోటో ఓకే ప్లీజ్' పేరిట సరికొత్త పోటీని సంస్థ ప్రకటించింది. ఇప్పటికే ఈ కాంటెస్ట్ ప్రారంభంకాగా, 5,500 మంది డ్రైవర్ల నుంచి 13 వేలకు పైగా ఫోటోలతో రిజిస్టర్లు వచ్చాయని సంస్థ ఓ ప్రకటనలో తెలిపింది. డ్రైవర్లు వారి ప్రయాణ అనుభవాల నుంచి ఫోటోలను షేర్ చేసిన వేళ, వాటిని న్యాయ నిర్ణేతలు పరీక్షించి బహుమతులు అందించనున్నారని 'ఎట్ టాటా డాట్ ట్రక్స్' ట్యాగ్‌తో వీటిని పంపాల్సివుంటుందని సంస్థ మార్కెటింగ్, కమ్యూనికేషన్స్ హెడ్ యూటీ రాంప్రసాద్ వెల్లడించారు.

క్యూ-3లో హెరిటేజ్ ఆదాయం రూ. 618 కోట్లు



హైదరాబాద్: అక్టోబర్ - డిసెంబర్ మధ్యకాలంలో రూ. 618.76 కోట్ల ఆదాయాన్ని నమోదు చేసినట్టు హెరిటేజ్ సంస్థ ప్రకటించింది. ఈ మూడు నెలల కాలంలో పన్ను చెల్లింపుల అనంతరం నికరలాభం 20 శాతం పెరిగి రూ. 201.10 కోట్లకు చేరిందని, ఎబీడా 22.3 శాతం పెరిగి రూ. 46.44 కోట్లకు చేరిందని సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నారా బ్రాహ్మణి ఓ ప్రకటనలో తెలిపారు. గత సంవత్సరంతో పోలిస్తే, నిర్వహణా లాభాలు పెరగడం సంతోషాన్ని కలిగిస్తోందని ఈ సందర్భంగా ఆమె వ్యాఖ్యానించారు. ఇతర ప్రాంతాల్లోనూ హెరిటేజ్ ఉత్పత్తులకు ఆదరణ పెరుగుతోందని, భవిష్యత్తులో మరింత మెరుగైన ఫలితాలు రావచ్చుని అంచనా వేస్తున్నామని ఆమె తెలిపారు.

బజాజ్ ఆటో ఫలితాలు సంతృప్తికరం

ముంబై: దేశీ ఆటో రంగ దిగ్గజం బజాజ్ ఆటో మెరుగైన ఫలితాలను ప్రకటించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం(2018-19) మూడో త్రైమాసికంలో రెండంకెల వృద్ధిని సాధించింది. ఈ ఏడాది క్యూ3(అక్టోబర్-డిసెంబర్)లో ద్విచక్ర తయారీదారు బజాజ్ ఆటో నికర లాభం 16 శాతం పుంజుకుని రూ. 1102 కోట్లను నమోదు చేసింది. మొత్తం ఆదాయం సైతం 16 శాతం పెరిగి రూ. 7409 కోట్లను తాకింది. గత ఏడాది రెవెన్యూ 6387 కోట్ల రూపాయలుగా ఉంది. నిర్వహణ లాభం(ఇబిటా) రూ. 1246 కోట్లకు చేరగా.. ఇతర ఆదాయం రూ. 209 కోట్ల నుంచి రూ. 470 కోట్లకు ఎగసింది. మార్జిన్లు 19.5 శాతం నుంచి 15.6 శాతానికి బలహీనపడ్డాయి. తాజా ఫలితాలు విశ్లేషకుల అంచనాలను అందుకున్నప్పటికీ దలాల ఫ్ట్రీట్‌ను మెప్పించలేకపోయింది. ఇన్వెస్టర్ల అమ్మకాలతో బజాజ్ ఆటో షేరు దాదావు 2 శాతం నష్టపోయింది. అయితే మార్జిన్లు క్షీణించడంతో ఈ కౌంటర్లో అమ్మకాలు తలెత్తినట్లు విశ్లేషకులు పేర్కొన్నారు.

డేటా నెట్ ఇండియా నుంచి మొబైల్ యాప్

న్యూఢిల్లీ: 'కీ ఎకనామిక్ ఇండికేటర్స్ ఆఫ్ ఇండియా' పేరిట తొలిసారిగా మొబైల్ యాప్‌ను ప్రారంభించామని ఐటీఈఎస్ కంపెనీ డేటా నెట్ ఇండియా వెల్లడించింది. 19 భారతీయ భాషల్లో ఇది అందుబాటులో ఉంటుందని, చైనీస్, అరబిక్, ఇంగ్లీష్, ఫ్రెంచ్, నేపాలీ, రష్యన్, స్పానిష్ భాషల్లోనూ లభిస్తుందని తెలిపింది. ఇందులో హోల్ సేల్ ప్రైస్ ఇండెక్స్‌తో పాటు వినియోగదారుల ధరల సూచిక, ద్రవ్యోల్బణం, జాతీయాదాయం, విదేశీ వ్యాపారం, పెట్టుబడి, వినిమయ ధరలు, బులియన్ మార్కెట్, పెట్టుబడి మార్కెట్, బీమా, పారిశ్రామికోత్పత్తి తదితర వివరాలన్నింటినీ తెలుసుకోవచ్చని తెలిపింది.

డేటా ఇన్నోవేషన్ దిశగా రోల్స్ రాయిస్

న్యూఢిల్లీ: ప్రముఖ లగ్జరీ కార్ల సంస్థ రోల్స్‌రాయిస్ అనుబంధ డేటా ఇన్నోవేషన్ సంస్థ ఆర్ స్వేర్ డేటా లాబ్స్, ఇండియాలో డిజిటల్ భాగస్వాములను ఎంపిక చేసుకోనున్నట్టు బుధవారం నాడు బెంగళూరులో ప్రకటించింది. వినూత్న నూతన మార్గల ద్వారా డేటాను వాడుతూ, వ్యాపార విస్తరణ, ఇండియాలో మరింత మంది కస్టమర్లకు చేరువ కావాలన్నదే తమ లక్ష్యమని ఈ సందర్భంగా ఆర్ స్వేర్ డేటా ల్యాబ్స్ గ్రూప్ డైరెక్టర్‌ఛఖ కారోలిన్ గోర్స్‌కీ వెల్లడించారు. తాము పర్యవేక్షక, సాంకేతిక మద్దతును అందిస్తామని, ఆసక్తిగల స్టార్టప్ కంపెనీలతో ఒప్పందాలు కుదుర్చుకుంటామని అన్నారు.

ఐసీఐసీఐ-వీడియోకాన్‌పై శ్రీకృష్ణ కమిటీ నివేదిక

న్యూఢిల్లీ: వీడియోకాన్ సంస్థకు ఐసీఐసీఐ బ్యాంక్ రుణాల మంజూరీలో అవకతవకలపై దర్యాప్తు చేసిన శ్రీకృష్ణ ప్యానెల్ తన నివేదికను బుధవారం నాడు సమర్పించింది. ఐసీఐసీఐ బ్యాంక్ మంజూరు చేసిన రూ.3,250 కోట్ల రుణం వెనుక అప్పటి సీఈవో చందాకొచ్చర్ క్విడ్ ప్రోకోకు పాల్పడ్డారనే ఆరోపణలు వెల్లువెత్తాయి. దీనిపై దర్యాప్తు కోసం బ్యాంక్ బోర్డు సుప్రీం కోర్టు మాజీ న్యాయమూర్తి బీఎన్ శ్రీకృష్ణ నేతృత్వంలో ఒక కమిటీని నియమించింది. ఈ కమిటీ నివేదికను సమర్పించింది. దీనిపై నేడు బోర్డు మీటింగ్‌లో చర్చించే అవకాశం ఉంది. అనంతరం నివేదిక అధారంగా చేపట్టాల్సి చర్యలను బోర్డు నిర్ణయించే అవకాశం ఉంది. మరోపక్క ఇదే అంశంపై సీబీఐ దర్యాప్తు చేపట్టింది. అనంతరం మాజీ సీఈవో చందాకొచ్చర్ కుటుంబ సభ్యులపై , వీడియోకాన్ ఛైర్మన్ వేణుగోపాల్ ధూత్‌లపై కేసులు నమోదు చేసింది.

టిక్‌టాక్ 10 లక్షల ఆడిషన్లు



హైదరాబాద్: తాము ఇటీవల నిర్వహించిన ఆరవ ఎడిషన్‌తో 10 లక్షల ఆడిషన్‌ను పూర్తి చేసినట్టు కామెడీ ఆధారిత సేవలు, కంటెంట్, సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ టిక్ టాక్ వెల్లడించింది. పర్సనలైజ్ చేసిన ఇన్- యాప్ అనుభవం హిందీ, తెలుగు, మలయాళం, కన్నడ, మరియు పంజాబీ భాషల సముదాయాల వినియోగదారులను అత్యంత క్రియాశీలకంగా మార్చిందని సంస్థ పేర్కొంది. తదుపరి విడత ఎడిషన్‌ను త్వరలో ప్రకటిస్తామని పేర్కొంది. ఈ హాస్యపు ఆడిషన్‌లో 12 లక్షల క్రియేటివ్ వీడియోలు వచ్చాయని, వీటికి రెండు బిలియన్ వ్యూస్ వచ్చాయని తెలిపింది.

నెక్టన్‌తో రాక్‌సాల్ట్ ఒప్పందం

ROCKSALT Interactive

హైదరాబాద్: విస్తరణ బాటలో ఉన్న అంతర్జాతీయ గేమింగ్ టెక్నాలజీ ప్లాట్‌ఫామ్ నెక్టన్, హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తున్న రాక్‌సాల్ట్ ఇంటరాక్టివ్ సంస్థలు ఓ ఒప్పందాన్ని కుదుర్చుకున్నాయి. ఇందులో భాగంగా, నెక్టన్ బ్రాండెడ్ హెచ్‌టీఎంఎల్ 5 గేమ్స్ ప్లాట్‌ఫామ్‌పై రాక్‌సాల్ట్ పనిచేయనుంది. ప్రపంచస్థాయి గేమ్స్ డిజైన్ చేయడంలో రాక్‌సాల్ట్‌కు ఉన్న అనుభవాన్ని దృష్టిలో పెట్టుకునే ఆ సంస్థతో డీల్ కుదుర్చుకున్నట్టు నెక్టన్ చీఫ్ కమర్షియల్ ఆఫీసర్ జేన్ ర్యాన్ వెల్లడించారు.

ఉక్కు ఉత్పత్తిలో జపాన్‌ను అధిగమించిన భారత్

● 2018లో106.5 మిలియన్ టన్నుల ఉత్పత్తి ● అగ్రస్థానంలో కొనసాగుతున్న డ్రాగన్ ● నాలుగో స్థానంతో సరిపుచ్చుకున్న అమెరికా



న్యూఢిల్లీ: ఇప్పటికే పలు రంగాల్లో దూసుకుపోతున్న భారత్ మరో రికార్డును సాధించింది. తాజాగా ఉక్కు ఉత్పత్తిలో ఆసియా దిగ్గజం జపాన్ ను వెనక్కు నెట్టేసి రెండో స్థానానికి చేరుకుంది. 2017లో భారత్ 101.5 మిలియన్ టన్నుల ఉత్పత్తి జరగగా, 2018లో 106.5 మిలియన్ టన్నులు తయారైనట్లు వరల్డ్ స్టీల్ అసోసియేషన్ తెలిపింది.

ఇదే సమయంలో జపాన్ స్టీల్ ఉత్పత్తి 104.3 మిలియన్ టన్నులకు పడిపోయినట్లు పేర్కొంది. ఉక్కు ఉత్పత్తిలో డ్రాగన్ దేశం చైనా అగ్రస్థానంలోనే కొనసాగుతోంది. 2018లో చైనా 928.3 మిలియన్ టన్నుల ఉక్కును ఉత్పత్తి చేసింది. ప్రపంచ ఉక్కు ఉత్పత్తిలో చైనా వాటా 2017లో 50.3 నుంచి 51.3 శాతానికి పెరిగిందని వరల్డ్ స్టీల్ అసోసియేషన్ నివేదిక తెలిపింది. 2018లో 86.7 మిలియన్ టన్నుల ముడి ఉక్కును తయారుచేసిన అమెరికా ఈ జాబితాలో 4వ స్థానంలో నిలిచింది. ఇక టాప్ టెన్ జాబితాలో దక్షిణ కొరియా, రష్యా, జర్మనీ, టర్కీ, బ్రెజిల్, ఇరాన్‌లు చోటు దక్కించుకున్నాయి.

సూర్య
విజయవాడ
గురువారం
31 జనవరి 2019

నిరాహార దీక్షకు దిగిన అన్నా హజారే

ముంబయి : సామాజిక ఉద్యమకారుడు అన్నా హజారే మరోసారి నిరాహార దీక్షకు దిగారు. లోక్‌పాల్, లోకాయుక్త నియామకాల్లో జాప్యాన్ని నిరసిస్తూ బుధవారం ఉదయం మహారాష్ట్రలోని ఆయన స్వగ్రామం రాలేగావ్ సిద్ధిలో నిరాహార దీక్ష చేపట్టారు. 'లోక్‌పాల్ బిల్లు 2013లోనే పార్లమెంట్‌లో ఆమోదం పొందింది. కానీ ఇంత వరకు లోక్‌పాల్, లోకాయుక్తలను నియమించలేదు. అసలు ఏ పార్టీ దీని గురించి పట్టించుకోవడం లేదు' అని హజారే అసహనం వ్యక్తం చేశారు. లోక్‌పాల్, లోకాయుక్తలను ఏర్పాటు చేసే వరకు నిరాహార దీక్ష విరమించబోనని ఆయన స్పష్టం చేశారు. ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న హజారే నిరాహార దీక్ష గురించి ప్రకటించారు. '2014లో అవినీతి రహిత ప్రభుత్వం అనే నినాదంతో మోడీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. ఆయన లోక్‌పాల్ బిల్లును అమలు చేస్తారని, తద్వారా దేశంలో అవినీతికి కళ్లెం పడుతుందని ఆశించా. ఐదు సంవత్సరాలు గడచిపోయాయి. ఇప్పటికీ ఆ దిశగా అడుగులు పడలేదు. ప్రభుత్వం కావాలనే దీనిని ఆలస్యం చేస్తూ వస్తోంది. అందుకే నేను మరోసారి దీక్షకు దిగుతున్నా' అని ఆ సందర్భంలో హజారే తెలిపారు. లోక్‌పాల్, లోకాయుక్త నియామకాలపై హజారే గతంలోనూ నిరాహార దీక్ష చేపట్టిన సంగతి తెలిసిందే.



నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో భారీ అగ్ని ప్రమాదం

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌: నాంపల్లిలోని ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో కొనసాగుతున్న 79వ అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనశాలలో బుధవారం రాత్రి 9.00 గంటల ప్రాంతంలో ఆకస్మాత్తుగా ఆంధ్రా బ్యాంక్ స్టాల్‌నుంచి షాట్ సర్క్యూట్ సంభవించడంతో ఒక్కసారిగా మంటలు పక్కనున్న స్టాళ్ళకు విస్తరించిపోవడమేగాక, సిలిండర్ పేలడంతో మంటలు మరింత విస్తరించిపోయి సుమారు 400కుపైగా స్టాళ్ళకు మంటలు అంటుకోవడంతో ఆ దుకాణాలు అగ్నికి ఆహుతి అయ్యాయి. అగ్ని మంటలు సంభవించడంతో, అక్కడేనున్న అగ్ని మాపక వాహనాలు రంగంలోకిదిగి మంటలను అర్పడం ప్రారంభించడమేగాక, వీటికి తోడు సుమారు 10 అగ్ని మాపక వాహనాలు రంగంలోకి దిగి మంటలను అర్పడం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎగ్జిబిషన్‌ను తిలకించేందుకు విచ్చేసి సందర్శకులు ఒక్కసారిగా అటు,ఇటు పరుగులు తీయడంతో స్వల్ప తొక్కి సలాట చోటుచేసుకుంది. ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో అగ్ని ప్రమాదం చోటుచేసుకున్న సమాచారం అందుకున్న జిహెచ్‌ఎంసి మేయర్ బొంతు రాంమోహన్, బల్దియా కమీషనర్ దాన కిశోర్,నగర పోలీస్ కమీషనర్ అంజనీకుమార్‌లు హుటాహుటీన ఎగ్జిబిషన్ గ్రౌండ్‌కు చేరుకుని మంటలను అర్పివేసేందుకు ప్రయత్నిస్తున్న అగ్ని మాపక దళాల వారిని మరింత ప్రొత్సహించారు. అంతేగాక ఎగ్జిబిషన్ సోసైటీ నిర్వాహకులు ప్రత్యేకంగా సందర్శకులను అగ్ని ప్రమాదం బారినుంచి బయటకు తీసుకువచ్చేందుకు తగిన హెచ్చరికలు,సూచనలు జారీచేయడమేగాక,మెట్రో రైలు ఎం.డి.తో సంప్రదించి, మెట్రో రైలులో సందర్శకులు ఉచితంగా ప్రయాణం చేసేవిధంగా తగిన సౌకర్యం కల్పించారు. అదేవిధంగా ఎగ్జిబిషన్‌లో ఎగిసిపడుతున్న మంటలను అర్పివేసేందుకు జల మండలి అధికారులకు ప్రత్యేకంగా వాటర్ ట్యాంకర్లను రప్పించేందుకు బల్దియా కమీషనర్ దానకిశోర్ ఆదేశించారు. బల్దియా కమీషనర్ అదనపు సిబ్బందితోకల్సి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌కు చేరుకుని మంటలను అర్పివేసేందుకు చేపడుతున్న చర్యలను పర్యవేక్షించి, మంటల్లో కాలిబూడిదైన వాటిని తొలగించే చర్యలను ముమ్మరంగా చేపట్టారు. మంటలు అన్ని వైపుల వ్యాప్తించకుండ బల్దియా సిబ్బందికూడ తమవంతు సహకారం అందించారు. ఈ సందర్భంగా నగర పోలీసులుకూడ తమవంతు సహకారం అందజేయడమేగాక స్తంభించిపోయిన ట్రాఫిక్‌ను దారి మళ్ళించే ప్రయత్నం చేశారు. ఎగ్జిబిషన్ పరిసరాలన్ని మంటల దట్టమైన పొగలతో నిండిపోయింది. ఈ మధ్య కాలంలో అతిపెద్ద అగ్నిప్రమాదంలో ఎగ్జిబిషన్ అగ్ని ప్రమాదమని,ఈ ప్రమాదంలో భారీ నష్టం వాటిల్లిందని నగర పోలీస్ కమీషనర్ అంజనీకుమార్ తెలిపారు. రాత్రివరకుకూడ ఇంకా అగ్ని మాపక దళాల బృందం మంటలను అర్పివేసే ప్రయత్నంలో మునిగిపోయారు. ఈసందర్భంగా స్థానిక పోలీసులు,ట్రాఫిక్ పోలీసులు, ఇతర పోలీసు బలగాలు, స్వచ్ఛంధ సంస్థలు,ఎగ్జిబిషన్ సోసైటీ వాలంటీర్లుకూడ తమవంతు సహకారం అందజేస్తున్నారు.



మొదటి పేజీ తరువాయి

పదేళ్లలో నం.1



పయనిస్తోందని గవర్నర్ నరసింహన్ అన్నారు. ఆర్థిక ఇబ్బందులున్నా అభివద్ధి, సంక్షేమ కార్యక్రమాలు కొనసాగిస్తున్నామని చెప్పారు. ఏపీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల ప్రారంభం సందర్భంగా ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగించారు. నాలుగున్నరేళ్లలో విభజనహామీలతో పాటు ప్రత్యేకహోదా అమలుకాలేదని చెప్పారు. అవినీతి రహిత పాలన అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. వ్యవసాయం, అనుబంధ రంగాల్లో 11శాతం వద్ధిరేటు నమోదు చేశామని చెప్పారు. అన్నిరంగాల్లో గణనీయమైన వురోగతి సాధ్యమైందని, అనేక రంగాల్లో ఇప్పటికే సంతప్త స్థాయిని సాధించామని గవర్నర్ వివరించారు. **నిధులు వెనక్కి తీసుకోవడం ఊహించని పరిణామం** :పొరుగు రాష్ట్రాలతో పోటీపడే స్థాయికి ఏపీ చేరే వరకూ కేంద్రం చేయూత అవసరమని గవర్నర్ తన ప్రసంగంలో పేర్కొన్నారు. వెనుకబడిన జిల్లాలకు కేంద్రం ఇచ్చిన రూ.350 కోట్ల నిధులను వెనక్కి తీసుకోవడం ఊహించని పరిణామమని ఆయన అన్నారు. రాష్ట్రానికి ప్రత్యేకహోదా ఇవ్వకపోవడం అభివద్ధికి తీవ్ర విఘాతం కలుగుతోందన్నారు. కేంద్రం సహాయ నిరాకరణకు పాల్పడుతూ తోడ్పాటు అందించడం లేదని, సహకరించకపోయినా ఆదర్శంగా నిలవడం ప్రభుత్వం పనితీరుకు నిదర్శనమని చెప్పారు. సగటున రాష్ట్ర వద్ధిరేటు 10.66గా ఉందన్నారు. ఎన్టీఆర్ భరోసా కింద 2014-15 నుంచి 2018-19 వరకు రూ.24,618.39 కోట్లు పంపిణీ చేశామని గవర్నర్ నరసింహన్ చెప్పారు. **రాష్ట్ర నాయకత్వంతో కష్టాల నుంచి గట్టెక్కాం** :విభజన చట్టంలోని చాలా హామీలను కేంద్రం ఇంకా నెరవేర్చలేదని గవర్నర్ అన్నారు. కేంద్రం నిధులపై రాష్ట్రం సమర్పించిన వినియోగపత్రాలను నీతి ఆయోగ్ ధ్రువీకరించిందని చెప్పారు. ప్రత్యేకహోదా ఇవ్వకూడదని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం రాష్ట్ర అభివద్ధికి ప్రధాన విరోధమన్నారు. ప్రజలు ఆతతగా ఎదురు చూసినా కేంద్రం ఆర్థికంగా ఆదుకోలేదని, రాష్ట్రం అనేక విజ్ఞప్తులు చేసినా ఫలితం లేకుండాపోయిందన్నారు. విభజన కారణంగా ఆర్థిక, ఇతర వనరులపై తీవ్ర ఒత్తిడి ఏర్పడినా, రాష్ట్ర నాయకత్వం వల్ల కష్టాల నుంచి గట్టెక్కామని చెప్పారు. పింఛన్ల కోసం రూ.14వేల కోట్లు ఖర్చు చేస్తున్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశే అని, ఆదరణ పథకం ద్వారా 90 శాతం రాయితీపై పనిముట్లు అందిస్తున్నామని గవర్నర్ తెలిపారు. **కొత్తగా 32 లక్షల ఎకరాలు సాగులోకి** :రాష్ట్ర ప్రభుత్వం వయాడక్ట్ విధానం ద్వారా ఆర్థిక వురోగతిని సాధించేందుకు కషి చేస్తోందని, నాలుగున్నరేళ్లలో అవినీతి రహిత, పారదర్శక పాలన అందించేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని నరసింహన్ చెప్పారు. సాగునీటికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇచ్చి ఈ నాలుగున్నరేళ్లలో రూ.64,333 కోట్లు ఖర్చు చేసిందని, దీంతో 32 లక్షల ఎకరాలు కొత్తగా సాగులోకి వచ్చాయన్నారు. పోలవరం ప్రాజెక్టుకు ఇప్పటివరకు రూ.15,585కోట్లు ఖర్చు చేశామన్నారు. 2019 చివరి నాటికి ఈ ప్రాజెక్టును పూర్తి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని చెప్పారు. కష్ణా, గోదావరి నదుల అనుసంధానంతో నీటి కొరతను అధిగమించామని, పట్టిసీమ ఎత్తిపోతల పథకంతో 263 టీఎంసీల నీటిని డెల్టాకు మళ్లించామన్నారు. **జాతిపితకు నివాళులర్పించిన సభ్యులు**:జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా ఉభయసభల సభ్యులంతా ఆయనకు నివాళులర్పించారు. గవర్నర్ ప్రసంగం పూర్తయ్యాక రెండు నిమిషాలపాటు మౌనం పాటించారు.

హంగ్ లోక్‌సభే



యుపిలోని 80 లోక్‌సభ సీట్లలో మహా కూటమి 51 సీట్లు గెలుచుకోగలదని, ఎన్‌డిఎకు 27, యుపిఎకు 2 సీట్లు వస్తాయని సర్వే సూచించింది. ఆ సర్వే ప్రకారం ఇతర రాష్ట్రాలలో వివిధ పార్టీలకు రాగల సీట్ల సంఖ్య ఈ కింది విధంగా ఉన్నది.

మహారాష్ట్ర (48 సీట్లు) : ఎన్‌డిఎ 43, యుపిఎ 5.
పశ్చిమ బెంగాల్ (42 సీట్లు) : తృణమూల్ కాంగ్రెస్ 32, ఎన్‌డిఎ 9, యుపిఎ 1. లెఫ్ట్‌కు, ఇతరులకు ఒక్క సీట్లు కూడా రాకపోవచ్చు.
బీహార్ (40 సీట్లు) : ఎన్‌డిఎ 25, యుపిఎ 15.
తమిళనాడు (39 సీట్లు) : యుపిఎ 35, ఎఐఎడిఎంకె 4. ఎన్‌డిఎకు ఒక్కటి కూడా రాకపోవచ్చు.
మధ్య ప్రదేశ్ (29 సీట్లు) : ఎన్‌డిఎ 23, యుపిఎ 6. బిఎస్‌పికి ఒక్క సీటూ రాకపోవచ్చు.
కర్నాటక (28 సీట్లు) : ఎన్‌డిఎ, యుపిఎకు చెరి 14 రావచ్చు.
గుజరాత్ (26 సీట్లు) : ఎన్‌డిఎ 24, యుపిఎ 2.
రాజస్థాన్ (25 సీట్లు) : ఎన్‌డిఎ 17, యుపిఎ 8. బిఎస్‌పికి ఒక్క సీటూ రాకపోవచ్చు.
ఒడిషా (21 సీట్లు) : ఎన్‌డిఎ 13, బిజెడి 8. యుపిఎకు ఒక్కటీ రాకపోవచ్చు.
కేరళ (20 సీట్లు) : యుడిఎఫ్ 16, ఎల్‌డిఎఫ్ 3, ఎన్‌డిఎ 1, ఇతరులు 1.
ఝార్ఖండ్ (14 సీట్లు) : యుపిఎ 8, ఎన్‌డిఎ 6.
అసోం (14 సీట్లు) : ఎన్‌డిఎ 8. యుపిఎ 3, ఎఐయుడిఎఫ్ 2, ఇతరులు 1.
పంజాబ్ (13 సీట్లు) : యుపిఎ 12, ఎఎపి 1. ఎన్‌డిఎకు ఒక్కటీ రాకపోవచ్చు.
ఛత్తీస్‌గఢ్ (11 సీట్లు) : యుపిఎ 6, ఎన్‌డిఎ 5. బిఎస్‌పికి ఒక్కటీ రాకపోవచ్చు.
హర్యానా (10 సీట్లు) : ఎన్‌డిఎ 8, యుపిఎ 2.
ఢిల్లీ (7 సీట్లు) : ఎన్‌డిఎ 6, ఎఎపి 1. యుపిఎకు ఒక్కటీ రాకపోవచ్చు.
జమ్మూ కాశ్మీర్ (6 సీట్లు) :నేషనల్ కాన్ఫరెన్స్ 4, యుపిఎ, ఎన్‌డిఎ చెరి ఒకటి. పిడిపికి ఒక్కటీ రాకపోవచ్చు.
ఉత్తరాఖండ్ (5 సీట్లు) : ఎన్‌డిఎ 5.
హిమాచల్ ప్రదేశ్ (4 సీట్లు) : ఎన్‌డిఎ 3, యుపిఎ 1.
అరుణాచల్ ప్రదేశ్ (2 సీట్లు) : ఎన్‌డిఎ 2. యుపిఎకు ఒక్కటీ రాకపోవచ్చు.
మణిపూర్ (2 సీట్లు) : యుపిఎ, ఎన్‌డిఎ చెరి ఒకటి.
త్రిపుర (2 సీట్లు) : ఎన్‌డిఎ 2.
గోవా (2 సీట్లు) : ఎన్‌డిఎ, యుపిఎ చెరి ఒకటి.
నాగాలాండ్ (1 సీటు) : ఎన్‌డిఎ 1.
మిజోరమ్ (1 సీటు) : ఎన్‌డిఎ 1.
సిక్కిమ్ (1 సీటు) : ఇతరులు 1. యుపిఎ, ఎన్‌డిఎలకు అది రాకపోవచ్చు.
దాద్రా, నాగర్ హవేలి (1 సీటు) : ఎన్‌డిఎ 1.
దామన్ దయ్యు (1 సీటు) : ఎన్‌డిఎ 1.
అండమాన్‌ః నికోబార్ (1 సీటు) : ఎన్‌డిఎ 1.
చండీగఢ్ (1 సీటు) : యుపిఎ 1.
లక్షద్వీప్ (1 సీటు) : ఎన్‌సిపి 1.
పుదుచ్చేరి (1 సీటు) : ఎన్‌డిఎ 1.

కులాల కురుక్షేత్రం?



ముందజంలో ఉండేవి తమిళనాడు, కర్నాటక, కేరళ రాష్ట్రాలే. కానీ అన్ని సామాజిక వర్గాల్లో వస్తున్న చైతన్యం కారణంగా మరీ ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌తోపాటు తెలంగాణ రాష్ట్రంలోనూ కుల రాజకీయాలు జోరందుకొన్నాయి. ఈ రెండు తెలుగు రాష్ట్రాలలో మెజార్టీ ఓటు బ్యాంకుగా బీసీలు ఉన్నారు. ఏపీలో బీసీలు 54శాతం ఉండగా, తెలంగాణ రాష్ట్రంలో 57శాతంగా ఉన్నారు. వాస్తవానికి ఈ మెజార్టీ ఓటు బ్యాంకు ఎటు మొగ్గుచూపితే ఆ పార్టీకే వన్‌సైడ్ మెజార్టీతో అధికారంలోకి వచ్చే పరిస్థితి వుంది. ఇంతటి బలమైన ఓటుబ్యాంకు శక్తిగా ఉన్న బీసీలు రాజ్యాధికారం సాధించాల్సిన తరుణంలో ఇంకా ఓటర్లుగానే మిగులుతున్నారన్న చర్చ ఓ వైపు సాగుతుండగా ఆ ఓటు బ్యాంకును కాజేసీ అధికారం సాధించుకొనేందుకు పరిమిత సంఖ్యలోనున్న కుల నాయకత్వ పార్టీలు పావులు కదుపుతున్నాయి. బీసీ నేతల్లో నెలకొన్న అనైక్యత కారణంగానే నేడు బీసీలు రాజ్యాధికారానికి దూరంగానున్నారన్న భావనను రాజకీయ విశ్లేషకులు వ్యక్తంచేస్తున్నారు. ఇదిలావుంటే అన్ని ప్రధాన పార్టీలు చిన్న కులాలను సైతం వలవేసి ఎలాగైనా అధికారం చేపట్టాలని ప్రధాన పార్టీలు పావులు కదుపుతున్నాయి.

కులానీకో వల....?

రెండు తెలుగు రాష్ట్రాలలో కులాలను మచిక చేసుకొనే ప్రయత్నం అక్కడి ప్రధాన పార్టీలు ఇప్పటికే మొదలెట్టాయి. చిన్న కులమైన సరే వారిని ఆకట్టుకొనేందకు వ్యూహాలు రచిస్తున్నాయి. ఇటీవల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అధికార టీడీపీ ఈ దిశగా పావులు కదుపుతోంది. కాపును దరిచేరేందుకు వారికి రిజర్వేషన్ల వల్ల, ప్రత్యేక కార్పోరేషన్ ద్వారా నిధుల కేటాయింపు, ఇక బ్రాహ్మణ కులాలకు దగ్గరయ్యేందుకు వారికి ప్రత్యేక కార్పోరేషన్, ముస్లిం దూదేకుల వారికి దగ్గరయ్యేందకు వారికి ప్రత్యేక నిధులు వంటి వాటిని అమలు చేస్తూ ఇటీవల జయహో బీసీ కార్యక్రమం ద్వారా బీసీలపై వరాల జల్లును కురిపించింది. తొలినుంచి బీసీలు టీడీపీకి ఓటు బ్యాంకుగా ఉన్నా వారిలో వచ్చిన రాజకీయ చైతన్యం నేపథ్యంలో అధికార పార్టీ వారు చేజారకుండా జాగ్రత్తలు తీసుకొంటోంది. త్వరలో బీసీ కులాల కోసం ఉన్న ఫెడరేషన్లను కార్పోరేషన్లుగా మార్చుతామని టీడీపీ హామీ ఇచ్చింది. బీసీ గర్జన ద్వారా వైసీపీ సైతం త్వరలో బీసీలకు వలవేసే ప్రయత్నాలు మమ్మురం చేయనున్నది. అదే సందర్భంలో వివిధ కులాలను కూడా దగ్గరకు తీసుకొనేందుకు వైసీపీ సమాలోచనలు చేస్తోంది. కులానికో విధంగా వారి సామాజిక, ఆర్థిక, రాజకీయ పరిస్థితిని అధ్యయనం చేసేందుకు వైసీపీ పలు కమిటీలను నియమించింది. దీంతో ఆయా కమిటీలు రాష్ట్రంలోని వివిధ కులాల స్థితిగతులపై ఇప్పటికే అధ్యయనాలు పూర్తిచేశాయి. కుల రాజకీయాలకు తాముదూరమని చెప్పుకొంటున్న జనసేన నాయకత్వం సైతం తన కుల వాసనలు వదులుకోలేదని రాజకీయ విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. జనసేనలో కాపు నేతల ప్రభావం అధికంగా ఉందన్న విమర్శ రాజకీయ వర్గాల్లో సాగుతోంది. ఇక తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ కుల వృత్తుల పరిరక్షణ పేరుతో ప్రత్యేక పథకాలు పెట్టి ఆయా కులాలకు దగ్గరయ్యే ప్రయత్నం గతంలోనే చేశారు. తద్వారా ఆయన అధికార పీఠానికి దక్కించుకొన్నారు. ఇక కాంగ్రెస్ అటు ఇటు రెండు రాష్ట్రాలలో సామాజిక అజెండాను అమలు చేయాలని యోచిస్తోంది. బీజేపీ విషయానికి వస్తే ఆ పార్టీ కూడా రెండు తెలుగు రాష్ట్రాలలో పార్టీ పదవులు మొదలు టిక్కెట్ల పంపిణీ వరకు బీసీలకు తొలి ప్రాధాన్యత ఇస్తామని చెబుతోంది.

బీసీలు వరాల "వల"లోనా...రాజ్యాధికారం దిశగానా...?

దేశ సార్వత్రిక ఎన్నికలతోపాటు కొన్ని రాష్ట్రాల ఎన్నికలు ఉన్న నేపథ్యంలో దేశ వ్యాప్తంగా అన్ని పార్టీలు బీసీలను ఆదరించే కార్యక్రమం మొదలెట్టారు. గెలుపును వన్‌సైడ్‌గా నిర్ణయించే శక్తి బీసీ ఓటు బ్యాంకు ఉండటమే ఇందుకు ప్రధాన కారణమని ప్రత్యేకించి చెప్పనక్కర్లేదు. అయితే వరాల వలలో ఇంతవరకు బీసీలు పడటంవల్లే వారు రాజ్యాధికారాన్ని సొంతంచేసుకోలేని పరిస్థితికి కారణమని రాజకీయ విశ్లేషకుల భావన. బీసీ ప్రజల్లో రాజకీయ చైతన్యం మెండుగా ఉన్నా వారికి నాయకత్వం వహిస్తున్న వారిలో నెలకొన్న అనైక్యత కారణం కూడా బీసీలు రాజ్యాధికారానికి దూరంగా ఉండటానికి ప్రధాన కారణంగా రాజకీయ విశ్లేషకులు చెబుతున్న మాట. ఈ రోజు దేశంలోని ప్రధాన పార్టీలతోపాటు రాష్ట్రంలోని ప్రధాన పార్టీలన్నీ కొన్ని అగ్రవర్ణ కులాల చేతుల్లోనే ఉన్నాయన్నది అందరి నోట వచ్చే మాట. బీజేపీ నేతృత్వంలో ఏర్పడ్డ ఎన్‌డీఏ సర్కార్‌లో ప్రధానిగా బీసీ అయిన నరేంద్రమోడీ ఉన్న ఆయన కేబినేట్‌లో మెజార్టీగా బ్రాహ్మణ సామాజిక వర్గానికి చెందిన వారు ఉన్నారు. కేంద్ర కేబినేట్‌లో తొమ్మిది మంది బ్రహ్మణ వర్గాల వారు ఉన్నట్లు ఇప్పటికే వెనకబడిన వర్గాలకు నాయకత్వం వహిస్తున్న వారినుంచి వస్తోంది. ఇక కాంగ్రెస్‌పై కూడా కుటుంబ పార్టీ అన్న ముద్రపడి ఆ పార్టీపై కూడా కొన్ని కులాల ముద్ర జాతీయ స్థాయిలో ఉంటే తెలుగు రాష్ట్రాలలో ఆ పార్టీకి రెడ్డి పార్టీ ముద్ర నేటికీ కొనసాగుతోంది. ఇక తెలుగుదేశం పార్టీపై కమ్మ పార్టీ అన్న ముద్ర విమర్శ రూపంలోనూ ఉంది. ఇక జనసేన పార్టీ కూడా పీఆర్‌పీ అన్న ప్రచారం సాగుతోంది. గతంలో చిరంజీవి పెట్టిన పీఆర్‌పీ పార్టీపై కాపు సామాజిక వర్గ ముద్ర వుంది. ఇక వామపక్షాలపైనా టీడీపీకొన్న సామాజిక వర్గ ముద్రమే ఉంది. తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోనున్న టీఆర్‌ఎస్‌పై వెలమ పార్టీ అన్న విమర్శ ఇతర రాజకీయ పార్టీ నుంచి విమర్శ రూపంలోనుంది. బీజేపీపై బ్రాహ్మణ సామాజిక వర్గ ముద్ర ఉంది. కానీ అన్ని పార్టీలకు బీసీ ఓట్ల అవసరమున్నా బీసీ ముద్ర వేసుకొనేందుకు ఏ పార్టీ నేటికీ సిద్దపడటంలేదు. బీసీ ఓట్లపై వల వేయడం తప్పా ఆ వర్గాలు కోరుతున్న రాజ్యాధికారం ఇచ్చేందుకు ఏ పార్టీ బాటలు వేసేందుకు సిద్దంగా లేదన్న విమర్శవుంది. ఇందుకు ప్రధాన పార్టీలపై ఉన్న కుల ముద్ర ఓ కారణమైతే బీసీ నేతల్లో ఉన్న అనైక్యత మరో ప్రధాన కారణంగా రాజకీయ విశ్లేషకుల మాట. దేశంలోనైనా, రాష్ట్రంలోనైనా ఏ పార్టీ బంపర్ మెజార్టీతో గెలిచినా 40 శాతం 45శాతం ఓట్లతోనే. కానీ దేశవ్యాప్తంగా చూసినా ఓటర్లలో సగం ఓటర్లు బీసీలే. ఇక తెలుగు రాష్ట్రాల విషయానికి వస్తే ఏపీలో బీసీలు 54శాతం, తెలంగాణలో 57శాతంగా ఉన్నారు. ఈ ఓటు బ్యాంకును బీసీలో ఓ రాజకీయ శక్తిగా మల్చుకొని తమ ఓట్లు తమ వేదికకే వేసుకొంటే బడుగుల రాజ్యాధికారం ఎంతో దూరంలో ఉండదు అన్నది రాజకీయ పడింతులు పేర్కొంటున్నారు. ఇక ఆలోచించాల్సింది బీసీ నాయకత్వాలే. పరిమిత జనాభా ఉన్న కులాల నేతృత్వంలోని ప్రధాన పార్టీలు వేసే వలలో బీసీలు చిక్కుకోవాలా లేక తమ ఓట్లు తామే వేసుకొనే రాజకీయ వేదికను రూపొందించుకోవాలా అన్నది తేల్చుకోవాల్సింది బీసీ నాయకత్వాలేనని రాజకీయ పండితులు చేస్తున్న హితవు.

నాయకు ఆహ్వానం పంపలేదు



విజయవాడ, మేజర్‌న్యూస్‌ః ముఖ్య మంత్రి చంద్రబాబు అధ్యక్షతన జరగ నున్న అఖిలపక్ష సమావేశానికి తనకు ఆహ్వానం పంపలేదని ఏపీసీసీ అధ్యక్షుడు రఘువీరారెడ్డి మండిప డ్డారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడినైన తనకు ఆహ్వానం కూడా పంపలేదని దుయ్య బట్టారు. తనను కాకుండా పార్టీ కార్య దర్శి జంగా గౌతమ్‌ను ఆహ్వానించడం సరికాదని అన్నా రు. అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లాలని తాను సూచించినా చంద్రబాబు ఇంతవరకు స్పందించలేదని చెప్పారు. ఏపీకి ప్రత్యేక హోదా ఇవ్వలేమని బీజేపీ ఇప్పటికే స్పష్టం చేసిందని, హోదాను ఇచ్చేది కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని తెలిపారు.

రైల్వేజోన్‌కు పార్లమెంట్‌కు సంబంధం లేదు



న్యూఢిల్లీ, మేజర్‌న్యూస్: విశాఖ రైల్వేజోన్ విషయంలో పార్లమెంట్‌కు సంబంధం లేదని బీజేపీ ఎంపీ హరిబాబు అన్నారు. బుధ వారం ఆయన మీడియాతో మాట్లాడుతూ రైల్వేజోన్‌కు సంబం దించి మంత్రిత్వశాఖ నిర్ణయం తీసుకుంటే చాలని అన్నారు. బడ్జెట్‌పై ఆశలు ఉండాల్సిన అవసరంలేదన్నారు. రైల్వే జోన్ కోసం గట్టిగా ప్రయత్నిస్తున్నామని ఆయన చెప్పారు. రైల్వేజోన్‌కు బడ్జెట్‌తో సంబంధం లేదని ఎంపీ హరిబాబు అభిప్రాయం వ్యక్తం చేశారు.

రాజీనామా స్పీకర్‌కు పంపలేదు.. సీఎంకే పంపాను

మాణిక్యాల రావు



విజయవాడ, మేజర్‌న్యూస్: నియోజకవర్గానికి ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో టీడీపీ ప్రభుత్వం విఫలమైందంటూ తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే, బీజేపీ నేత పైడికొండల మాణిక్యాల రావు రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. ప్రభుత్వ తీరుకు నిరసనగా ఆయన దీక్ష కూడా చేపట్టారు. బుధవారం ప్రారంభమైన ఏపీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలకు ఆయన హాజరయ్యారు. అనంతరం మీడియా చిట్‌చాట్‌లో మాట్లాడారు. రాజీనామా పత్రాలను సీఎం చంద్రబాబుకు మాత్రమే పంపానని, స్పీకర్‌కు పంపలేదని స్పష్టం చేశారు. రాజీనామా ఆమోదించాల్సిన బాధ్యత చంద్రబాబుపైనే ఉంది. నియోజకవర్గానికి ఇచ్చిన హామీలను నెరవేర్చాలని అసెంబ్లీ సాక్షిగా ప్రభుత్వాన్ని నిలదీసేందుకే వచ్చాను. నా దీక్ష నియోకవర్గంలోనే కాదు. జిల్లా వ్యాప్తంగా చర్చనీయాంశమైంది అని చెప్పుకొచ్చారు.

మొదటి పేజీ తరువాయి

ఎన్నికలకు ముందు మత ఘర్షణలు

వాషింగ్టన్ : అమెరికాకు చెందిన నేషనల్ ఇంటలిజెన్స్ కమిటీ చీఫ్, సెనెటర్ డేనియల్ కోట్స్ బాంబు పేల్చారు. లోక్ సభ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో భారతీయ జనతా పార్టీ హిందుత్వ నినాదాన్ని తలకెత్తుకుంటే భారత్‌లో మత ఘర్షణలు చెలరేగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని హెచ్చరించారు. ఈ మేరకు ఆయన సెనెట్ సెలక్ట్ కమిటీకి నివేదికను సమర్పించారు. అందులో ప్రపంచవ్యాప్తంగా 2019లో హింస చెలరేగే అవకాశం ఉన్న పరిస్థితులను ప్రస్తావించారు. ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలోని బీజేపీ మే నెలలో జరిగే ఎన్నికల్లో హిందుత్వ అజెండాను ప్రధానాంశంగా చేసుకుంటే భారత్‌లో మత ఘర్షణలు తప్పవని కమిటీ వ్యాఖ్యానించింది. మోడీ ప్రభుత్వం తొలి ఐదు సంవత్సరాలలో తీసుకున్న నిర్ణయాలతో పలు బీజేపీ పాలిత రాష్ట్రాల్లో మతతత్వం తీవ్రంగా వేళ్లూనుకుందని తెలిపింది. తమ కార్యకర్తలను, మద్దతుదారులను సంతృప్తి పరిచేందుకు హిందుత్వ నేతలు తక్కువ స్థాయి హింసకు పాల్పడే అవకాశం ఉందని కమిటీ నివేదికలో సూచించింది. దీని వల్ల భారతీయ ముస్లింలు ఏకాకి అవుతారనీ, దీన్ని ఉగ్ర సంస్థలు వాడుకునే అవకాశం ఉందని హెచ్చరించింది. అలాగే భారత్, పాక్ మధ్య సంబంధాలు మే నెలలో ఎన్నికలు జరిగే వరకు మెరుగయ్యే అవకాశాలు లేవని తేల్చిచెప్పింది.

పెద్ద నోట్ల రద్దు వల్ల యువతకు అందుబాటులో ఇళ్లు

తరువాత సరసమైన ధరలకు ఇళ్ల కొనుక్కున్న యువతను ఈ ప్రశ్న అడగాలి. నల్ల ధనాన్ని రియల్ ఎస్టేట్ రంగంలో పెట్టేవారు. కానీ నోట్ల చలామణీ రద్దు



వంటి నిర్ణయాలను తీసుకోవడం వల్ల దానికి అడ్డుకట్ట పడింది' అని చెప్పారు. నాలుగు సంవత్సరాల ఎన్డీయే పాలనలో 1.30 కోట్ల ఇళ్లను నిర్మించినట్లు తెలిపారు. యూపీయే ప్రభుత్వం కేవలం 25 లక్షల ఇళ్లను నిర్మించిందని తెలిపారు. గత 30 ఏళ్లలో హంగ్ పార్లమెంటు ఉండడం వల్ల దేశాభివృద్ధిపై ప్రభావం పడిందని అన్నారు. నాలుగు సంవత్సరాల క్రితం ప్రజలు తమకు పూర్తి ఆధిక్యం ఇవ్వడం వల్ల దేశం వేగంగా అభివృద్ధి చెందుతోందని మోడీ చెప్పారు.


కళ్లు తిరిగి కిందపడిపోయిన కెమెరామన్ : ప్రసంగాన్ని ఆపేసిన మోడీ

గుజరాత్‌లోని సూరత్‌లో బుధవారం నిర్వహించిన ఓ ర్యాలీలో ప్రధాని నరేంద్ర మోడీ ప్రసంగిస్తుండగా ఊహించని ఘటన చోటు చేసుకుంది. ఈ కార్యక్రమం కవరేజ్‌కు వచ్చిన కిషన్ రమోలియా అనే కెమెరామన్ సొమ్మసిల్లి, కళ్లు తిరిగి కిందకు పడిపోయారు. దీనితో, మోడీ తన ప్రసంగాన్ని ఆపివేశారు. అతన్ని వెంటనే ఆసుపత్రికి తీసుకువెళ్లాలని వేదికపై నుంచే మోడీ ఆదేశించారు. దీంతో, కిషన్‌ను భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు, భద్రతా సిబ్బంది హుటాహుటిని ఆసుపత్రికి తరలించారు. అనంతరం మోడీ తన ప్రసంగాన్ని కొనసాగించారు. గతంలో కూడా మోడీ తన ప్రసంగాన్ని ఒకసారి మధ్యలో ఆపేశారు. సమీపంలో ఉన్న మసీదు నుంచి అజాన్ వినపడగానే ప్రసంగాన్ని ఆపేశారు. అజాన్ ముగిసిన తరువాత ప్రసంగాన్ని కొనసాగించారు.

ప్రశ్నలు అడిగితే దిక్కులు చూస్తారా?

రాహుల్ చెప్పారు. మోడీ ప్రభుత్వంపై పార్లమెంటులో అవిశ్వాస తీర్మానంపై చర్చ సందర్భంగా జరిగిన సంఘటనను రాహుల్ ఈ సందర్భంగా ప్రస్తావించారు. రఫేల్ యుద్ధ విమానాల ఒప్పందంపై రాహుల్ గాంధీ ప్రసంగించినప్పుడు చెప్పిన మాటలను ప్రస్తావించారు. దొంగతనం చేసినవారు కళ్లలో కళ్లు పెట్టి చూడలేరని రాహుల్ అన్నారు.

రైతు సేవా యాప్‌ను సద్వినియోగం చేసుకోవాలి



విజయవాడ,సూర్యప్రధానప్రతినిధి : వ్యవసాయ సమగ్ర సమాచారాన్ని తక్షణం పొందేందుకు వీలుగా ప్రవేశ పెట్టిన రైతు సేవా యాప్ సద్విని యో గం చేసుకునేలా రైతులను చైత న్యపరచాలని, రానున్న ఖరీఫ్ సీజ న్‌లో తక్కువ్ పెట్టుబడితో అధిక దిగు బడులు సాధించేలా వ్యవసాయాధికారులు, సిబ్బంది కృషి చేయాలని వ్యవసాయ శాఖ కమిష నరు డి.మురళీధర్ రెడ్డి తెలిపారు. ఆంధ్రప్రదేశ్ అగ్రికల్చరల్ ఎంప్లాయిస్ సర్వీస్ అసోసియేషన్ రూపొందించిన 2019 డైరీని బుధవారం విజయవాడ గుణదలలోని స్వచ్ఛ ఆంధ్ర కమిషన్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయ్న విడుదల చేశారు. అనంతరం మురళీధర్ రెడ్డి మాట్లాడుతూ గత రబీలో వ్యవసాయ శాఖ తీసుకున్న ముందస్తు ప్రణాళికలను అమలు చేయ డం ద్వారా రైతులు మంచి ఫలితాలు సాధించగలిగా రన్నారు. రానున్న ఖరీఫ్ సీజన్‌లో రైతులకు అవసరమైన విత్తనాలు, పురుగు మందులు, యంత్ర పరికరాలను ముందుగానే సిద్ధం చేసుకుని ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకునేందుకు క్షేత్ర స్థాయి సిబ్బం ది కృషి చేసి రైతులకు మరింతగా మెరుగైన సేవలు అందించాలని సూచించారు. శాస్త్ర, సాంకేతిక సహకారంతో వ్యవసాయానికి సంబం. దించిన సమగ్ర సమాచారాన్ని రైతులు తక్షణమేపొందేలా రైతు సేవా యాప్‌ను రూపొం దించడం జరిగిందన్నారు. యాప్ ద్వారా రైతులకు అవసరమైన ఉపక రణాలు, విత్తనాలు, ఎరువులు త్రిత్రాల్కు సంబం. దించిన సమాచారంతో పాటు వ్యవసాయ పద్ధతులపై సమాచారం పొం దుపరచడం జరి గిందన్నారు. దీనిని సద్వినియోగం చేసుకునేలా రైతు సేవా యాప్ గు రించి రైతులకు అవగాహన కల్పించేందుకు క్షేత్రస్థాయి అధికారులు కృాఎషి చేయాలని పేర్కొన్నారు. తిత్లీ, ఫెథాయ్ తుఫాన్ల కారణంగా రాష్ట్రంలో ఐదు జిల్లాలను కరువు జిల్లాలుగా ప్రకటించడం జరిగిందని, ఈ తుఫాన్ల వలన రాష్ట్ర వ్యాప్తంగా దాదావు రూ.3 వేల కోట్ల మేర పంట నష్టంగా అంచనా వేసి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా వ్యవసాయోత్పత్తుల్లో రాష్ట్రం అగ్రగామిగా నిలిచిందని ఇందుకు సమిష్టి కృషి కారణమన్నారు. రైతుల కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను రైతులుకు చేరువు చేసేందుకు అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని కోరారు.

ఓటరు ఐడీ ఉన్నవారందరికీ ఓటు హక్కు కల్పించండి

- తాగునీరు వంటి మౌలిక సదుపాయల కల్పనలో అలసత్వం చూపొద్దు
- ఎన్నికల నిర్వహణపై జిల్లా కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లు, ఎస్పీలతో సీఎస్ వీడియో కాన్ఫరెన్స్
- 20, 30 రోజుల్లో ఎన్నికల కోడ్
- మూడేళ్ల కాలం నిండిన ఎ.ఓ, ఎ.ఆర్.ఓ, తహసీల్దార్, మునిసిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, సీఐ, ఎస్.ఐ అధికారులను తక్షణమే బదలీ
- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అనిల్ చంద్ర పునేఠ




సచివాలయం, జనవరి 30 : ఓటరు ఐడీ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అనిల్ చంద్ర పునేఠ స్పష్టం చేశారు. ఎన్నికలు మండు వేసవిలో జరుగుతున్న నేపథ్యంలో తాగునీరు వంటి మౌలిక సదుపాయల కల్పనలో అలసత్వం చూపొద్దన్నారు. ఎన్నికల నిర్వహణలో ప్రత్యక్ష సంబంధం ఉండే ఎ.ఓ, ఎ.ఆర్.ఓ, తహసీల్దార్, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, సీఐ, ఎస్.ఐ వంటి అధికారులను వచ్చే నెల పదో తేదీలోగా సొంత జిల్లాల నుంచి బదిలీలు చేయాలన్నారు. సచివాలయంలోని తన కార్యాలయంలో 2019 సాధారణ ఎన్నికల నిర్వహణపై జిల్లా కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లు, ఎస్పీలతో సీఎస్ వీడియో కాన్ఫరెన్స్ బుధవారం నిర్వహించారు. మరో 20, 30 రోజుల్లో ఎన్నికల కోడ్ రానుందని, ఈలోగానే సొంత జిల్లాల్లో పనిచేస్తూ ఎన్నికల్లో ప్రత్యక్ష సంబంధం కలిగిన, పనిచేసిన స్థలంలో మూడేళ్ల కాలం నిండిన ఎ.ఓ, ఎ.ఆర్.ఓ, తహసీల్దార్, మున్సిపల్ కమీషనర్లు, ఎంపీడీవోలు, సీఐ, ఎస్.ఐ వంటి అధికారులను తక్షణమే బదిలీ చేయాలని ఆదేశించారు. త్వరలో జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో శ్రీకాకుళం నుంచి గుంటూరు వరకూ 7 జిల్లాల్లో బదిలీలు వచ్చే నెల పదో తేదీలోగా, మిగిలిన జిల్లాల్లో వచ్చే నెల 28 తేదీలోగా పూర్తిచేయాలన్నారు. వారి స్థానంలో ఇతర జిల్లాలకు చెందిన వారిని నియమించాలన్నారు. ఈ మేరకు కేంద్ర ఎన్నికల సంఘం మంగళవారం జీవో జారీచేసిందని సీఎస్ అనిల్ చంద్ర పునేఠ తెలిపారు. ముఖ్యంగా ఓటరు ఐడీ కలిగిన వారందరికీ ఓటు హక్కు వినియోగించుకునే హక్కు ఉందన్నారు. ఐడీ కార్డు ఉన్నా, తనకు ఓటు లేదనే విమర్శలు రాకూడదన్నారు. ఇందుకోసం ఎన్నికల సంఘం తీసుకుంటున్న చర్యలేమిటని ఆయన ప్రశ్నించారు. దీనిపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి గోపాలకృాఎష్ణ ద్వివేది స్పందిస్తూ, ఇప్పటికే బూత్ స్థాయిల్లో ఓటర్ల జాబితాను క్షుణ్ణంగా పరిశీలన చేశామన్నారు. విశాఖపట్నం వంటి పెద్ద నగరంలో తీసుకుంటున్న చర్యలేమిటని అక్కడ జేసీని



సీఎస్ ప్రశ్నించారు. వీఐపీ ఓటర్లను ఇప్పటికే గుర్తించామని విశాఖ జేసీ తెలిపారు. ప్రతి ఓటరూ వీఐపేనని, అందరూ ఓటు వినియోగించుకునేలా చైతన్యం తీసుకురావాలని సీఎస్ స్పష్టంచేశారు. రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి గోపాలకృాఎష్ణ ద్వివేది మాట్లాడుతూ, రాష్ట్రంలో ఉన్న ప్రతి పోలింగ్ కేంద్రాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం నిబంధనలను అనుసరించి, తాగునీరు, ర్యాంప్ లు, దివ్యాంగుల కోసం వీల్ చైర్లు వంటి మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. నూతన ఓటర్ల నమోదు వేగవంతం చేయాలన్నారు. ఈవీఎంలను ఫస్ట్ లెవల్ చెక్ చేయాలని, ఏమైనా లోపాలుంటే వాటిని తిరిగివ్వాలని తెలిపారు. ఈవీఎంల పనితీరుపై ఎన్నికల అధికారులకు బెల్ కంపెనీ ప్రతినిధులతో శిక్షణ ఇప్పిస్తామన్నారు. ముఖ్యంగా ఈవీఎంలు, వీవీప్యాట్ల భద్రతకు గోదాములు అన్ని జిల్లాల్లోనూ తక్షణమే పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రతి వారం, 15 రోజులకొకసారి జిల్లా స్థాయిలో వివిధ పార్టీల నాయకులతో చర్చించాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ఎటువంటి సమస్యలున్నా వాటి వివరాలను వాట్సాప్ గ్రూప్ లో పొందుపరిస్తే, వాటిని ఎప్పటికప్పుడు పరిష్కరిస్తామన్నారు. శాంతి, భద్రతల విభాగం అడిషనల్ డీజీపీ రవిశంకర్ మాట్లాడుతూ, సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక దృాఎష్టి సారించాలని ఎస్పీలను ఆదేశించారు. లైసెన్స్ తుపాకులను స్వాధీనం చేసుకోవాలన్నారు. ముఖ్యంగా సోషల్ మీడియాలో వచ్చే ఫేక్ వార్తలపై గట్టి చర్యలు తీసుకోవాలన్నారు. ఎవరైనా శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా పోస్టింగ్ లు పెడితే అటువంటి వారిని గుర్తించి, చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. సీఎస్ అనిల్ చంద్రపునేఠ మాట్లాడుతూ, అధికారులు తమ పనితీరుతో ఓటర్లలోనూ, ఆయా పార్టీ నేతల్లోనూ నమ్మకం కలిగించాలన్నారు. ఏపీలో ఆరోపణల్లేని ఎన్నికల నిర్వహణకు అందరూ సహకరించాలన్నారు. ఎన్నికల నిర్వహణలో తలెత్తే సమస్యల పరిష్కారానికి, ఇతర సలహాలకు ఎన్నికల సంఘం ప్రత్యేకంగా వాట్సాప్ గ్రూప్ అందుబాటులోని తీసుకురావాలని సీఎస్ సూచించగా, ఇప్పటికే ప్రారంభించినట్లు ఎన్నికల ప్రధాన అధికారి గోపాలకృాఎష్ణ ద్వివేది తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి డి.సాంబశివరావు, ముఖ్య కార్యదర్శులు రవిచంద్, నీరబ్ కుమార్ ప్రసాద్, ఎక్సైజ్ కమిషనర్ డాక్టర్ లక్ష్మీనరసింహ తదితరులు పాల్గొన్నారు.

10న ప్రధాని మోడీ పర్యటన

★ఏపీలో మోడీ, అమిత్‌షా పర్యటన
★4న రాష్ట్రానికి అమిత్‌షా రాక



విజయవాడ, మేజర్‌న్యూస్:వచ్చే నెల 10న ప్రధాన మంత్రి నరేంద్రమోదీ గుంటూరులో పర్యటిస్తారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కన్నా లక్ష్మీనారాయణ తెలిపారు. వచ్చే నెల 4న అమిత్ షా పర్యటన ఉంటుందని, మూడు విడతల ుగా ఆయన రాష్ట్రంలో పర్యటిస్తారని చెప్పారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం పై కన్నా విమర్శలు గుప్పించారు. చంద్రబాబు ప్రతి అంశాన్ని తానే చేసినట్లు ప్రచారం చేస్తున్నారు. ప్రజల సొమ్ముతో పోలవరానికి విహారయాత్రలు చేస్తున్నారు. మేక్ ఇన్ ఇండియాలో భాగంగా కియా మోటార్స్ ప్రతినిధులతో ప్రధాని భేటీ అయ్యారు. అందులో భాగంగానే కియా మోటార్స్ రాష్ట్రానికి వచ్చింది. కియా అధికారులు రాష్ట్రానికి వచ్చినప్పుడు టీడీపీ నాయకులు బెదిరించారు. ప్రధాని కార్యాలయం జోక్యంతో వ్యవహారం సద్దు మణిగింది. చెప్పుకోవడానికి ఏమీలేకే కేంద్రం చేసినవి సీఎం చెప్పుకుంటున్నారు. ప్రత్యేక హోదా ముగిసిన అధ్యాయమని చంద్రబాబే ఒప్పుకున్నారు. స్పెషల్ పర్పస్ వెహికల్‌తో రాష్ట్రానికి రూ.16,500 కోట్లు వస్తుంది. అయినా ఆ నిధుల కోసం ఎవరూ ముందుకు రావడం లేదు. ఎస్పీవీ ఏర్పాట్లు చేస్తే కమీషన్లు రావనే వెనకడుగు వేశారు." అని కన్నా లక్ష్మీనారాయణ ఆరోపించారు.రాష్ట్రంలో జరుగుతున్న అవినీతిపై చంద్రబాబుకు తాను వంద ప్రశ్నలు సంధిస్తే వాటికి సమాధానం కూడా లేదని ఆయన తెలిపారు. ఏపీ సీఎం చంద్రబాబు అవినీతిని రాష్ట్రపతి, ప్రధానమంత్రి, గవర్నర్, మీడియా దృష్టికి తీసుకెళ్లానని, చివరిగా ఆయన అవినీతిపై హైకోర్టులో కేసు వేసినట్టు వెల్లడించారు. కేంద్రం చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు తానే చేశానని డబ్బాలు కొట్టుకుంటున్నారని విమర్శించారు. పోలవరం ప్రాజెక్టును చంద్రబాబు విహారయాత్ర కేంద్రంగా మార్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రాజెక్టు సందర్శనకు ప్రజల సొమ్ముతో రైతులను తరలిస్తున్నారని మండిపడ్డారు.

జమ్ము కాశ్మీర్ నుంచి రిమోట్ ద్వారా రాష్ట్రంలో

కళాశాల భవనాలు ప్రధాని మోడీ ప్రారంభం





(అమరావతి సూర్య ప్రత్యేక ప్రతినిధి) :ప్రధాన మంత్రి నరేంద్ర మోడి ఫిబ్రవరి 3న కేంద్ర మానవ వనరుల మంత్రిత్వ శాఖ నిధులతో వివిధ రాష్ట్రాల్లో ఉన్నత విద్య అభివద్ధి కోసం చేపట్టిన పలు పనులను జమ్ము కాశ్మీర్ నుంచి రిమోట్ ద్వారా ప్రారంభిస్తారు. అందులో భాగంగా ఆంధ్రప్రదేశ్‌లో పశ్చిమ గోదావరి జిల్లా కామవరపుకోటలో రూ.12 కోట్ల వ్యయంతో నిర్మించిన ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవన సముదాయాన్నిప్రధాని ప్రారంభిస్తున్నారు. రాష్ట్రీయ ఉచ్చితార్ శిక్షా అభియాన్ ('రూస') పథకం ద్వారా ఉత్తమ ప్రమాణాలతో కూడిన విద్య అందించాలనే లక్ష్యంతో కేంద్రం 2013 లో ప్రారంభించిన ఈ పథకంలో కేంద్రం, రాష్ట్రాలు 90:10 నిష్పత్తితో నిధులను ఖర్చు చేస్తున్నాయి.
మండల కేంద్రమయిన కామవరపు కోట డిగ్రీ కళాశాల ప్రాంగణంలో 'రూస' పథకంలో నిర్మించిన కళాశాల భవన సముదాయంతో పాటు బాలికలకు బాలురకు వేర్వేరుగా హస్టల్ భవనాలు కూడా ఇక్కడ నిర్మించారు. గ్రామీణ ప్రాంతం నుంచి డిగ్రీ చదువులకు వచ్చే పిల్లలకు ఇది అదనపు వసతి అవు తుంది. పోలవరం, బుట్టాయిగూడెం, జీలుగుమిల్లి వంటి గిరిజన మండలాలకు ముఖ ద్వారంగా వున్న జంగారెడ్డి గూడెం దగ్గరలో ఏర్పడిన ఈ సదుపాయం ఈ ప్రాంత ప్రజలకు ఇక ముందు ప్రయోజనకరం అవుతుంది. గత రెండు ఏళ్లుగా ఈ కళాశాల ప్రిన్సిపాల్‌గా వుంటూ ఈ భవన సముదాయ నిర్మాణ సంభంధ మైన బాధ్యతలను రాష్ట్ర విద్యా శాఖ పక్షంగా పర్యవేక్షిస్తున్న కొప్పర్తి వెంకట రమణ మూర్తి జనవరి నెలాఖరుకు పదవీ విరమణ చేస్తున్నారు. దాంతో మరో మూడు రోజులు తర్వాత ఆదివారం ప్రధాని మోడీ చేతులు మీదుగా ప్రారం భం కానున్న ఈ కార్యక్రమం ఈ కళాశాల ప్రాంగణంలో కొప్ప ర్తి పర్య వేక్షణ లోనే జరగనుంది. డిజిటల్ స్క్రీన్ ద్వారా ప్రధాని ఈ భవన సము దాయా న్ని రి మోట్‌తో ప్రారంభిస్తారు. ఇందుకు అవసరమైన పనులు శరవే గంతో జరు గుతున్నాయి. కొప్పర్తి ప్రముఖ కవి, బి.ఏ. ఇంటర్మీడియట్ స్థాయి లో తెలుగు, ఆంగ్లంలో ఐదు టెక్స్ట్ పుస్తకాలు రాసారు. వీరివి మూడు కవితా సం కలనాలు వెలువడ్డాయి. కేంద్ర సాహిత్య అకాడమీ దేశంలో పలు చోట్ల నిర్వ హించే భారతీయ భాషా కవితా సమ్మేళనాల్లో ఆయన రాష్ట్రం తరవున హాజరయ్యారు.

ఉపాధి నిధులు ఎక్కడ ?

- కేంద్రం నిధులు అంతంతే
- రావాల్సిన నిధులు తక్షణం విడుదల చేయాలి
- రాష్ట్రానికి రావాల్సిన వేతనాలు, మెటీరియల్ బకాయిలు వెంటనే విడుదల చేయాలి
- ఎక్కువ మందికి పని కల్పించాలి
- మంత్రి నారా లోకేష్



ఢిల్లీ, సూర్య ప్రతినిధి : కృషిభవన్‌లో కేంద్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివద్ధి శాఖ మంత్రి తోమర్‌తో మంత్రి నారా లోకేష్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ ఉపాధిహామీ పథకంలో భాగంగా రాష్ట్రానికి రావాల్సిన వేతనాలు, మెటీరియల్ బకాయిలు వెంటనే విడుదల చెయ్యాలి అని కోరారు. 346 మండలాలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కరువు మండలాలుగా ప్రకటించామన్నారు. ఆయా మండలాల్లో వేతనదారులను ఆదుకోవడానికి కేంద్రం సహకరించాలన్నారు. కరువు మండలాల్లో వలసలు అరికట్టడానికి 150 రోజుల పనిదినాలు, ఎక్కువ మందికి పని కల్పించడానికి కేంద్ర ప్రభుత్వం అనుమతించాలన్నారు. నవంబర్ 15, 2018 తరువాత ఇప్పటి వరకూ వేతన బకాయిలు కేంద్ర ప్రభుత్వం విడుదల చెయ్యలేదన్నారు. వేతనాల రూపంలో 500 కోట్లు కేంద్ర ప్రభుత్వం నుండి రావాల్సి ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోవడంతో వేతనదారులు ఇబ్బంది పడుతున్నారన్నారు. వేతనాల బకాయిల్లో ఇప్పుడు కేంద్ర 175 కోట్లు ఈ రోజు



విడుదల చేస్తాం అని హామీ ఇచ్చారన్నారు. ఉపాధిహామీ పథకంలో భాగంగా ఫిబ్రవరి, మార్చి నెలల్లో ఎక్కువ మందికి పని కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం నిధుల విడుదల చేయకపోవడం వలన ఇబ్బంది పడుతున్నామన్నారు. ఉపాధిహామీ పథకం ఆర్థిక సంవత్సరం మార్చ్‌కి ముగుస్తుంది. ఇంకా 1175 కోట్లు మెటీరియల్ నిధులు విడుదల చెయ్యాల్సి ఉందన్నారు. ఈ నిధులు విడుదల చేయకపోవడం వలన గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలకు ఆటంకం కలుగుతుందన్నారు. గతంలో కేంద్ర ప్రభుత్వ అనుమతితో రాష్ట్ర ప్రభుత్వం వేతనాలు, మెటీరియల్ రూపంలో చెల్లించిన 2138 కోట్లు ఇంకా కేంద్ర ప్రభుత్వం నుండి రావాల్సి ఉందన్నారు. వెంటనే రాష్ట్రానికి రావాల్సిన నిధులు విడుదల చెయ్యాలి అని కోరుతున్నానన్నారు. 700 కోట్ల రూపాయిలు వేతనాల రూపంలో రాష్ట్ర ప్రభుత్వం తరవున చెల్లించేందుకు కేంద్ర ప్రభుత్వం అనుమతి ఇవ్వాలి అని కేంద్ర మంత్రి తోమర్‌ని కోరారు.

రైతులను ఆదుకోవాలి : ఏపి మంత్రులు



ఢిల్లీ, సూర్య ప్రతినిధి : ఢిల్లీలో కేంద్ర వ్యవసాయ శాఖ సహాయ మంత్రి కష్ణరాజ్‌ను ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ శాఖ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, పౌరసరఫరాల శాఖ మంత్రి పత్తిపాటి పుల్లారావు, పార్లమెంటు సభ్యులు రామ్మోహన్ నాయుడు, సీతారామలక్ష్మి, మాగంటి వెంకటేశ్వరరావు, గల్లా జయదేవ్, సిఎం రమేష్, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన



కార్యదర్శి బి.రాజశేఖర్‌లు కలసి ఆంధ్రప్రదేశ్‌లో తుఫాను, కరువు వల్ల నష్టపోయిన రైతులను ఆదుకోవాలని, పాడైన ధాన్యాన్ని కొనుగోలు చేయాలనీ విజ్ఞప్తి చేస్తూ మెమొరాండం సమర్పించి మంత్రితో చర్చించారు. అనంతరం ఆహారం పౌర సరఫరాలు సెక్రెటరీ రవికాంత్‌ను కలిసి మెమోరాండం సమర్పించి చర్చించారు.

సంప్రదాయ మత్స్యకారులందరికీ మత్స్యకారుల కార్పోరేషన్

- మత్స్యకారవత్తిలో జీవనం సాగించిన అన్నికులాలకు ఈకార్పోరేషన్ ద్వారా సేవలు
- మత్స్యకారులను యస్ టి జాబితాలో చేర్చేందుకు ప్రభుత్వం కృతనిర్చయంతో ఉంది
- ఇప్పటికే కమిటీని నియమించి అధ్యయనం చేయిస్తున్నాం
- మత్స్యకారులతో తెలుగుదేశం పార్టీకి ఉన్నది విడదీయరాని సంబంధం
- మంత్రి కొల్లు రవీంద్ర



విజయవాడ, సూర్య బ్యూరో : సాంప్రదాయ మత్యకారులందరికీ మత్యకారుల కార్పొరేషన్ అని అది ఏ ఒకటి లేదా రెండు కులాలకో సంబందించినది కాదని న్యాయ, యువజన, క్రీడల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర స్పష్టం చేసారు. సంప్రదాయ అందించటం జరుగుతుందని మంత్రి అన్నారు. బుధవారం మంత్రి కార్యాలయంలో తనను కలిసిన మత్యకారుల యస్ టి సాధన సమితి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మత్యకారుల మహాసభ కమిటి సభ్యులనుద్దేశించి మంత్రి మాట్లాడుతూ మత్యకారులను యస్ టి జాబితాలో చేర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం కతనిర్చయంతో ఉందని ఆయన అన్నారు. మత్యకారులను యస్ టి జాబితాలో చేర్చేందుకు ఇప్పటికే కమిటీని నియమించి అధ్యయనం చేయిస్తున్నామని నివేదిక వచ్చిన వెంటనే సానుకూలనిర్ణయం తీసుకుంటామని మంత్రి తెలిపారు. తెలుగు రాష్ట్రాలలో ఉన్న 14 మత్యకార కులాలైన వాడబలిజి, జాలారి, బెస్త, అగ్ని కులక్షత్రియ, నెయ్యల, గంగవర్, గంగవ్పు, గూండ్ల ,వన్నకులక్షత్రియ,వన్నేకావు, కంద్ర, కేవిటి,వన్నెరెడ్డి, పల్లికావు, పల్లిరెడ్డి, పట్టపు కులస్తులుగా వ్యవహారంలో ఉన్నారని ఇందులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎ కులాలైతే ఉన్నాయో వారందరికీ మత్యకారుల కార్పోరేషన్ సేవలందిస్తుందని మంత్రి కొల్లు రవీంద్ర వివరించారు. తెలుగుదేశం ప్రభుత్వం అన్నివేళలా మత్యకారులతోనే ఉన్నదని, మత్యకారులతో తెలుగుదేశం పార్టీకి ఉన్నది విడదీయరాని సంబందమని మంత్రి స్పష్టం చేసారు. మత్యకారుల అభివద్ధి సంక్షేమం కోసం పనిచేసిన ఏకైక ప్రభుత్వం తెలుగుదేశం ప్రభుత్వమని తెలిపారు. గతంలో వై యస్ రాజశేఖర్ రెడ్డి మత్యకారుల కోసమే తామున్నామని చెప్పి అధికారంలోకి వచ్చిన తరువాత మత్యకారులపై కాల్పులు జరిపిన చర్త్రి, మత్యకారుల భూములను తకువ ధరకు కొల్లగొట్టిన చర్త్రి ఆయనదని అన్నారు. రాజశేఖర్‌రెడ్డి ఆశయం కోసం పనిచేస్తున్నామని చెప్పే జగన్ మోహన్‌రెడ్డి నాయకత్వంలోని వైయస్ ఆర్‌సిపి నాయకులు మాయమాటలతో మభ్యపెట్టి ఓట్లు దండుకోనేందుకు వస్తున్నారని వారి వలలో పడవద్దని వివరించారు. మంత్రిని కలిసిన వారిలో పి జి వెంకటేశ్, ఉల్లిందకొండ శ్రీనివాసులు, నెయ్యల సూరిబాబు, వంకా నాగేశ్వరరావు, బెస్త సురేష్ తదితరులున్నారు .

ఇన్నాళ్లు జులాయిగా తిరిగి...ఇప్పుడు కష్టపడుతున్నారా

చంద్రబాబుపై జీవీఎల్ విమర్శ



విజయవాడ, మేజర్‌న్యూస్ః కియా మోటార్స్‌కూ, ఏపీ సీఎం చంద్రబాబుకూ సంబంధం లేదని బీజేపీ ఎంపీ జీవీఎల్ నరసింహారావు పేర్కొన్నారు. నేడు ఆయన విజయవాడలో మీడియాతో మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ వల్లే కియా మోటార్స్ ఏపీకి వచ్చిందని వ్యాఖ్యానించారు. నాలుగున్నరేళ్లు జులాయిగా తిరిగిన చంద్రబాబు ఇప్పుడు కష్టపడుతున్నానని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. చంద్రబాబు దుబారా చేస్తున్న సొమ్ము ప్రజలదని, సోకులు చేసుకోవడానికి కాదని, కేంద్రం ప్రకటించిన రూ.900 కోట్ల నిధులను కరవు ప్రాంతాలకే వాడాలని అన్నారు. ఈ ఖర్చులపై నిఘా ఉంటుందని జీవీఎల్ పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలకు సిగ్గు లేకుండా రాష్ట్ర ప్రభుత్వం పేర్లు మారుస్తోందని ఆరోపించారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద లక్షల ఇళ్లను నిర్మిస్తోందని తెలిపారు. టీడీపీలో చేరే వారంతా ప్యాకేజీల కోసమేనని జీవీఎల్ విమర్శించారు. అఖిల పక్ష సమావేశంలో చంద్రబాబు ఏకాకిలా మిగిలారని.. రెండు పార్టీలను కూడా కలుపుకోలేని చంద్రబాబు ఢిల్లీకి వెళ్లి ఏం పోరాడుతారని ప్రశ్నించారు.

బకాయిలను తక్షణమే చెల్లించాలి

- ఈఎస్.ఐ, ఈపీఎఫ్, బోనస్, గ్రాట్యూటీ బకాయిలు గురించి వివరణ
- బకాయిలను చెల్లించి జూట్ మిల్లును తిరిగి తెరిపించేలా చూడాలి
- తక్షణమే చెల్లించాలని జూట్‌మిల్లు యాజమాన్యంకు మంత్రి ఆదేశం
- ఉపాధి కల్పన శాఖా మంత్రి పితాని సత్యనారాయణ



అమరావతి, సూర్య బ్యూరో : విజయనగరం జిల్లాలో గత మూడు సంవత్సరములుగా మూతపడిన ఈస్ట్ కోస్టు జూట్ మిల్లు యాజమన్యం, కార్మిక సంఘాల ప్రతినిధులతో బుధవారం వెలగపూడి సచివాలయంలోని కార్మికశాఖ మంత్రి కార్యాలయంలో మంత్రులు కార్మిక, ఉపాధి కల్పన శాఖా మాత్యులు పితాని సత్యనారాయణ, భూగర్భ గనుల శాఖా మాత్యులు ఆర్.వి.సుజయ్‌కష్ణరంగారావు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కార్మికులకు యాజమాన్యం చెల్లించాల్సి ఫెండింగ్‌లో ఉన్నటువంటి ఈఎస్.ఐ, ఈపీఎఫ్, బోనస్, గ్రాట్యూటి బకాయిలు గురించి కార్మిక సంఘాల నాయకులు మంత్రులకు వివరించారు. అనంతరం కార్మిక సంఘాల నాయకులు ఫెండింగ్‌లో ఉన్న బకాయిలను చెల్లించి జూట్ మిల్లును తిరిగి తెరిపించేలా చూడాలని మంత్రి పితానికి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మంత్రులు యాజమాన్యం యొక్క అభిప్రాయమును తెలుసుకోగా యాజమాన్యం జూట్ మిల్లును తిరిగి నడిపించే ఆర్థికపరిస్థితి లేదని యాజమాన్యం మంత్రులకు తెలియజేశారు. ఈ నేపథ్యంలో మంత్రులు విడివిడిగా యాజమన్యం, కార్మికసంఘాల ప్రతినిధులతో చర్చించిన అనంతరం కార్మికులకు చెల్లించాల్సి ఫెండింగ్‌లో ఉన్నటువంటి ఈపీఎఫ్, ఈఎస్.ఐ, బోనస్ బకాయిలను తక్షణమే చెల్లించాలని జూట్‌మిల్లు యాజమాన్యంకు మంత్రి ఆదేశించారు. ఈఎస్.ఐ, ఈపీఎఫ్, బోనస్ చెల్లింపునకు అంగికారమేననీ గ్రాట్యూటి విషయంలో కార్మికులకు ఇవ్వవలసిన దానిలో 50 శాతం మాత్రమే చెల్లించగలమని యాజమాన్యం మంత్రికి తెలిపారు. గ్రాట్యూటి చెల్లింపుల విషయంపై కార్మికుల అభిప్రాయ సేకరణ తిసుకోవాలని కార్మిక సంఘాల నాయకులు మంత్రిని కోరడంతో దానికి అంగికరించిన మంత్రి పితాని సత్యనారాయణ మరొక్కసారి సమావేశం నిర్వహించి కార్మికుల శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. కార్మికులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కుంటున్న సమయంలో మంత్రులు పితాని, మంత్రి ఆర్.వి.సుజయ్ కష్ణరంగారావు, ఎమ్మెల్యే మీసాల గీత ప్రోద్భలంతో సమస్య పరిష్కారం కావచ్చునని కార్మికసంఘాల ప్రతినిధులు మంత్రుల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో విజయనగరం ఎమ్మెల్యే మీసాల గీత, కార్మిక శాఖాధికారులు, ఈఎస్ఐ శాఖాధికారులు, పీఎఫ్ శాకాధికారులు, జూట్ మిల్లు యాజమన్యం కె.వి రావు, టిఎన్ టీయూసి, సీఐటీయూ, ఏఐటీయూసి కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

అర్చకుల సమస్యలపైన ప్రభుత్వానికి నివేదిక



సరసా బాలసుబ్రమణ్యం

విజయవాడ, సూర్య బ్యూరో : రాష్ట్రంలోని అర్చకుల సమస్యలపైన ప్రభుత్వం నియమించిన రిటైర్డు ఐ.ఎ.ఎస్. అధికారి సరసా బాలసుబ్రమణ్యం కమిటీ సమావేశం బుధవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బ్రాహ్మణ సంక్షేమ సంస్థ ప్రాంగణంలో జరిగింది. కమిటీ ఛైర్మన్ సరసా బాలసుబ్రమణ్యం, కమిటీ సభ్యుడు, రాష్ట్ర బ్రాహ్మణ సంక్షేమ సంస్థ ఛైర్మన్ వేమూరి ఆనంద్ సూర్య, దేవా దాయ శాఖ కమీషనరు, కమిటీ మెంబరు, కన్వీనర్ డా. ఎం.పద్మ, ఐ.ఎ.ఎస్., రాష్ట్రంలోని ప్రధాన అర్చక సంఘాల అధ్యక్షులు, కార్యదర్శులు, ఈ సమా వేశంలో పాల్గొన్నారు. ప్రధానంగా అర్చకుల ఆనువంశిక హక్కుల పైన ప్రభు త్వం విడుదల చేసిన జి.ఓ.నెం.76 తేది.16.2.2007లోని అంశాల మీద కూ లంకషంగా చర్చించారు. జి.ఓ.లోని అంశాల మీద అర్చకుల అభి ప్రాయాలు, అభ్యంతరాలు, సూచనలు స్వీకరించడం జరిగింది. అనేక సంఘా ల నాయ కులు కొన్ని అంశాలపై తమ సూచనలు, అభిప్రాయాలు కమిటీ ముం దుం చారు. అన్ని సంఘాల అర్చక ప్రతినిధుల అభిప్రాయాలు, సాధ్యా సాధ్యాలను కూలంకషంగా పరిశీలించి అవసరమైన పక్షంలో న్యాయశాఖ సలహాలు కూడా తీసుకుని ప్రభుత్వానికి సహేతుకమైన నివేదిక అందించడం జరుగుతుందని కమిటీ ఛైర్మన్ సరసా బాలసుబ్రమణ్యం తెలియజేశారు.

1న కేంద్ర హామీలపై చర్చ : మంత్రి కాలవ

వెలగపూడి సూర్య ప్రతినిధి : ఈ శాసనసభ సమావేశాల్లో ఫిబ్రవరి 1న కేంద్రం ఇచ్చిన విభజన హామీలపై చర్చిస్తామని సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కాలవ శ్రీనివాసులు చెప్పారు. శాసనసభ స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు అధ్యక్షతన బుధవారం శాసనసభ వ్యవహారాల కమిటీ సమావేశం ముగిసిన తరువాత మంత్రి శాసనసభ ప్రాంగణంలోని మీడియా పాయింట్ వద్ద మాట్లాడారు. సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను వెల్లడించారు. 31వ తేదీ శుక్రవారం సిటింగ్ సభ్యుల మతికి సంతాపం తెలువుతామని చెప్పారు. 2, 3, 4 తేదీలు మూడు రోజులు సెలవులని తెలిపారు. 5వ తేదీన ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ పై చర్చ జరుగుతుందని చెప్పారు. 6, 7, 8 తేదీలలో యథావిధిగా ప్రశ్నోత్తరాలకు సమయం కేటాయిస్తారని వివరించారు. ఈ సమావేశాల్లో వ్యవసాయం, దాని అనుబంధ రంగాలు, సహజ వనరులు, నదీ జలాల వినియోగంలో సాధించిన విజయాలపై చర్చిస్తామని చెప్పారు. ప్రభుత్వ ప్రాధాన్యతలు, సంక్షేమ కార్యక్రమాలు, అణగారిన వర్గాల కోసం చేపట్టిన కార్యక్రమాలు, భవిష్యత్ ప్రణాళికలపై చర్చిస్తామన్నారు. నాలుగున్నరేళ్ల అభివద్ధి కార్యక్రమాలపై ఒక విజన్ డాక్యుమెంటరీ ప్రదర్శిస్తామని చెప్పారు. ఎన్టీఆర్ స్ఫూర్తితో బడుగు, బలహీనవర్గాల వారికి అనేక కార్యక్రమాలు చేపట్టామన్నారు. వ్యవసాయం, సాగునీటి రంగాల్లో అద్వితీయమైన ఫలితాలు సాధించినట్లు తెలిపారు. వ్యవసాయ రంగంలో దేశంలో 2.4 శాతం వద్ధి రేటు సాధిస్తే, రాష్ట్రంలో 11 శాతం సాధించినట్లు తెలిపారు. వ్యవసాయ అనుబంధరంగాలైన చేపల పరిశ్రమ, ఉద్యానవన పంటలలో మంచి ఫలితాలు సాధించామన్నారు. ప్రజా సమస్యలను చర్చించే అత్యంత ప్రధానమైన వేదిక శాసనసభ అని తెలిపారు. ప్రధాన ప్రతిపక్షం వారు శాసనసభను బహిష్కరించడం మంచిదికాదని మంత్రి కాలవ అన్నారు.



సర్టిఫై చేశాకే చేపలు ఎగుమతి :సిఎస్

- బీహార్ నుండి అధికారులు బందం రాష్ట్రంలో పర్యటన
- చేపల ఉత్పత్తి, ఎగుమతి దారులతో ఆయన సమీక్ష
- నిషేధాన్ని ఎత్తివేస్తున్నట్లు బీహార్ ప్రభుత్వం ఇటీవల ప్రకటన
- చేపల ప్యాకేజింగోలో కల్తీకి ఆస్కారం లేకుండా ఆరోగ్య భద్రతా
- ప్రమాణాలు పాటించేందుకు ప్రభుత్వ పరంగా అవసరమైన చర్యలు
- ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అనిల్ చంద్ర పునేఠ ఆదేశం


(వెలగవూడి సూర్య ప్రధాన ప్రతినిధి) :ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి బీహార్, కోలకతాలతో పాటు మేఘాలయ తదితర ఈశాన్యా రాష్ట్రాలకు సరఫరా చేసే చేపల ఫ్యాకింగ్లో ఫార్మాలిన్ వాడటం లేదని సంబంధిత అధికారులు సర్టిఫై చేశాక వాటిని సరఫరా చేసేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అనిల్ చంద్ర వునేఠ ఆదేశించారు. రాష్ట్రం నుండి బీహార్ తదితర ప్రాంతాలకు చేపల సరఫరాకు సంబంధించిన అంశంపై బుధవారం అమరావతి సచివాలయంలో మాజీ మంత్రి కామినేని శ్రీనివాస్తోపాటు మత్స్య తదితర శాఖల అధికారులు, చేపల ఉత్పత్తి, ఎగుమతి దారులతో ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా సిఎస్ మాట్లాడుతూ చేపల ఫ్యాకింగ్లో ఫార్మాలిన్ వాడుతున్నారని వచ్చిన ఆరోపణల నేపథ్యంలో క్వాలిటీ చెక్ చేసేందుకు సాంకేతిక బందాలను పంపాల్సిందిగా అస్సాం, నాగాలాండ్ల, మణిపూర్ రాష్ట్రాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులకు లేఖ వ్రాయగా బీహార్ నుండి అధికారులు బందం రాష్ట్రంలో పర్యటించిందని చెప్పారు. బీహార్ ప్రభుత్వం గతంలో మన రాష్ట్రం నుండి సరఫరా అయ్యే చేపలపై విధించిన నిషేధాన్ని ఆరాష్ట్ర అధికారుల బందం రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో క్షేపరిశీలన చేయగా ఎలాంటి ఫార్మాలిన్ వంటి రసాయనాలు వినియోగించడం లేదని నిర్ధారించాక ఆనిషేధాన్ని ఎత్తివేస్తున్నట్టు బీహార్ ప్రభుత్వం ఇటీవల ప్రకటించిందని చెప్పారు.చేపల ఫ్యాకేజింగ్లో కల్తీకి ఆస్కారం లేకుండా ఆరోగ్య,భద్రతా ప్రమాణాలు పాటించేందుకు ప్రభుత్వ పరంగా అవసరమైన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.చేపల ఫ్యాకింగ్ చేసే పాయిట్లలోనే ఫార్మాలిన్ లేదా ఇతర రసాయనాలు వాడటం లేదని సంబంధిత అధికారులు సర్టిఫై చేశాకే ఫ్యాకింగ్ చేసి ఇతర ప్రాంతాలకు సరఫరా చేసేలా చూడాలని



అధికారులకు,చేపల ఎగుమతి దారులను సిఎస్ ఆదేశించారు. చేపల ఎగుమతిలో ఫార్మాలిన్ వాడటం లేదని పూర్తి నాణ్యతా ప్రమాణాలు పాటిస్తున్నామని రైతులు,ఎగుమతి దారులు నిరూపిస్తే దానికి ప్రభుత్వం పూర్తి అండగా ఉంటుందని సిఎస్ అనిల్ చంద్రవునేఠ స్పష్టం చేశారు.చేపలు ఫ్యాకింగ్ చేసే పాయింట్ల వద్దే ప్రత్యేకమైన చర్యలు తీసుకుని ఫార్మాలిన్ లేదా ఇతర రసాయనాలు వాడలేదని సర్టిఫై చేసి ఎగుమతి చేస్తే దేశవ్యాప్తంగానే కాకుండా ప్రపంచ వ్యాప్తంగాను మన రాష్ట్ర చేపలకు మంచి మార్కెట్ ఉండి అటురైతులకు, ఇటు ఉత్పత్తి దారులకు అన్ని విధాలా మేలుకలుగుతుందని అన్నారు. రాష్ట్రంలో ముఖ్యంగా కష్ణా, పశ్చిమ గోదావరి జిల్లాల నుండే అధిక మొత్తంలో చేపల ఎగుమతి జరుగుతున్నందున ఈరెండు జిల్లాలపై ప్రత్యేక దష్టి సారించాలని అధికారులు, ఎగుమతి దారులకు ఆయన సూచించారు.రైతులు ఎవ్వరూ ఫార్మాలిన్ వంటి రసాయనాలు వినియోగించకుండా వారిలో పూర్తి అవగాహన కలిగించేందుకు పెద్ద ఎత్తున శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం శేంద్రీయ వ్యవసాయంలో దేశంలో ప్రధమ స్థానంలో నిలిచిందని అదే రీతిలో ఆక్వా రంగంలో ముఖ్యంగా చేపల ఉత్పత్తి, ఎగుతమతిలో కూడా ప్రధమ స్ధానంలో నిలచేలా కషి చేయాలని చెప్పారు. రాష్ట్ర మత్స్యశాఖ ముఖ్య కార్యదర్శి దమయంతి మాట్లాడుతూ రాష్ట్రం నుండి బీహార్ తదితర ప్రాంతాలకు చేపల ఎగుమతిలో కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలని బీహార్ నుండి రాష్ట్రంలో పర్యటించిన టెక్నికల్ కమిటీ 10సూచనలు చేసిందని వాటిని అమలు చేసేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. వాటిలో ముఖ్యంగా చేపలన్ట్రక్లలో ఎగుమతి చేసే సమయంలోనే ఫార్మాలిన్ వాడలేదని సర్టిఫై చేయాలని, నెలకు ఒకసారి 10చేపల శాంపిల్స్, వివిధ బ్రాండ్ల ఫీడ్ల శాంపిల్స్ తీసి సిఫ్ఎల్ మైసూరు, పూనేలలో పరీక్షించాలని సూచించారని చెప్పారు. అంతేగాక చేపల చెరువుల్లో వాడే మందులు, ఇతర సెన్సిటైజర్స్ పై కూడా శాంపిల్స తీసి పై తెలిపిన కేంద్రాల్లో పరీక్షించాలని సూచించారని తెలిపారు. బీహార్ రాష్ట్రంలోని చేపల హోల్ సేల్, రిటైల్ వ్యాపారులను చైత్యవంతం చేస్తామని అదే రీతిలో ఎపిలోని వారిని కూడా ఈవిధంగా చైతన్యవంతం చేయాలని ఆబందం సూచించిందని ఆమె తెలిపారు. సమావేశంలో మాజీ మంత్రి డా.కామినేని శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్రంలోని చేపలు దేశవ్యాప్తంగా వివిధ మార్కెట్లకు ఎగుమతి అవుతున్నాయని అన్నారు.ఫార్మాలిన్ వంటి రసాయనాలు ఏమి వాడటం లేదని రైతులు, ఎగుమతి దారులు ఋజువు చేయాల్సిన బాధ్యత ఉందని అందుకు పెద్దఎత్తున అవగాహన తీసుకువచ్చేందుకు కషి చేయాలని దానికి ప్రభుత్వం పూర్తిగా సహకరిస్తుందని అన్నారు.మత్స్యశాఖ కమీషనర్ రామశంకర్ నాయక్ మాట్లాడుతూ ఫార్మాలిన్ వినియోగంపై క్వాలిటీ చెక్ చేసేందుకు పశ్చిమ గోదావరి,కష్ణా జిల్లాల్లోని ప్రధాన చేపల ఫ్యాకింగ్ ప్రాంతాలు,రిటైల్ మార్కెట్లలో మత్స్య,పశువైద్యశాఖ,వుడ్ల సేఫ్టీ అధికారులతో టాస్క్ ఫోర్సు బందాలను ఏర్పాటు చేసి తనిఖీలు చేయించడం జరిగిందని అన్నారు. ఈ సమావేశంలో మత్స్యశాఖ అదనవు సంచాలకులు కె.సీతారామ రాజు, ఇనిస్టిట్యూట్ ఆఫ్ ప్రివెన్సివ్ మెడిసిన్ పబ్లిక్ హెల్తు డైరెక్టర్ డా.మంజరి, ఇతర అధికారులు చేపల ఎగుమతి దారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.




ఫిబ్రవరి 8 వరకు అసెంబ్లీ సమావేశాలు



అమరావతి సూర్య ప్రతినిధి : ఫిబ్రవరి 8 వరకు ఏపీ అసెంబ్లీ సమావేశాలు జరుగనున్నాయి. ఈ మేరకు బీఏసీ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. ఫిబ్రవరి 2 నుంచి 4 వరకు అసెంబ్లీకి సెలవుగా ప్రకటించారు. ఫిబ్రవరి 5న ఓటాన్ అకౌంట్ బడ్జెట్ను మంత్రి యనమల రామకష్ణుడు ప్రవేశపెట్టనున్నారు. ఫిబ్రవరి 1న విభజన సమస్యలు, ప్రత్యేక హోదాపై అసెంబ్లీలో చర్చ జరుగనుంది. ఫిబ్రవరి 6న గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలపై చర్చించనున్నారు. అలాగే 7న సంక్షేమ, ఇతర శాఖలపై, 8వ తేదీన విజన్ డాక్యుమెంట్పై అసెంబ్లీలో చర్చ జరుగనుంది.

బాధ్యతలు విస్మరిస్తే ప్రజలు కూడా బహిష్కరిస్తారు



మంత్రి జవహర్

వెలగవూడి సూర్య ప్రతినిధి : బాధ్యతలు విస్మరిస్తే ప్రజలు కూడా బహిష్కరిస్తారని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని ఉద్దేశించి మంత్రి జవహర్ ఈ వ్యాఖ్యలు చేశారు. వైసీపీ ఎమ్మెల్యేలపై మంత్రి జవహర్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. బుధవారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మాట్లాడుతూ అసెంబ్లీ చివరి సమావేశాల్లో కూడా సభకు సభ్యులు హాజరుకాకపోవడాన్ని తప్పుబట్టారు. ప్రజాసమస్యలను ప్రభుత్వం దష్టికి తీసుకురాలేని విపక్షానిది బాధ్యతారాహిత్యమని మంత్రి జవహర్ అన్నారు. చంద్రబాబు ఇక్కడి నుంచే పరిపాలన చేస్తున్నారని అన్నారు. పాదయాత్ర పూర్తయ్యాక కనీసం జగన్ ఫోటో కూడా చూడలేదని మంత్రి జవహర్ అన్నారు.

ఎపిలో గణనీయమైన ప్రగతి



బచ్చుల అర్జునుడు

వెలగవూడి సూర్య ప్రతినిధి : దేశంలోని ఇతర రాష్ట్రాలతో పోల్చితే రాష్ట్రం గణనీయమైన ప్రగతి సాధించినట్లు శాసనమండలి సభ్యులు బచ్చుల అర్జునుడు చెప్పారు. శాసనసభ ప్రాంగణంలోని మీడియా పాయింట్ వద్ద బుధవారం ఆయన మాట్లాడారు. 99 అంశాలకు సంబంధించి ప్రభుత్వం పని తీరు బాగుందని గవర్నర్ ప్రసంగం కొనసాగినట్లు తెలిపారు. 11 ఫెడరేషన్లను కార్పొరేషన్గా మార్చారని, కొత్తగా మరో 10 కార్పొరేషన్ లు ఏర్పాటు చేశారని చెప్పారు. ఆర్థికంగా వనరులు సష్టించే విధానాన్ని ప్రభుత్వం కొనసాగిస్తోందన్నారు. కేంద్రం నుండి రావలసిన నిధులు, విభజన హామీలు విషయములో ప్రతిపక్షాలు కలసి రావాలని పిలువు ఇచ్చారు. తమిళనాడు, కేరళ రాష్ట్రాలలో ఏదైనా సమస్య వస్తే అందరూ కలిసి పోరాడతారని, మన రాష్ట్రంలో అలా జరగడంలేదన్నారు. ఢిల్లీలో చేపట్టే ధర్మ పోరాట దీక్షకు ప్రతిపక్షాలు మద్దతు పలికితే రాష్ట్రానికి ఎంతోకొంత మేలుజరుగుతుందన్న అభిప్రాయాన్ని అర్జునుడు వ్యక్తం చేశారు.

డ్వాక్రా మహిళలు రూ.10 వేలు చెల్లించాల్సిన పనిలేదు

- ప్రభుత్వం గ్రాంటుగా ఇస్తోంది
- మంత్రులు అచ్చెన్నాయుడు, పరిటాల సునీత


(వెలగవూడి సూర్య ప్రత్యేక ప్రతినిధి) :డ్వాక్రా సంఘాల సభ్యులకు ప్రభుత్వం ప్రకటించిన రూ.10 వేలు రుణంగా ఇస్తున్నారంటూ కొన్ని పత్రికల్లో వచ్చిన కథనాలను రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు, మహిళా, శిశు సంక్షేమశాఖ మంత్రి పరిటాల సునీత సచివాలయంలో ఈరోజు జరిగిన మీడి యా సమావేశం లో ఖండించారు. డ్వాక్రా సంఘాల సభ్యులకు ఒక్కొక్కరికి పది వేలు గ్రాంటుగా ఇస్తున్నామని మంత్రి అచ్చెన్నా యుడు ప్రకటించారు. ప్రభు త్వం మూడు విడతలుగా అంటే ఫిబ్రవరి 1, మార్చి 8, ఏప్రిల్ 5న మూడు తేదీలతో



చెక్కులు అందించడం జరుగుతుందని మంత్రి వెల్లడించారు. సీఎం చంద్రబాబు మానసవుత్రిక డ్వాక్రా సంఘాలని మంత్రి కొనియాడారు. 1996 లో చిన్నగా ప్రారంభమైన సంఘాలు నేడు ఏపీలోనే 94 లక్షల మందికి చేరారని ఆయన గుర్తుచేశారు. సామాజిక ఫించన్లు రెట్టింవు చేయడం, డ్వాక్రా సంఘాల్లోని ఒక్కో మహిళకు రూ.10,000 చొప్పున ప్రకటించి క్యాబినెట్లో ఆమోదించడంతో వైసీపీ వారికి ఏమి చేయాలో తెలియడం లేదని మంత్రి ఎద్దేవా చేశారు. ఒక పత్రికలో డ్వాక్రా సంఘాలకు ప్రభుత్వం ప్రకటించిన గ్రాంటుపై ఇష్టానుసారం రాశారని, అది మంచిది కాదని ఆయన హితవు పలికారు. కొత్తగా వచ్చిన జీవో ప్రకారం డ్వాక్రా సంఘాలకు ఇచ్చే మొత్తాలను వారిఇష్టం వచ్చిన విధంగా ఉపయోగించుకోవచ్చని స్పష్టం చేశారు. డ్వాక్రా గ్రూవు పేరుతో చెక్కులు ఇవ్వడం జరుగుతుందని మంత్రి తెలిపారు. డ్వాక్రా సంఘాలకు ప్రభుత్వం ప్రకటించిన పసువు కుంకుమ పథకంపై ఒక పత్రిక, ఛానల్లో తవ్పుడు వార్తలు రాశారని మహిళా శిశు సంక్షేమశాఖ మంత్రి పరిటాల సునీత తవ్పుపట్టారు. డ్వాక్రా సంఘాలకు ఇచ్చిన రుణాలపై వడ్డీ మాఫీ చేయలేదని తాను చెప్పానంటూ ఒక పత్రికలో వక్రీకరించారని ఆమె అభి ప్రాయపడ్డారు. పథకం అందరికీ వర్తించాలనే ఉద్దేశంతోనే పసువు కుంకుమ పథకం ద్వారా అందరికీ ప్రయోజనం కలిగేలా చేస్తున్నామని ఆమె వివరించా రు. గత ఎన్నికల హామీ మేరకు 75 లక్షల మంది డ్వాక్రా మహిళలకు రూ.8,604 కోట్లు అందించామని, ప్రస్తుతం రాష్ట్రంలో 94 లక్షల మంది డ్వాక్రా సంఘాల సభ్యులు ఉన్నారని, ఒక్కొక్కరికి రూ.10,000 చొవ్పున మొత్తం రూ.9400 కోట్ల గ్రాంటు మూడు విడతల్లో చెక్కుల రూపంలో అంది స్తామని మంత్రి పరిటాల సునీత తెలిపారు. ప్రభుత్వం గ్రాంటుగా ఇచ్చే మొత్తా లను తిరిగి చెల్లించాల్సిన పనిలేదని మంత్రి పరిటాల సునీత వెల్లడించారు.

రాహుల్, ప్రియాంకను కర్నూలుకు తీసుకువస్తాం


బైరెడ్డి రాజశేఖర్రెడ్డి



కర్నూలు, సూర్య ప్రతినిధి : ప్రాణాలు అర్పించైనా రాహుల్ గాంధీని ప్రధానిని చేస్తామని కాంగ్రెస్ నేత బైరెడ్డి రాజశేఖర్రెడ్డి అన్నారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ రాహుల్, ప్రియాంకను కర్నూలుకు తీసుకువస్తామని తెలిపారు. కోట్ల కాంగ్రెస్ను వీడినా పార్టీకి నష్టం లేదని, జిల్లాలో పార్టీ పటిష్టంగా ఉందని పేర్కొన్నారు. ఇతర పార్టీల నుంచి నాయకుల్ని లాక్కోవడం చంద్రబాబుకు వెన్నతో పెట్టిన విద్య అని వ్యాఖ్యానించారు. జిల్లాలో రెండు పార్లమెంటు, 14 అసెంబ్లీ స్థానాల్లో కాంగ్రెస్ పోటీ చేస్తుందని బైరెడ్డి వెల్లడించారు.

ఒక రాష్ట్రం.. ఒక సీరీస్

- ఏపి 39 ఏకీకృత సీరీస్ను ప్రారంభం
- రిజిస్ట్రేషన్ మార్గ్గా ఏపి 39
- విద్యుత్తో నడిచే వాహనాలకు ప్రభుత్వం రిజిస్ట్రేషన్ మరియు జీవిత పన్ను రుసుములను మినహాయిస్తూ ఉత్తర్వులు జారీ
- రాష్ట్ర రవాణా శాఖ మంత్రి కింజరపు అచ్చెన్నాయుడు



విజయవాడ, సూర్య బ్యూరో : దేశంలోనే కాదు ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా ఒక రాష్ట్రం, ఒక సిరీస్ను రవాణా శాఖలో ఏకీకృత రిజిస్ట్రేషన్ మార్కును ప్రవేశపెట్టడం జరిగిందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి కింరవు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. బుధవారం ఏపి 39 ఏకీకృత సిరీస్ను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి అందుకు అనుగుణంగా అన్లైన్ ద్వారా రిజిస్ట్రేషన్ ప్రక్రియలో ఏకీకృత విధానాన్ని ప్రవేశపెట్టామ న్నారు. ఒక రాష్ట్రంలో తిరిగే వాహనానికి ఒకే రిజిస్ట్రేషన్ సిరీస్ నెంబర్ను తొలిసారిగా ఆంధ్రప్రదేశ్లో అవిష్కృతం చేశామన్నారు. రాష్ట్ర విభజనకు ముందు ప్రభుత్వం 26 జిల్లాలకు ఏపి1 నుండి ఏపి38 సిరీస్లలో రిజిస్ట్రేషన్ నెంబర్లను కేటాయించడం జరిగిందని, అదే విధానాన్ని ఆంధ్రప్రదేశ్లోని 13 జిల్లాలలో కూడా అనుసరించామన్నారు. రాష్ట్రంలో ఒకే సిరీస్ అమలు చేయాలన్న ఆలోచన తాను చేశానని ఈరోజు ఏపి39 సిరీస్ను ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. మరింత సరళీకృతం చేసేలాగా జివో నెం.6 ను జనవరి 10న ప్రభుత్వం జారీ చేసి ఏకీకృత విధానాన్ని ప్రవేశపెట్టామన్నారు. ఇకపై ఏపిలో వాహనాల రిజిస్ట్రేషన్ మార్గ్గా ఏపి 39 ఈరోజు నుండి అమలుల్లోకి వస్తుందన్నారు. ప్రస్తుతం అమల్లో ఉన్న బహుళ సిరీస్ విధానంలో ఫ్యాన్సీ నెంబర్లను ఎక్కడికక్కడ ఆర్టీవో ఆఫీసులలో అందుబాటులో ఉంచుతున్నామ న్నారు. గత ఆర్థిక సంవత్సరం 201718 లో రూ.2,950 కోట్లు లక్ష్యంగా నిర్దేశించుకోగా రూ.3,044.41 కోట్లను సాధించగలిగామన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.2,756.49 కోట్లు లక్ష్యంలో డిసెంబర్ నాటికి రూ.2505.08 (90.88 శాతం) సాధించగలిగామ న్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆలోచన ద్వారా ఈ పథకాన్ని వర్తించడం జరుగుతోందన్నారు. విద్యుత్తో నడిచే వాహనాలకు ప్రభుత్వం రిజిస్ట్రేషన్ మరియు జీవిత పన్ను రుసుములను మినహాయిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందన్నారు. జిల్లా పరిషత్ చైర్పర్సన్ గద్దె అనురాధ మాట్లాడుతూ ప్రజల సౌలభ్యం, రవాణా శాఖ ఆదాయం పెంచడం ఈ విధానం ద్వారా సాధ్యమైందన్నారు. శాసనసభ్యులు గద్దె రామ్మోహన్ మాట్లాడుతూ మినీ రవాణా వాహనాలు టాటా ఎస్ వంటి వాటిని త్రిప్పే వాహన యజమానులకు



కూడా లైఫ్ ట్యాక్స్ నుంచి మినహాయింవు ఆలోచనలు చేయాలని కోరారు. రవాణా శాఖ కమీషనర్ బాలసుబ్రహ్మణ్యం మాట్లాడుతూ రెవెన్యూ శాఖ తరువాత అత్యంత ఆదాయం సంపాదించే శాఖలలో రవాణా శాఖ నిలుస్తోందన్నారు. రవాణా శాఖ సేవలను ప్రజలకు అందుబాటులోకి తేవాలని ముఖ్యమంత్రి ఆదేశించారన్నారు. అందుకు అనుగుణం గానే ఎన్నో సంస్కరణలను తీసుకురావడం జరిగిందన్నారు. రవాణా శాఖ పరిధిలోని 83 సేవలలో 74 సేవల ను అన్లైన్ విధానానికి తీసుకురాగలిగామన్నారు. తద్వా రా రవాణా శాఖకు ప్రతి పౌరుడు చెల్లించే రుసు ములు, ట్యాక్సలు ట్రెజరీకి నేరుగా జమ చేయడం జరుగు తుంద న్నారు. తొలుత సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన డీలర్ రిజిస్ట్రేషన్ బూత్, ఇబిడ్డింగ్ బూత్ , రోడ్ల సేఫ్టీ బూత్, అభయ బూత్ స్టాల్స్లను మంత్రి పరిశీలించారు. అనంత రం జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభిం చారు. రాష్ట్రంలో ఈరోజు ప్రవేశపెట్టిన వన్ స్టేట్వన్ సిరీస్ కార్యక్రమంలో భాగంగా తొలి నెంబర్ ఏపి39ఎ 0002 నెంబర్ను కైవసం చేసుకున్న ముప్పాల కల్పనకు మంత్రి సర్టిఫికేట్ను, వాహన రిజిస్ట్రేషన్ ప్లేట్ను అందజేశారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పలు కార్యక్రమాలపై ట్రాన్స్పోర్ట్ రంగానికి చెందిన ప్రతినిధులు గోపాలనాయుడు, కె.వియస్ ప్రకాశరావు, విజెకె ప్రసాద్, ఈశ్వరరావు, పలువురు ఆటో డ్రైవర్లు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, విద్యార్థులు తమ అభిప్రాయాలను వెల్లడిం చారు. డిటిసి మీరా ప్రసాద్, 13 జిల్లాల ట్రాన్స్పోర్టు అధికారులు పాల్గొన్నారు.

గాంధీ మార్గం సదా ఆచరణీయం




మాజీ ఎంఎల్సి ఐలాపురం వెంకయ్య

విజయవాడ, సూర్య బ్యూరో : దేశానికి అహింసనే ఆయుధంగా చేసుకుని పోరాడి స్వాతంత్ర్యం తెచ్చిన మహాత్మాగాంధీ మార్గం సదా ఆచరణీయమని మాజీ ఎంఎల్సి, శాలివాహన సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఐలావురం వెంకయ్య అన్నారు. బుధవారం గాంధీ దేవాలయంలో జరిగిన మహాత్ముని 71వ వర్ధంతి కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసారు. ఈ సందర్భంగా వెంకయ్య మాట్లాడుతు గాంధీజీ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషిచేయాలని అన్నారు. మహాత్ముని పేరిట గాంధీ దేవాలయంను నిర్మించడం అభినందనీయమన్నారు. గాంధీ దేవాలయం అధ్యక్షులు, స్వాతంత్ర్య సమరయోధుల వారసుల సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి రాంపిళ్ల జయప్రకాష్ మాట్లాడుతు గాంధీ మహాత్ముని ఆశయాలు, సిద్ధాంతాలు సర్వమానవ సమానత్వానికి ప్రతీకలని అన్నారు. పాలఫ్యాక్టరీ ఎదురుగా వున్న కొండ మీద తన తండ్రి సర్దార్ రాంపిళ్ల సూర్యనారాయణ తదితర సమరయోధులు బాంబులు తయారు చేసి బ్రిటీష్వారిపై పోరాడారని, ఆ ప్రాంతాన్ని ప్రభుత్వం అభివృద్ధిచేయాల్సిన అవసరం వుందని అన్నారు. సమరయోధుల వారసులకు విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు కల్పించడం ద్వారా వారికి తోడ్పాటునందించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తిచేసారు. ఈ కార్యక్రమంలో స్వాతంత్ర్య సమరయోధులు ఉవ్వులూరి మల్లికార్జునశర్మ, యెర్నేని నాగేశ్వరరావు, బొజ్జా వెంకటేశ్వరరావు, సయ్యద్ అప్పలస్వామి కాలేజీ డైరెక్టర్ పి. దేవిడ్రాజు, డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్.త్యాగరాజు, కాలేజీ కమిటీ సభ్యులు తమ్మిన అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

అమరావతిలో శ్రీవారి ఆలయ నిర్మాణం

- సీఎం చేతుల మీదుగా నేడే భూకర్షణం, బీజావాపనం
- 25 ఎకరాల స్థలంలో రూ.150 కోట్ల వ్యయం



(అమరావతి సూర్య ప్రత్యేక ప్రతినిధి) :ముఖ్యమంత్రి చేతుల మీదుగా అమరావతిలో శ్రీవారి ఆలయ నిర్మాణానికి భూకర్షణం చేస్తునట్లు టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్ఆలయ నిర్మాణ స్థలంలో ఏర్పాట్ల పరిశీలన అనంతరం తెలిపారు. ఆంధ్రప్రదేశ్ నూతన రాజధాని అమరావతిలో శ్రీవారి నూతన ఆలయ నిర్మాణార్థం నేడే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేతుల మీదుగా భూకర్షణం, బీజావాపనం శాస్త్రోక్తంగా నిర్వహించనున్నట్లు టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్ వెల్లడించారు. అమరావతిలోని వెంకటపాలెంలో ఆలయ నిర్మాణ ప్రాంతంలో జరుగు తున్న ఏర్పాట్లను బుధవారం తిరుపతి జెఈవో పోల భాస్కర్, సివిఎస్వో గోపీనాథ్ జెట్టి తో కలిసి ఈవో పరిశీ లించారు. ఈ సందర్భంగా ఈఓ ఏ కే సింఘాల్ మీడియాతో మాట్లాడుతూ గురువారం 9.15 నుండి 9.40 గంటల మధ్య మీనలగ్నంలో శాస్త్రోక్తంగా భూకర్షణం జరుగుతుందన్నారు. పది రోజుల పాటు వైదిక కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం ఫిబ్రవరి 10వ తేదీ నుండి ఆలయ నిర్మాణం ప్రారంభమవుతుందన్నారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు సిఆర్డిఏ కేటాయించిన 25 ఎకరాల స్థలంలో 7 ఎకరాల్లో రూ. 150 కోట్ల వ్యయంతో రాతి కట్టడంతో శ్రీవారి ఆలయం నిర్మించనున్నట్లు తెలిపారు. టెండర్లు పూర్తయ్యాయని, రెండు సంవత్సరాల కాలంలో ఆలయ నిర్మాణాన్ని పూర్తి చేస్తామని వెల్లడించారు. మిగిలిన 18 ఎకరాల స్థలంలో మాస్టర్ ప్లాన్ రూపొందించి అభివృద్ధి పనులు చేపడతామన్నారు. ధర్మ ప్రచారంలో భాగంగా పెద్ద పట్టణాలు, వుణ్యక్షేత్రాల్లో ఆలయాల నిర్మాణం చేపడుతున్నామన్నారు. ఇందులో భాగంగా హర్యానా రాష్ట్రం కురుక్షేత్రలో రూ. 34.60 కోట్లతో, తమిళనాడు రాష్ట్రంలోని కన్యాకుమారిలో రూ.22.50 కోట్లతో శ్రీవారి ఆలయాలు నిర్మించమని తెలిపారు. ఒడిశా రాజధాని భువనేశ్వర్లో శ్రీవారి ఆలయ నిర్మాణానికి రూ.7.5 కోట్లు కేటాయించామన్నారు. అదేవిధంగా, విశాఖపట్నంలో రూ.7.90 కోట్లతో, ఏజెన్సీ ప్రాంతాలైన శ్రీకాకుళం జిల్లా సీతంపేట, విజయనగరం జిల్లా పార్వతీపురం, తూర్పుగోదావరి జిల్లా రంపచోడవరం ప్రాంతాల్లో కలిపి రూ.13.50 కోట్లతో శ్రీవారి ఆలయ నిర్మాణ పనులు జరుగుతున్నాయని చెప్పారు. చెన్నైలో రూ.5.75 కోట్లతో శ్రీ పద్మావతి అమ్మ వారి ఆలయ నిర్మాణం జరుగుతోందన్నారు. భూకర్షణం కార్యక్రమం కోసం రాష్ట్రంలోని 13 జిల్లాల నుండి శ్రీవారి సేవకులు, భజన మండళ్ల సభ్యులు, భజన కళాకారులు పాల్గొంటున్నారన్నారు. భూకర్షణం కార్యక్రమాన్ని భక్తులందరూ వీక్షించేలా డిస్ప్లే స్క్రీన్లు ఏర్పాటు చేశామన్నారు. అంతకుముందు టిటిడి తిరుపతి జెఈవో పోల భాస్కర్ మీడియాతో మాట్లాడుతూ భూకర్షణం కార్యక్రమానికి ఏర్పాట్లు పూర్తి చేసినట్టు తెలిపారు. బుధవారం నాడు చతుర్వేద పారాయణం, గోవూజ, శ్రీవారి నూతన ఆలయ ప్రదేశంలో వాస్తుహోమం, యాగశాల కార్యక్రమాలు జరిగాయన్నారు. గురువారం ఉదయం 10.30 నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు శ్రీనివాస కల్యాణం వైభవంగా జరుగనుందని తెలిపారు. రాష్ట్ర అభివద్ధి, లోకకల్యాణం కోసం ఫిబ్రవరి 7 నుండి 10వ తేదీ వరకు అష్టోత్తర శతకుండాత్మక శ్రీనివాస మహాయాగ కార్యక్రమాలు నిర్వహిస్తారని వివరిం చారు. ఈ కార్యక్రమంలో టీటీడీ చీఫ్ ఇంజనీర్ చంద్రశేఖర్ రెడ్డి, ఎస్ఇలు వెంకటేశ్వర్లు, శ్రీ రాములు, డిఎఫ్ఓ ఫణి కుమార్ నాయుడు, ఎస్టేట్ ఆఫీసర్ విజయ సారథి, డిప్యూటీ ఈవో రాజేంద్రుడు తదితరులు పాల్గొన్నారు.

కోడికత్తి కేసు ఫిబ్రవరి 12కు వాయిదా



విజయవాడ, సూర్య బ్యూరో : జగన్ కోడికత్తి కేసుపై విచారణను ఏపీ హైకోర్టు ఫిబ్రవరి 12కు వాయిదా వేసింది. ఎన్ఐఏ విచార ణపై గతంలోనే రాష్ట్రప్రభుత్వం సిట్ ఫైల్ చేసింది. దీనిపై కౌంటర్ దాఖలు చేయాలని కేంద్రానికి హైకోర్టు సూచిం చింది. దీంతో బుధవారం ఎన్ఐఏ కౌంటర్ దాఖలు చేసింది. గడువు కావాలని రాష్ట్ర ప్రభుత్వం కోరడంతో న్యాయస్థానం ఈ మేరకు వాయిదా వేసింది. జగన్పై కోడికత్తి దాడి కేసు ఇవాళ హైకోర్టులో విచారణ జరిగింది. ఏ మెటీరియల్ ఆధారంగా ఎన్ఐఏ విచారణకు అంగీకరించిందో తెలపాలని గతంలో హైకోర్టు ఆదేశించడంతో.. కేంద్రం తరవు న్యాయవాది పూర్తి వివరాలతో కోర్టుకు హాజరయ్యారు. అయితే కౌంటర్ దాఖలు చేసేందుకు సిట్ తరవు లాయర్ వారం రోజుల సమయం కోరారు. దీంతో హైకోర్టు తదుపరి విచారణను ఫిబ్రవరి 12కు వాయిదా వేసింది.



భూలోక స్వర్గం

లాస్ వేగాస్

లాస్ వెగాస్ అంటేనే మొదట మన మనస్సులో మెదిలేది, జూదం, కాసినోలు, లగ్జరీ హోటల్స్, మరియు పార్టీ జీవితం గురించి. నిజానికి లాస్ వెగాస్ నగరం అమెరికాలోని నెవాడా రాష్ట్రంలోని అత్యధిక జనసాంద్రత కలిగిన నగరం. క్లార్క్ కౌంటీ ఆరంభంలో ఉన్న ఈ నగరంలోని అంతర్జాతీయ ప్రమాణాలు కలిగిన వసతిగృహాలు ప్రపంచ ప్రసిద్ధి కలిగి ఉన్నాయి. లాస్ వేగాస్ అద్భుతాలకు నిలయంగా ఉన్న నగరం ఇది. ఈ నగరంలో అనేక ఆకర్షణీయమైనవి విషయాల గురించి మరింత మనం తెలుసుకోవడానికి ఆసక్తి కరంగా ఉంటుంది. వెగాస్ లో ఎల్లప్పుడు ఒక వింత విషయాలు జరుగుతుంటాయి. వెగాస్ లో జరిగే ఆ వింత విషయాలేంటి? ఎలా ఉంటాయని తెలుసుకోవాలనిపిస్తుంది.

అమెరికాలో ఉన్న ఎడారి నగరాల్లో లాస్ వెగాస్ ఒకటి. దీనికి వందేళ్ళ చరిత్రవుంది. 1905లో స్థాపించబడింది. 1911లోఇది అధికార పూర్వంగా గుర్తింప బడింది. తరువాతి కాలంలో క్రమంగా అభివృద్ధి చెంది శతాబ్దం చివరికంతా 20వ శతాబ్దపు అత్యంత జనసాంద్రత కలిగిన అమెరికా నగరాలలో ఒకటిగా పేరుపొందింది. 19వ శతాబ్దానికి చికాగో నగరానికి ఇలాంటి గుర్తింపు వచ్చింది. 2000లో అమెరికాలోని అధిక జనసాంద్రత కలిగిన నగరాలలో ఈ నగరం 28వ స్థానంగా నమోదైంది. ఈ నగర జనసంఖ్య దాదావు 5,58,880. నగరం పరిసర ప్రాంత ప్రజలను కలువు కుంటే జనసంఖ్య 20,00,000 కంటే అధికం. ఇక్కడ నివశించేవారిలో పెక్కు మంది నేరపూరిత స్వభావం కలిగివుంటారు. పైగా, జూదం, వ్యభిచారం, వినోదాలతో మితిమీరిన స్వేచ్ఛతో ఇక్కడి ప్రజలు ఎంజాయ్ చేస్తుంటారు. దీనికి తోడు, ఇక్కడ లభించే ఆనందం కోసం ప్రపంచం నలుమూలల నుంచి పర్యాట కులు తరలివస్తుంటారు. ఇక్కడ ఎటువంటి వ్యక్తిగత ఆదాయవు పన్ను లేదా కార్పొరేట్ ఆదాయవు పన్నును వసూలు చేయదు. అందుకే ఈ విషయంలో వెగాస్ చాలా ప్రసిద్ధి. లాస్ వేగాస్ లో జూదం 1910లో చట్టసమ్మతం చేశారు, అది అక్కడకు వచ్చే టూరిస్ట్ లకు హాట్ స్పాట్ గా మారింది. జూదం ఆడటంలో క్రేజీ పెరిగింది. అంతే కాదు వెగాస్ తో తయారుచేసే ఆహారం కోసం ప్రతి సంవత్సరం 60,000 పౌండ్ల రొయ్యలను తీసుకుంటారు.

చరిత్రలో

లాస్ వెగాస్ పేరు స్పెయిన్ వ్యాపార సమూహం అంటోనియో ఆర్మిజో పార్టీ నాయకునిచే రూపొందింది. 1800లో టెక్సాస్ నుండి ఉత్తర పడమటి ప్రాంతాల వైపు వెళుతూ మెక్సికో పాలన క్రింద ఉ న్న ఈ ప్రాంతంలో పర్యటించాడు. ఇక్కడ నీటి కోసం బస చేసినప్పుడు ఆర్టేషియన్ వెల్స్ అనబడే ప్రకృతి సహజంగా ఏర్పడిన నీటీ బావుల కారణంగా ఈ ప్రాంతంలో పచ్చగా ఏపుగా పెరిగిన పచ్చిక బయళ్ళను చూసి ఈ ప్రాంతానికి లాస్ వెగాస్‌గా నామకరణం చేసాడు. వెగాస్ అంటే స్పానిష్ భాషలో పచ్చిక బయలు (మెడోస్) అని అర్ధం. తరువాత ఇది లాస్ వెగాస్ మరియు ఈ కొండ ప్రాంతం లాస్ వెగాస్ వెల్లీగానూ పిలువబడుతుంది. లాస్ వెగాస్ 1848లో మెక్సికో నుంచి అమెరికా పాలన లోకి వచ్చింది. ఈ ప్రాంతం అమెరికా పాలనలోకి వచ్చిన తరువాత 1855 లో స్థానిక గిరిజనులు కోట కట్టుకుని అక్కడ నివాసం ఏర్పాటు చేసుకున్నా ఎక్కువకాలం ఉండలేక పోయారు. దీంతో ఓ ఎస్టేట్ యజమానికి ఆ కోటలో స్థిరనివాసం ఏర్పాటు చేసుకుని లాస్‌వేగాస్ రాంచ్ అని పేరు పెట్టుకున్నాడు. 1855 మే 10వ తారీఖున పియుట్ ఇండియన్లను మార్మోనిజమ్కి మార్చే ప్రయత్నంలో ఉన్న విలియమ్ బ్రింగ్‌హర్స్ట్ నాయకత్వంలో పనిచేస్తున్న 30 మిషనరీలకు బ్రిగ్‌హామ్ యంగ్చే ఒప్పగించబడింది. ఆ తరువాత ప్రస్తుత డౌన్‌టౌన్ ప్రాంతంలో ఒక కోటను నిర్మించారు. ఆరంభంలో ఇక్కడ ఎస్టేట్ యజమానులు, కార్మికులు మాత్రమే నివసించే వారు. ఆ కోట మార్మన్ కారిడార్ వెంట ప్రయాణించే ప్రయాణీకులకు మజిలీగా ఉపయోగ పడింది. ఎట్టకేలకు 1857 కంతా మార్మోన్స్ లాస్ వేగాస్‌ను వదిలి వెళ్ళారు. 1905 మే 15 తారీఖు నాటికి లాస్ వెగాస్ రైల్‌రోడ్ టౌన్‌గా అభివృద్ధి చెందింది. లాస్ వెగాస్ 1906 వరకు లింకన్ కౌన్‌టీలో భాగంగా ఉంది. తరువాతి కాలంలో నూతనంగా క్లార్క్ కౌన్‌టీ స్థాపించి అభివృద్ధి చెందిన తరువాత 1906 నుండి క్లార్క్ కౌన్‌టీలో ఒక భాగమైంది. 1910లో ప్రస్తుతం డౌన్‌టౌన్‌లోని బ్రిడ్జర్‌లో ది సెయింట్ జాన్ ఆఫ్ ఆర్క్ కాథలిక్ చర్చ్ స్థాపించబడింది. 1911 మార్చి16వ తారీఖున లాస్ వెగాస్ కార్పొరేషన్‌గా మారింది. 1931 మార్చి 19వ తారీఖున ఇక్కడ జూదక్రీడకు న్యాయసమ్మతమైన అంగీకారాన్ని పొందింది. 1946 డిసెంబరు 16వ తారీఖున అపకీర్తికరమైన ఫ్లెమింగో హోటల్ బగ్సీ సైగల్‌చే లాస్ వెగాస్‌లో స్థాపించబడింది. తరువాతి కాలంలో ఇది లాస్ వెగాస్ స్ట్రిప్‌గా నామాంతరం చెందింది. 1936 అక్టోబరు 9వ తారీఖున లాస్ వెగాస్‌లో హూవర్ డామ్ నిర్మాణం పూర్తి అయింది. 1951 నుండి 1962 వరకు లాస్ వెగాస్ ఎత్తన భూభాగంలో న్యూక్లియర్ ప్రయోగా లు జరిగాయి. 1989 నవంబరు 22వ తారీఖున ది మైరేజ్ పేరుతో కాసినోలన బడే జూదగృహాలతో చేరిన బృహత్తర వసతిగృహ నిర్మాణాలు ప్రారంభోత్సవం చేసుకున్నాయి. ఈ ప్రాంతంలో ఉన్న గనులలో పనులు ప్రారంభం కావ్డానికి ఇది నాంది. ప్రత్యేకంగా బుల్‌ఫ్రాగ్ ప్రాంతం తయారైయ్యే సరుకు దేశంలోని ఇతర ప్రాం తాలకు చేరవేసే మార్గం సుగమమైంది. రైల్ ప్రయాణాల ద్వారా గమ్యం సులువుగా చేరడంతో లాస్ వెగాస్ ప్రాముఖ్యం కొంత తగ్గింది. అయినా 1935లో హూవర్ డామ్ నిర్మాణం పూర్తి చేసుకోడంతో ఇక్కడకు వచ్చే పర్యాటకుల సంఖ్య పెరగింది. 1931 నుండి జూదం (గాంబ్లింగ్) చట్టబద్దం చేయడంతో పర్యాటక రంగం త్వరితగతిన అభివృద్ధి చెందటం ప్రారంభంఅయింది. ఆ తరువాత కాసినోలనబడే వసతి గృహాలు, వినోదాల మరియు విలాసాల కేంద్రాలైన జూదగృహాలకు ఇది అంతర్జాతీయ కేంద్రం కావడం ఈ నగరం పర్యాటక ఆకర్షణ ఇనుమడించింది. దీంతో తర్వాతి కాలంలో ఈ నగరం చీకటి ప్రపంచానికి కేరాఫ్ అడ్రస్‌గా మారింది.

భూగర్భ సొరంగాల నివాసం

కొందరు ప్రజలు భూగర్భ సొరంగాలలో





షెల్టర్ వేసుకొని నివసిస్తున్నారు. అవిచాలా చాలా అందంగా ఫ్లూవియల్ పద్దతిలో డిజైన్ చేయబడ్డాయి. అక్కడ వర్షం మూడు రోజులపాటు వరుసగా ఉంటే, సొరంగంలో ప్రతిదీ శుభ్రంగా కొట్టుకొని పోతుంది. ఇది దేవుడే తమ పాపాలని ప్రక్షాళన చేసారని ఇక్కడి ప్రజలు నమ్ముతారు. ఇది వెగాస్ లో నమ్మశక్యం అయిన వింత విషయాలలో ఒకటి

వినోదం కోసం బుల్డోజర్ రెడ్ :

లాస్ వెగాస్ లో ఒక భారీ పరికర ఆట స్థలం ఉంది . 14ఏళ్ళ వయస్సు నుండి 114 వయస్సు వరకూ ఎవరెనా సరే ఈ కార్యకలాపాలలోపాల్గొని బుల్డోజర్ లేదా కామాటి ఉపయోగించి ధూళి భారీ పెల్స్ అప్ కనీసం 90 నిమిషాల సమయం గడపవచ్చు . మీరు ఎప్పుడైన వెగాస్ కు వెళ్ళినప్పుడు ఇటువంటి వింత ప్రదర్శను ఒక సారి ప్రయత్నించండి. ఇది ఇక్కడ అంత్యంత ఆసక్తికరమైన వింత విషయాల్లో ఒకటి.

ఇక్కడ గడియారాలు లేవు :

గడియారంలోని లేకపోవడం ఖచ్చితంగా మిమ్మల్ని ప్రపంచానికి అవతిలివైపు తీసుకెళ్తుందనిపిస్తుంది. జూదప్రేమికులకు ఇది బాగా నచ్చుతుంది. ఆటలో కూర్చున్నది మొదల అన్ని వసతులు అక్కడే సమకూరుతుండంతో జూదం ఆడేవారు అక్కడ ఎక్కువ సమయం గడుపుతారు . అసలు ఇక్కడ జూదం ఆరంభించే వారికి టైమ్ తెలియకుండా పోతుందంటే అతిశయోక్తికాదు.

అత్యంత ప్రకాశవంతం

ప్రపంచంలో అన్ని ప్రదేశాల్లో కంటే ఇక్కడ చాలా ప్రకాశవంతంగా ఉంటుంది. లాస్ వేగాస్ లో స్పేష్ నుండి చూసినప్పుడు ప్రపంచంలోనే అంత్యంత ప్రకాశవంతమైన కాంతిని కలిగి ఉంటుంది . నగరమంతా కూడా సాధారణంకంటే దీపాలంకరణ అధికమే. ఈ కారణంగా నగరం ప్రపంచంలో ప్రకాశవంతమైన నగరంగా పేరుపొందింది. అంతరిక్షం నుండి చూసినా ఈ నగరం ప్రకాశవంతంగా కనబడుతుందని ప్రతీతి. ఇక్కడ ఆకర్షణీయమైన విద్యుదలం కరణ అనేక ఇతర ఆకర్షణలు ఆనందాన్నిస్తాయి.

పావురాలకు ఆహారం వేయడం నిషేధం

ఈ ప్రాంతంలోకి వచ్చే పర్యాటకలుతో పాటు స్థానికులు సైతం పావురాలకు ఆహారం వేయకూదనే దాణా నిషేధించాలని క్లార్క్ కౌంటీ ఇటీవల ఒక ఆర్డినెన్స్ ప్రవేశపెట్టారు . పావురాలకు వందలాది మంది ఆహారాలు వేస్తున్న క్రమంలో కొంత కాలం క్రితం పర్యాటకుల మీద దాడి చేశాయి. దీంతో కరిడార్ యజమానుల ప్రతిపాదనలతో ముందుకు రావటంతో అంగీకరిస్తూ చట్టాన్ని తీసుకొచ్చారు. .వెగాస్ లో చాలా వింత విషయాల్లో ఇది ఒకటి.

కాసినో సంస్కృతి :

లాస్ వెగాస్ లోకాసినో సందర్శకులకు అత్యంత ఆసక్తికరమెన వింత విషయాల్లో ఇది ఒకటి ప్రేమికులు జూదం ఆడటం. కాసినోలు ప్రత్యేకంగా నాటకం ముడిపడి దాని సందర్శకులు రూపొందించబడ్డాయి . కాసినోలు గడియారాలే కాదు కిటికీలను కూడా కలిగి ఉండదు. అలాగే వీరు మద్యం ఉచితంగా అంధిస్తారు . అందువల్ల ప్రజలు అక్కడ ఎక్కువ సమయం గడుపుతారు.

ప్రపంచంలోనే అతి పెద్ద వివాహ రాజధాని :

లాస్ వేగాస్ ప్రపచంలోనే మ్యారేజ్ లకు రాజధాని అన్న విషయం చెప్పకుండా, లాస్ వేగాస్ వింత విషయాలు జాబితా పూర్తికాదు. అందుకు కారణంగా ఒక వివాహం లెసెన్స్ మరియు అతి తక్కువ ధరతోవివాహోత్సం పొందే సౌలభ్యం కోసం ఇలా పేరువచ్చింది.

ప్రపంచంలో అతిపెద్ద హోటల్స్ :

మీరు ప్రపంచంలో అతిపెద్ద హోటల్స్ కలిగినటువంటి ప్రదేశంల లాస్ వెగాస్ . ప్రపంచంలోని 25 అతి పెద్ద హోటల్లు 18 అతి పెద్ద హోటల్స్ లాస్ వెగాస్ లోనే ఉన్నాయి . అదే విధంగా 5పెద్ద హోటల్స్ అమెరికాలో ఉన్నాయి . కాసినో లుక్సార్‌లో చాలా ప్రసిద్ది చెందిన హోటల్స్ లో ఇది ఒకటి. ఈ లక్సరీ హోటల్లో 30 కథలతో తయారుచేసిన పిరమిడ్ ఆసక్తికరమైన నిర్మాణం కలిగి ఉంది. లాస్ వేగాలస్ ఆకర్షించే వింత విషయాల్లో ఇది ఒకటి .

ఆసియన్ కూడలిగా

లాస్ వెగాస్‌లో ప్రస్తుతం పర్యాటకుల సంఖ్యలోనూ నగరంలో స్థిరపడుతున్న ప్రజల సంఖ్యలోనూ విప్లవాత్మక అభివృద్ధి జరుగుతూ ఉంది. నగరాభివృద్ధి క్రమంగా నగర అంచులను దాటి ప్రభుత్వ భూములవరకు సాగింది. స్థలాల రేటు పెరగడంతో జనసాంద్రత అభివృద్ధి చెందింది. స్ప్రింగ్ మౌంటెన్ రోడ్లో 1990 ఆరంభంలో చైనా టౌన్ నిర్మాణం జరిగింది. ఆరంభంలో చైనా టౌనన్‌లో పెద్దదైన దుకాణాల సమూహం ఉండేది ప్రస్తుతం అనేక వ్యాపారలతో ఆసియన్ కూడలిగా మారింది. జూదమాడే వారే కాక దేశవిదేశాల నుండి అనేకమంది దీనిని సందర్శిస్తుంటారు. వ్యభిచారం, జూదం, ఇతర వినోద కార్యక్రమాలు ఇక్కడ నిత్యకృత్యం. ప్రపంచం నలుమూలల నుంచి కోట్లాదిమంది పర్యాటకులు ఇక్కడకు వస్తుంటారు. లక్షల కోట్ల డాలర్లను నీళ్లలా కుమ్మరిస్తారు. డ్రగ్స్, దొంగ వ్యాపారాల్లో సంపాదించిన మొత్తాన్ని ఇక్కడి కేసినోలలో పెడుతూ ఆనందాన్ని వెతుక్కుంటారు. ఇక్కడి ప్రధాని ఉపాధి కేసినోలే. 2008లో ప్రపంచం మొత్తం ఆర్థిక మాంద్యంతో అల్లాడిపోయినా, లాస్‌వేగాస్‌పై మాత్రం ఆ ప్రభావం పడలేదంటే పరిస్థిని అర్థం చేసుకోవచ్చు. అయితే ఇక్కడి ఆకర్షణలు చిత్ర రంగాన్ని మరియు దూరదర్శన రంగాన్ని కూడా తనవైపు తిప్పుకోవటమే దీని విశేషం.

ప్ర్యాణం ఉచితం

సిటీ రైడ్ బస్ సర్వీసు 0.5 డాలర్ల రుసుముతో రెండు మార్గాలలో డౌన్‌టౌన్ ప్రాంతాలలో ప్ర్యాణ్సేవలందిస్తుంది. అయితే వయసు మ్ళిన వృాఎద్దుల్కు అశక్తత గ్లిగిన వారిన్ దృాఎష్టిలోకి తీసుకుని ఉచితంగా కూడా సేవలందించాల్ని నిర్ణ్యించింది.

మీరు ఎటువంటి విచారం లేకుండా డబ్బు ఖర్చుచేయాలనుకుంటే, లాస్ వేగాస్ మీ మనస్సును దోచేస్తుంది. లాస్ వేగాస్‌లో మిమ్మల్ని మరింత ఆశ్చర్యానికి గురిచేసే మరికొన్ని వింత విషయాలు చూడొచ్చు.

–సత్యగోపాల్, హైదరాబాద్



మామా అల్లుళ్ల మధ్యలో రానాకేం పని?

వెంకీ మామను తమన్నా తన్నుకుపోయే అవకాశముందా?







వెంకటేష్-నాగచైతన్య కాంబినేషన్‌లో బాబీ దర్శకత్వంలో త్వరలో సెట్స్‌కి వెళ్లనున్న వెంకీ మామ సినిమాలో రానా ఓ ప్రత్యేక అతిథి పాత్రలో అలరించనున్నారని తెలుస్తోంది. నాగచైతన్య సరసన ఇప్పటికే రకుల్‌ప్రీత్‌సింగ్‌ను ఎంపిక చేయగా.. వెంకీకి జంటగా నటించే హీరోయిన్‌ను ఫైనలైజ్ చేయాల్సి ఉంది. శ్రియ పేరు ఇప్పటికే పరిశీలనలో ఉండగా.. తాజాగా తమన్నా పేరు కూడా చేరింది. ఎఫ్-2లో వెంకీ-తమన్నా జంటను జనం ఆదరిస్తున్నందున.. వెంకీ మామలోనూ తమన్నాను ఎంపిక చేసే అవకాశముందని తెలుస్తోంది!!



స్టయిలిష్ స్టార్ సరసన సాయిపల్లవి?



త్రివిక్రమ్ దర్శకత్వంలో తను నటించే తదుపరి చిత్రం కోసం సరికొత్త లుక్ సిద్ధం చేసుకున్నారు స్టయిలిష్ స్టార్ అల్లు అర్జున్. అతి త్వరలోనే ఈ చిత్రం సెట్స్‌కు వెళ్లనుంది. కాగా, ఈ చిత్రంలో అల్లు అర్జున్‌కి జోడీగా నటించే హీరోయిన్ కోసం చేస్తున్న అన్వేషణ దాదాపుగా ఓ కొలిక్కి వచ్చిందని తెలుస్తోంది. కైరా అద్వానీ, రష్మిక, సాయిపల్లవిల పేర్లు పరిశీలనలో ఉండడం తెలిసిందే. ఈ ముగ్గురులో సాయిపల్లవికి స్టయిలిష్ స్టార్ సరసన నటించే అవకాశం దక్కే అవకాశం ఉందని తెలుస్తోంది.

ఇది కథ కాదు ఫేమ్ వేణు ఊడుగుల దర్శకత్వంలో రానా-సాయిపల్లవి జంటగా తెరకెక్కాల్సిన సినిమా సెట్స్‌కు వెళ్లడంలో ఆలశ్యం అయ్యే అవకాశం ఉంది. రానా ఆమధ్య కాస్తంత అస్వస్థతకు లోనవ్వడంతో ఈ ఆలశ్యం అనివార్యమైంది. ఈ నేపథ్యంలో సాయిపల్లవి డేట్స్ అందుబాటులో ఉండడంతో.. త్రివిక్రమ్-బన్నీ కాంబినేషన్‌లో రూపొందే చిత్రంలో సాయిపల్లవి నటించే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని తెలుస్తోంది!!

అంకితం.. మీకే అంకితం



ఈశ్వర్‌ని కథానాయకుడిగా పరిచయం చేస్తూ, శ్రీ చక్ర క్రియేషన్స్ పతాకంపై దొమ్మరాజు హేమలత, దొమ్మరాజు ఉదయ్‌కుమార్ నిర్మించిన సినిమా '4 లెటర్స్'. కుర్రాళ్ళకి అర్థమవుతుందిలే... అనేది ఉపశీర్షిక. అంకిత, టువ హీరోయిన్లుగా నటించారు. ఆర్. రఘురాజ్ దర్శకత్వం వహించారు. భీమ్స్ సిసిరోలియో సంగీతం అందించారు. ఈ సినిమా ఆడియో ఫంక్షన్ బుధవారం హైదరాబాద్‌లో జరిగింది.

నిర్మాత 'జెమిని' కిరణ్ ఓం శ్రీ చక్ర క్రియేషన్స్ సంస్థ లోగోను విడుదల చేశారు. దర్శకులు ఎస్వీ కృష్ణారెడ్డి సినిమా న్యూ ట్రైలర్ విడుదల చేశారు. నిర్మాత అచ్చిరెడ్డి, ఎస్వీ కృష్ణారెడ్డి ఆడియో బిగ్ సీడీ విడుదల చేశారు.

దర్శకుడు ఆర్ రఘురాజ్ మాట్లాడుతూ.. సినిమా షూటింగ్ 75 రోజుల్లో పూర్తి చేశాం. దీనికి మా టీమ్ కారణం. మంచి మెసేజ్‌తో తీసిన సినిమా ఇది. ఒకరోజు ఎయిర్‌పోర్ట్ నుంచి వస్తుంటే... 'సైన్స్ ఈజ్ అబౌట్ థింకింగ్. ఇంజనీరింగ్ అబౌట్ డూయింగ్. బట్, ఆల్ ఇంజనీయర్స్ ఆర్ డయింగ్' అని ఒక బోర్డ్ చూశా. మా డ్రైవర్‌ని అడిగితే... అతనూ బీటెక్ స్టూడెంట్ అని తెలిసింది. అప్పుడు వచ్చిన ఆలోచనతో ఈ సినిమా తీశా. ఇంజనీరింగ్ స్టూడెంట్స్‌కి ఈ సినిమా అంకితం ఇస్తున్నాం. సినిమా సెకండాఫ్‌లో డిఫరెంట్ పాయింట్ టచ్ చేశాం. 'లవ్ ఎట్ సెవన్ లుక్' కాన్సెప్ట్‌తో చేశా. నిర్మాతలు చాలా సపోర్ట్ చేశారు. ప్రేక్షకులకు సినిమా నచ్చుతుందని ఆశిస్తున్నా.. అన్నారు.

నిర్మాత ఉదయ్‌కుమార్ మాట్లాడుతూ.. అమెరికాలోని న్యూయార్క్ సిటీలో సెటిలైన తెలుగు ఫ్యామిలీ మాది. 21 ఏళ్ళుగా అక్కడే ఉంటున్నా. అక్కడ జరిగే ప్రతి కార్యక్రమంలో మేము పాల్గొంటాము. మా ఇంట్లో తెలుగు వాతావరణం కనిపిస్తుంది. మా అమ్మాయి భరతనాట్య కళాకారిణి. మా అబ్బాయిని డాక్టర్ చేయాలనుకున్నాం. తను యాక్టర్ అవుతానని చెప్పడంతో సత్యానంద్‌గారి దగ్గరకి పంపాను. సినిమాలపై ప్రేమతో '4 లెటర్స్' తీశాం. ఇంజనీరింగ్ నేపథ్యంలో తీసిన ఈ సినిమాను ఫిబ్రవరి 8న విడుదల చేయాలనుకుంటున్నాం. ట్రైలర్స్, సాంగ్స్ చూసి అందరూ మా అబ్బాయి బాగా చేశాడని అంటుంటే సంతోషంగా ఉంది. ఈ సంస్థలో మరిన్ని సినిమాలు, కొత్తవారితో సినిమాలు తీయాలనుకుంటున్నా.. అన్నారు.

హీరో ఈశ్వర్ మాట్లాడుతూ.. సినిమాలు అంటే ఎప్పటినుంచో ఇష్టం. ఇండియా వచ్చినప్పుడు కాస్త నెర్వస్‌గా ఉండేది. దర్శకుడు రఘురాజ్‌గారితో మాట్లాడితే షూటింగ్ స్టార్ట్ అయ్యే రెండు నెలల ముందు వర్క్‌షాప్స్ చేద్దామన్నారు. మా దర్శకుడు నాకు బాడీ లాగ్వేంజ్, వర్క్ డిసిప్లేన్ అన్నీ నేర్పించారు. నేను సత్యానంద్‌గారి నటనలో శిక్షణ తీసుకున్నా. ఫ్యామిలీలో అందరికీ ఇంట్రెస్ట్ ఉండటంతో, ఈ ఫీల్డ్‌లోకి ఎంటర్ కావాలని ఈ సినిమా నిర్మించడానికి అమ్మానాన్న అంగీకరించారు.. అన్నారు!!

సకల సన్నాహాలతో కళావల్లభుడు



బీరం సుదాకరెడ్డి సమర్పణలో సింహా ఫిలిమ్స్, మరియు దీపాల ఆర్ట్స్ సంయుక్తంగా నిర్మించిన చిత్రం 'సకల కళా వల్లభుడు'. తనిష్క్ రెడ్డి, మేఘ్లా ముక్తా హీరోహీరోయిన్స్‌గా నటిస్తున్న ఈ చిత్రానికి శివగణేష్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రం ఫిబ్రవరి 1న విడుదల కానున్న సందర్భంగా మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు.

చిత్ర నిర్మాతలు అనిల్, శ్రీకాంత్ మాట్లాడుతూ.. యాక్షన్, కామెడీలతో పాటు ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా ఫిబ్రవరి 1న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ చిత్రానికి హీరో పెర్ఫార్మన్స్, కథ, కథనాలు హైలెట్‌గా నిలవనున్నాయు. సినిమాలో నటించిన ఏ ఒక్కరూ కొత్త వారిలా అనిపించరు. అంత అద్భుతంగా పెర్ఫామెన్స్ ఇచ్చారు. హీరో తనిష్క్ రెడ్డి టైటిల్‌కు తగ్గట్టు బెస్ట్ పెర్ఫామెన్స్‌ను ఇచ్చారు. అతనితో మరిన్ని సినిమాలు చేయలనుకుంటున్నాము.. అన్నారు.

చిత్ర దర్శకుడు శివ గణేష్ మాట్లాడుతూ.. సినిమా చాలా బాగొచ్చింది. సినిమా చేసాక కంటే చూసుకున్న తరువాత చాలా సంతృప్తితో ఉన్నాను. నిర్మాతల సపోర్ట్ లేకపోతే ఇంతబాగా చిత్రం వచ్చేది కాదు. 2019లో తప్పకుండా హిట్ సినిమా అవుతుందని అన్నారు.

హీరో తనిష్క్ రెడ్డి మాట్లాడుతూ... సినిమా కథలో కంటెంట్ ఉంటే ఆదరించి సపోర్ట్ చేసే సినిమా పెద్దలు చాలా మందే ఉన్నారు. అలా మా సినిమాకు సపోర్ట్ చేయడానికి వచ్చిన వ్యక్తే.. బీరం సుధాకర్ రెడ్డి గారు. ఆయనకు మా నిర్మాతలు అనిల్, శ్రీకాంత్‌లు తోడై ఖర్చుకు వెనకాడకుండా రిచ్‌గా తెరకెక్కించారు. డైరెక్టర్ శివతో పాటు మిగతా వారు కూడా వారి వారి డ్రీమ్ ను ఫుల్ ఫిల్ చేసుకోవడానికి కష్టపడ్డారు. వంద థియేటర్లలో సినిమా విడుదల కానుంది. చూసి ఆదరిస్తారని ఆశిస్తున్నా.. అన్నారు.

నటుడు రాజేంద్ర కుమార్, మ్యూజిక్ డైరెక్టర్ అజయ్ పట్నాయక్, నటి అలెక్సా, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు!!

కథనంతో అనసూయకు హ్యాట్రిక్



ది మంత్ర ఎంటర్‌టైన్మెంట్స్, ది గాయత్రి ఫిల్మ్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న చిత్రం కథనం. బి.నరేంద్రరెడ్డి, శర్మచుక్కా ఈ చిత్రానికి నిర్మాతలు. రాజేష్ నాదెండ్ల దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రంలో అనసూయ భరద్వాజ్ మెయిన్ లీడ్‌గా నటిస్తున్నారు. ఈ చిత్రం రెండు సాంగ్స్ మినహా టాకీ పార్ట్ మొత్తం పూర్తిచేసుకుని సమ్మర్‌లో విడుదలకు సిద్ధంగా ఉంది. ఈ సందర్భంగా పాత్రికేయుల సమావేశంలో...

అనసూయ మాట్లాడుతూ... కథనం అంటే కథని నడిపే విధానం. నేను క్షణంలో కనిపించిన పాత్రలో ఉన్నట్లు ఉందని అందరూ అనుకుంటున్నారు. కాని కాదు.. నాది ఈ చిత్రంలో ఎడి క్యారెక్టర్. ఒక అసోసియేట్ డైరెక్టర్ పాత్ర. నరేంద్రగారు, శర్మగారు కలిసి ఈ సినిమాని నిర్మిస్తున్నారు. శర్మగారు మంగళ చిత్రం చేశారు. అలాగే నరేంద్రగారు చాలా పెద్ద డిస్ట్రిబ్యూటర్. నన్ను మెయిన్ లీడ్‌గా చూపిస్తున్నారు. చాలా మంచి కాస్ట్ అండ్ క్రూతో ఈ చిత్రం వస్తోంది. పృధ్వీగారు కూడా చాలా బాగా చేశారు. సమ్మర్‌లో రిలీజ్‌కి ప్లాన్ చేస్తున్నారు.. అన్నారు.

నరేంద్ర రెడ్డి మాట్లాడుతూ... చిరంజీవిగారి అభిమానిని నేను. డిస్ట్రిబ్యూటర్‌గా అన్నగారి సినిమాతో స్టార్ట్ అయ్యాను. పార్ట్ టైం ప్రొడ్యూసర్‌గా మంగళ చిత్రం చేశాను. ఈ రోజు ఫుల్ టైం ప్రొడ్యూసర్‌గా ఈ చిత్రంతో వచ్చాను. కథ నచ్చి ఈ సినిమాని ప్రొడ్యూస్ చెయ్యాలనే ఆలోచనతో రావడం జరిగింది. అనసూయగారు ఫుల్ లెంగ్త్ రోల్ చేశారు. ఈ సినిమా డబుల్ బ్లాక్ బస్టర్ అవుతుందని నాకు నమ్మకం ఉంది.. అన్నారు.

రాజేష్ నాదెండ్ల మాట్లాడుతూ... ఇది నా మొదటి చిత్రం. క్షణం, రంగస్థలం, కథనంతో హ్యాట్రిక్ కొట్టబోతుంది అనసూయ. ధనరాజ్‌గారు ఈ సినిమాకి చాలా చాలా హెల్ప్ చెయ్యడం.. ఈ సినిమా ఇంత వరకు వచ్చిందంటే ధనరాజ్‌గారి దయవల్లే, ఇది నేను చాలా హార్ట్‌ఫుల్‌గా చెవుతున్నాను.. అన్నారు!!

అప్పుడే అన్నీ అమర్చేసుకుంటోంది



ఈ కాలం హీరోయిన్లు చాలా తెలివైనవాళ్లు. సరైన ప్లానింగ్ లేక, కొందరు మాజీ హీరోయిన్లు పడిన కష్టాలను వాళ్ల ద్వారా వీళ్ల ద్వారా తెలుసుకుని ఉండడం వల్లో ఏమో.. ఆస్తులు సమకూర్చుకునే విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ముఖ్యంగా యువ కథానాయకి ఆలియా భట్ ఈ విషయంలో మిగతా వారందరి కంటే మరో మూడాకులు ఎక్కువే చదివినట్లుంది. ఇరవై కోట్లో ఇప్పటికే రెండు అపార్ట్‌మెంట్లు కొనుగోలు చేసి ఉన్న ఆలియా.. తాజాగా 13 కోట్లతో మరో ఖరీదైన అపార్ట్‌మెంట్ తీసుకుందని సమాచారం. చూస్తుంటే.. తనను చేసుకోబోయే రణబీర్‌కి కనీసం అయిదారు అపార్ట్‌మెంట్లయినా కానుకగా ఇచ్చేట్టుంది!!

అక్కడొకడు ఎందుకుంటాడు?



శివ కంఠంనేని టైటిల్ పాత్రలో రూపొందిన చిత్రం అక్కడొకడుంటాడు. రామ్ కార్తీక్, శివ హరీష్ హీరోలుగా అలేఖ్య, రసజ్ఞ దీపిక హీరోయిన్స్‌గా శ్రీపాద విశ్వక్ దర్శకత్వంలో లైట్ హౌస్ సినీ మ్యాజిక్ పతాకంపై కె.శివ శంకరరావు, రావుల వెంకటేశ్వరరావు ఈ చిత్రాన్ని నిర్మించారు. అల్లరి రవిబాబు, వినోద్ కుమార్ ఇంద్రజ ముఖ్యపాత్రలు పోషించారు. ఈ చిత్రం ప్రీ రిలీజ్ వేడుక హైదరాబాద్‌లో జరిగింది. ఈ కార్యక్రమానికి నటుడు, దర్శకుడు వల్లభనేని జనార్దన్, ప్రముఖ నిర్మాత సి. కళ్యాణ్ ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. అక్కడొకడుంటాడు ఆడియో సీడీలను జనార్దన్ ఆవిష్కరించి తొలి సీడీని సి.కళ్యాణ్‌కి అందించారు.

సి.కళ్యాణ్ మాట్లాడుతూ.. ప్రతివారం పది చిన్న సినిమాలు, ఒక పెద్ద సినిమా విడుదల అవుతుంటాయి. అయితే పది చిన్న సినిమాలలో ఒకటిగా కాకుండా ఓ ప్రత్యేకమైన సినిమాగా ఇది ప్రేక్షకులను అలరింపజేస్తుంది అని నమ్మకముంది. మందుబాబులు అర్ధరాత్రి కార్లు నడుపుతూ చేసే ఆగడాలవల్ల జరిగే అనర్థాలను ఈ చిత్రంలో చూపించారు. అలా సందేశాత్మకమైన అంశాన్ని మిళితం చేస్తూ.. సినిమా చూస్తున్నంత సేపు తర్వాత ఏం జరుగుతుందన్న థ్రిల్‌ను ప్రేక్షకులకు కలిగించే చిత్రమిది. తల్లితండ్రులు పిల్లలను థియేటర్స్‌కు తీసుకెళ్లి ఈ సినిమాను చూపించేవిధంగా ఈ చిత్రం ఉంటుంది..అన్నారు.

వల్లభనేని జనార్దన్ మాట్లాడుతూ.. ఈ చిత్ర నిర్మాతలతో నాకు ముప్పై ఏళ్ళ అనుభందం వుంది. మంచి అభిరుచితో వారు ఈ చిత్రాన్ని విభిన్నంగా నిర్మించడం అభినందనీయం. సినిమా మంచి హిట్ కావాలి.. అన్నారు.

టైటిల్ పాత్రదారి శివ కంఠంనేని మాట్లాడుతూ.. అక్కడొకడుంటాడు.. ఎందుకుంటాడు? అనేది తెలియాలంటే సినిమా చూడాల్సిందే.. అన్నారు.

చిత్ర దర్శకుడు శ్రీ పాద విశ్వక్ మాట్లాడుతూ.. కాన్సెప్ట్ బేస్డ్ చిత్రమిది. సస్పెన్స్ థ్రిల్లర్‌తో ఈ ఇంట్రెస్ట్‌ని కలిగించే విధంగా ఉంటుంది.. అన్నారు.

చిత్ర నిర్మాతలలో ఒకరైన రావుల వెంకటేశ్వర రావు మాట్లాడుతూ.. పైరసీ జోలికి పోకుండా థియేటర్‌లో సినిమా చూస్తేనే థ్రిల్లింగ్‌గా ఉంటుంది. సాంకేతికంగా మా చిత్రాన్ని గొప్పగా నిర్మించాం.. అన్నారు!!

సీఎం సభ : పిల్లాడి చేత స్వెటర్ విప్పించారు

గువాహటి : నల్ల చొక్కాలు ధరించి ఆందోళనకారులు నిరసన చేపట్టడం చూస్తూనే ఉంటాం. అయితే, అసోం ముఖ్యమంత్రి సర్బానంద సొనోవాల్ హాజరవుతున్న ఓ సమావేశానికి నల్ల చొక్కాలు వేసుకురావద్దని పోలీసులు ఆంక్షలు విధించారు. కానీ, ఓ మూడు సంవత్సరాల చిన్నారి ఆ రంగు స్వెటర్ ధరించి సభకు హాజరయ్యాడు. ఈ విషయాన్ని గమనించిన పోలీసులు ఆ స్వెటర్ విప్పేయాలని అతడి తల్లిని ఆదేశించారు. దీంతో ఆమె తన కుమారుడి స్వెటర్‌ను విప్పేసింది. ఇందుకు సంబంధించిన ఓ వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది. ఈ ఘటన బిశ్వనాథ్ జిల్లాలో చోటు చేసుకుంది. స్థానిక టీవీ చానళ్లలోనూ ఈ వీడియో ప్రసారమైంది. ముఖ్యమంత్రి ముందు నిరసన తెలుపుతాడని ఇలా చిన్న పిల్లాడి స్వెటర్‌ను బలవంతంగా విప్పేస్తారా అని నెటిజన్లు ఎద్దేవా చేస్తున్నారు. తన స్వెటర్ విప్పేయడంతో ఆ చిన్నారి భయపడి పోయి బిగ్గరగా ఏడ్చేశాడు. 'నా మూడేళ్ల చిన్నారి నల్ల రంగు స్వెటర్ వేసుకున్నాడు. దీంతో నా కుమారుడిని ఆ సమావేశానికి హాజరు కానివ్వబోమని భద్రతా సిబ్బంది అన్నారు. ఆ స్వెటర్‌ను విప్పేయాలని ఆదేశించారు' అని ఆ చిన్నారి తల్లి మీడియాకు తెలిపింది. ఆ చిన్నారికి చలి వేయకుండా అతడి తల్లి ఆ స్వెటర్‌ను వేసింది. కానీ, పోలీసులు దాన్ని విప్పేయాల్సిందేనని చెప్పారు. నల్లా చొక్కాలు నిరసనలు తెలపడానికి చిహ్నమని వారు భావిస్తున్నారు అని ఓ స్థానిక వ్యక్తి తెలిపాడు. కేంద్ర ప్రభుత్వం తీసుకువస్తున్న పౌరసత్వ సవరణ బిల్లుపై అసోంలో పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తున్నారు. దీంతో సొనోవాల్ సమావేశాలకు నిరసనల సెగ తగిలే అవకాశం ఉండడంతో పోలీసులు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ముఖ్యమంత్రి హాజరవుతున్న సభలకు నల్ల చొక్కాలు వేసుకొస్తే వాటిని విప్పేయాల్సిందేనని, లేదంటే సభకు వెళ్లేందుకు వారికి అనుమతి ఇవ్వబోమని పోలీసులు ప్రజలకు చెబుతున్నారు. చిన్నారి స్వెటర్‌ను విప్పేసిన వీడియో వైరల్ కావడంతో ముఖ్యమంత్రి సొనోవాల్ దీనిపై దర్యాప్తు జరపాలని డీజీపీని ఆదేశించారు.

చిల్లర రాజకీయాల కోసం పలకరించారా?

- రాహుల్‌పై మండి పడ్డ పారికర్
- రాజకీయ ప్రయోజనలే ముఖ్యమా?
- తప్పడు ప్రకటనలు మానుకోవాలని హితవు
- కాంగ్రెస్ అధ్యక్షుడివి అన్నీ అబద్ధాలేనన్న ఓఎస్‌డి
- కొత్త ఒప్పందాలతో నాకేం సంబంధమన్న పారికర్



పణజీ : కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్ గాంధీపై గోవా ముఖ్యమంత్రి, బీజేపీ సీనియర్ నేత మనోహర్ పారికర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తన ఆరోగ్యం గురించి వాకబు చేసే సాకుతో వచ్చి, దానిని చిల్లర రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకుంటారా అని నిలదీశారు. గాంధీ అబద్ధాలు చెబుతున్నారని ఆరోపించారు. తనతో రాహుల్ మాట్లాడినప్పుడు రఫేల్ యుద్ధ విమానాల ఒప్పందం ప్రస్తావన రాలేదని స్పష్టం చేశారు. చాలా కాలం నుంచి పాంక్రియాటిస్ సంబంధిత వ్యాధితో బాధ పడుతున్న మనోహర్ పారికర్‌ను రాహుల్ గాంధీ మంగళవారం సందర్శించిన సంగతి తెలిసిందే.

కొచ్చిలో జరిగిన కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో రాహుల్ మాట్లాడుతూ, తాను గోవా ముఖ్యమంత్రి పారికర్‌తో రఫేల్ యుద్ధ విమానాల ఒప్పందం గురించి మాట్లాడినట్లు తెలిపారు. తనకు ఈ ఒప్పందంలో ప్రమేయం లేదని పారికర్ స్పష్టంగా చెప్పారన్నారు. రిలయెన్స్ గ్రూప్ చైర్మన్ అనిల్ అంబానీకి లబ్ధి చేకూర్చడం కోసం ప్రధాని నరేంద్ర మోదీ పని చేశారని రాహుల్ ఆరోపించారు. దీనిపై పారికర్ స్పందిస్తూ బుధవారం ఓ లేఖ రాశారు. తాను రాహుల్ గాంధీతో ఆరోగ్యకరమైన రాజకీయ స్ఫూర్తితో మాట్లాడినట్లు తెలిపారు. 'మీరు నా కార్యాలయానికి రావడంపై మీడియా కథనాలను చదివిన తరువాత నాకు బాధ కలిగింది. మీరు ఈ సందర్శనను చిల్లర రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించుకోవడం నన్ను బాధించింది. మీరు నాతో గడిపిన 5 నిమిషాల్లో మీరు నాతో రఫేల్ గురించి ఏమీ మాట్లాడలేదు, దానికి సంబంధించిన దేని గురించి కూడా చర్చించలేదు. రఫేల్ గురించి ఏమీ ప్రస్తావించలేదు' అని పారికర్ పేర్కొన్నారు.

'మర్యాదపూర్వకంగా కలవడం, ఆ తరువాత చిల్లర రాజకీయాల కోసం తప్పుడు స్టేట్‌మెంట్లు ఇవ్వడానికి పాతాళానికి దిగజారడం, ఇదంతా చూసిన తరువాత నా మనసులో మీ సందర్శన వెనుక నిజాయతీ, ఉద్దేశాలపై ప్రశ్నలు ఉదయిస్తున్నాయి' అని పారికర్ పేర్కొన్నారు.

ఇటువంటి చాణక్యాలను ప్రాణాపాయకరమైన వ్యాధితో పోరాడుతున్న వ్యక్తి విషయంలో ఉపయోగించకూడదని హితవు పలికారు. రఫేల్ ఒప్పందంపై తాను గతంలో చెప్పిన విషయాలనే మళ్లీ ప్రస్తుత పరిణామాల నేపథ్యంలో చెప్పాలను కుంటున్నానని పారికర్ చెప్పారు.

దేశ భద్రతకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తూ, అన్ని నిర్దేశిత విధానాలను అనుసరిస్తూ యుద్ధ విమానాలను కొంటున్నామని తెలిపారు.

రాహుల్ పచ్చి అబద్ధాలకోరు:

కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్ గాంధీకి అబద్ధాలు చెప్పడమే పరిపాటిగా మారిందని గోవా ముఖ్యమంత్రి మనోహర్ పారికర్ ఓఎస్‌డీ (ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ) ప్రసన్న కార్తీక్ అన్నారు. రాఫెల్ ఫైటర్ డీల్ ఖరారులో తనకు ఎలాంటి ప్రమేయమూ లేదని పారికర్ తనతో చెప్పినట్టు రాహుల్ చేసిన వ్యాఖ్యలపై కార్తీక్ స్పందించారు. ఆయన సందర్భ శుద్ధి లేని వ్యాఖ్యలు చేస్తున్నారని అన్నారు. రాహుల్ గాంధీ మంగళవారం మనోహర్ పారికర్‌ను కలుసుకున్నారు. ఆయన త్వరగా కోలుకోవాలని అభిలషించారు. వ్యక్తిగత హోదాలోనే పారికన్‌ను కలుసున్నట్టు ఆ తరువాత ఓ ట్వీట్‌లో పేర్కొన్నారు. అయితే, ఆ తరువాత కేరళలో జరిగిన పార్టీ కార్యకర్తల సమావేశంలో రాహుల్ మాట్లాడుతూ, రాఫెల్ కొత్త ఒప్పందంతో తనకు ఎలాంటి సంబంధమూ లేదని తనతో పారికర్ చెప్పారని, అనిల్ అంబానీకి లబ్ధి చేకూర్చేందుకు ప్రధాని నరేంద్ర మోడీ కొత్త ఒప్పందం చేశారని రాహుల్ అన్నారు.

రాహుల్ వ్యాఖ్యలను ఓఎస్‌డీ కార్తీక్ ఖండిస్తూ, సీఎం త్వరగా కోలుకోవాలని తాను, తన తల్లి కోరుకుంటున్నట్టు విషయాన్ని పారికర్‌కు తెలియజేసేందుకు వచ్చినట్టు రాహుల్ తమకు చెప్పారని, దాంతో ఆయనతో గౌరవప్రదంగా సమావేశమయ్యేందుకు పారికర్ అంగీకరించారని చెప్పారు. 'కేన్సర్‌తో పొరాటం చేస్తూ కూడా ప్రజల కోసం రాజీ లేకుండా పనిచేస్తున్న పారికర్‌పై సందర్భ శుద్ధి లేని వ్యాఖ్యలు చేయడం సిగ్గు చేటు' అని కార్తీక్ ఓ ట్వీట్‌లో రాహుల్‌ను తప్పు పట్టారు.

రాఫెల్ కొత్త ఒప్పందంతో సంబంధం లేదన్న పారికర్

గోవా ముఖ్యమంత్రి, కేంద్ర మాజీ రక్షణ మంత్రి మనోహర్ పారికర్‌ను కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ మంగళవారం కలిసిన సంగతి తెలిసిందే. భేటీ అనంతరం రాహుల్ మాట్లాడుతూ, ఇది కేవలం వ్యక్తిగత పర్యటన అని చెప్పారు. ఈ మాట చెప్పి గంటలు కూడా గడవక ముందే రాఫెల్ డీల్‌పై రాహుల్ మరోసారి విమర్శలు గుప్పించారు.

రాఫెల్ కొత్త డీల్‌తో తనకు సంబంధం లేదని పారికర్ తనతో చెప్పారని అన్నారు.

ప్రియాంక ఓ శూర్పణఖ

బీజేపీ నేత సురేంద్ర సింగ్ వివాదాస్పద వ్యాఖ్యలు



లక్నో : ఎస్సీ, ఎస్టీ చట్టం వివాదం కారణంగానే రాజస్థాన్, మధ్య ప్రదేశ్ ఎన్ని కల్లో భారతీయ జనతా పార్టీని కాంగ్రెస్ ఓడించగలిగిందని ఉత్తర ప్రదేశ్ బీజేపీ ఎమ్మెల్యే సురేంద్ర సింగ్ చెప్పారు. కాంగ్రెస్‌కు ఓ రాజకీయ విధానం అంటూ ఏదీ లేదని, రానున్న ఏ ఎన్నికల్లోనూ ఆ పార్టీ గెలవబో దని అన్నారు. మునిగిపోయే నావ వంటిది కాంగ్రెస్ పార్టీ అని చెప్పారు. కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ రావణాసురుడు వంటి వారని, ఆయన సోదరి ప్రియాంక గాంధీ శూర్ప ణఖ వంటి వారని సురేంద్ర సింగ్ విమర్శించారు. రాముడిపై యుద్ధం చేసే ముందు ఆయనను ఎదుర్కొనేందుకు రావణుడు తొలుత ఆయన సోదరి శూర్ప ణఖను పంపాడని, ఇప్పుడు రాహుల్ కూడా మోడీని ఎదుర్కొరేందుకు శూర్పణ ఖ వంటి ప్రియాంకను బరిలో నిలిపారని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కాగా, బీఎస్పీ అధినేత్రి మాయావతిని ట్రాన్స్‌జెండర్‌గా అభివర్ణిస్తూ తమ ఎమ్మెల్యే సాధనా సింగ్ చేసిన వ్యాఖ్యలను సురేంద్ర సింగ్ సమర్థించారు. ఆత్మగౌరవం లేనివారిని ట్రాన్స్‌జెండర్ అంటారని, సమాజ్‌వాదీ పార్టీతో జత కట్టడం ద్వారా తనకు ఆత్మగౌరవం లేదని మాయావతి నిరూపించుకున్నారని ఆయన అన్నారు.

షా ర్యాలీకి వచ్చిన వాహనాలు ధ్వంసం

మిడ్నాపూర్‌లో విరుచుకుపడ్డ తృణమూల్ కార్యకర్తలు



కోలకతా : పశ్చిమ బెంగాల్ ఈస్ట్ మిడ్నాపూర్‌లో భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షుడు అమిత్ షా ర్యాలీకి హాజరైన పలు వాహనాలను గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న తృణమూల్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలే ఈ విధ్వంసానికి పాల్పడ్డారని బీజేపీ నేత రాహుల్ సిన్హా ఆరోపించారు. ర్యాలీకి సమీపంలో పార్కింగ్ చేసిన వాహనాలనే ధ్వంసం చేశారని, ఇవన్నీ బీజేపీ కార్యకర్తలను సభకు తీసుకువచ్చిన వాహనాలేనని ఆయన తెలిపారు. ఈ తరహా చర్యలతో తమను భయపెట్టలేరని మరో బీజేపీ నేత కైలాస్ విజయ్ వర్గియా వ్యాఖ్యానించారు. ఇందుకు తగిన మూల్యం మమతా బెనర్జీ చెల్లించుకునే సమయం మరెంతో దూరంలో లేదని హెచ్చరించారు. అంతకుముందు ర్యాలీలో అమిత్ షా మాట్లాడుతూ, పౌరసత్వ బిల్లుపై మమతా బెనర్జీ అభిప్రాయం ఏమిటో చెప్పాలని డిమాండ్ చేశారు.

రైతుని పెళ్లాడితే లక్ష

- యువతులకు బంపర్ ఆఫర్
- ఆనగోడ సేవా సహకార సంఘం ప్రకటన
- కర్నాటకలోని యల్లాపురలో ఘటన
- ఈ ఏడాది మార్చి నుంచి అమలులోకి



బెంగళూరు : ఒకప్పుడు అబ్బాయిలు ఓకే చెప్పడమే లేటు.. రెండు కుటుం బాలు పెళ్లికి చకచకా ఏర్పాట్లు పూర్తి చేసేవి. కానీ రోజులు మారిపోయాయి. ఇప్పటి అమ్మాయిలకు అబ్బాయి నచ్చాలంటే మంచి ఉద్యోగం, అందం, ఆస్తి.. ఇలా లిస్ట్ ఇంకా సాగుతూనే ఉంటుంది. ఇక గ్రామీణ ప్రాంతాల్లోని యువకులు, యువ రైతుల పరిస్థితి అయితే మరీ దారుణం. ఈ నేపథ్యంలో కర్నాటకలోని యల్లాపుర ప్రాంతానికి చెందిన ఆనగోడ గ్రామ సేవా సహకార సంఘం కీలక నిర్ణయం తీసుకుంది. తమ గ్రామానికి చెందిన యువ రైతులను పెళ్లి చేసుకునే అమ్మాయిలకు రూ. లక్ష బహుమతిగా ఇస్తామని బంపర్ ఆఫర్ ప్రకటించింది. ఇందు కోసం ఆయా యువకులు తమ సహకార సంఘంలో చేరాల్సి ఉంటుందని స్పష్టం చేసింది. ఇందులో కులాల ప్రసక్తి లేదని తేల్చి చెప్పింది. కేవలం ఈ గ్రామానికి చెందిన అమ్మాయిలే కాకుండా పక్క గ్రామాలకు చెందిన యువతులు కూడా రైతులను పెళ్లాడవచ్చునని, ఈ ఏడాది మార్చి నుంచి ఈ కార్యక్రమాన్ని చేపడుతామని పేర్కొంది. ఈ కార్యక్రమం విజయవంతం అవుతుందా? లేదా? అన్నది వేచి చూడాల్సిందే.

సోమవారం మాయావతి, మంగళవారం అఖిలేశ

అమిత్ షా ఆసక్తికర వ్యాఖ్యలు



కాన్పూరు : బహుజన్ సమాజ్ పార్టీ, సమాజ్‌వాదీ పార్టీ ఎన్నికల పొత్తుపై భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు అమిత్ షా పదునైన విమర్శలు గుప్పించారు. సోమవారమైతే ప్రధాని మాయావతి, మంగళవారమైతే ప్రధాని అఖిలేశ్ యాదవ్, రోజుకో ప్రధాని అని పరిహసించారు. ఉత్తర ప్రదేశ్‌లోని కాన్పూరులో బుధవారం బీజేపీ కార్యకర్తలతో అమిత్ షామాట్లాడుతూ, ఎన్డీయే ప్రధాని ఎవరో తాము స్పష్టంగా చెబుతున్నామన్నారు. నరేంద్ర మోడీ తమ ప్రధాని అభ్యర్థి అని చెప్పారు. మీ సంగతి ఏమిటి? అని అడిగారు. సోమవారమైతే ప్రధాని మాయావతి, మంగళవారమైతే ప్రధాని అఖిలేశ్ యాదవ్, రోజుకో ప్రధాని అన్నారు. కూటమి అధికారంలోకి వస్తే ఎలా ఉంటుందో వివరిస్తూ ఆరు రోజులకు ఆరుగురు ప్రధానులు ఉంటారని ఎద్దేవా చేశారు. సోమవారం బెహెన్జీ (బీఎస్‌పీ చీఫ్ మాయావతి), మంగళవారం అఖిలేశ్ యాదవ్ (సమాజ్‌వాదీ పార్టీ చీఫ్), బుధవారం మమత దీదీ (పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి), గురువారం శరద్ పవార్ (ఎన్‌సీపీ చీఫ్), శుక్రవారం దేవె గౌడ (జేడీఎస్ చీఫ్), శనివారం (మహమ్మద్) సలీం అని వ్యాఖ్యానించారు. కూటమి పార్టీలకు తమ నేత ఎవరో తెలియదన్నారు. 23 పార్టీలకు 9 మంది ప్రధాని అభ్యర్థులు ఉన్నారన్నారు. ఇలాంటి కూటమి దేశాన్ని గొప్పగా తీర్చిదిద్దడం సాధ్యం కాదన్నారు. 56 అంగుళాల ఛాతీ ఉన్న నరేంద్ర మోడీ వంటివారే దేశాన్ని అభివృద్ధి చేయగలరని తెలిపారు. అమిత్ షా వ్యాఖ్యలతో బీజేపీ కార్యకర్తలు సంతోషంగా చప్పట్లు కొట్టారు.

జయ నవ్వేవారు, కసిరేవారు

ఆఖరి రోజులపై డ్యూటీ డాక్టర్ సాక్ష్యం



చెన్నై : తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి జయలలిత తన ఆఖరి రోజుల్లో అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వేళ, ఆమె మానసిక స్థితి అస్థిరంగా కనిపించిందని జస్టిస్ ఆర్ముగస్వామి కమిటీ ముందు హాజరై సాక్ష్యం ఇచ్చిన డ్యూటీ డాక్టర్ శిల్ప పేర్కొన్నారు. చాలా సార్లు ఆమె ఒంటరిగా ఉండేందుకే ఇష్టపడేవారని చెప్పిన శిల్ప కొన్నిసార్లు నవ్వుతూ కనిపించేవారని, మరి కొన్నిసార్లు తనను ఒంటరిగా వదిలేయాలని కసురుకునేవారని అన్నారు. కాగా, జయ మరణించడానికి ముందు రోజు వరకూ అంటే, డిసెంబర్ 4 వరకూ డ్యూటీ డాక్టర్లలో శిల్ప పేరు ఉంది. దీనితో జయ మృతిపై విచారిస్తున్న కమిటీకి శిల్ప సాక్ష్యం కీలకమని భావిస్తున్నారు. 2016 సెప్టెంబర్ 23న జయ తీవ్ర అనారోగ్యంతో అపోలో ఆసుపత్రిలో చేరారు. ఆపై, దాదాపు రెండున్నర నెలలకు ఆమె మరణించారు. జయ మరణంపై పలు వివాదాలు, ప్రశ్నలు తలెత్తడంతో జస్టిస్ ఆర్ముగస్వామి నేతృత్వంలో ఓ కమిటీని ఏర్పాటు చేసిన రాష్ట్ర ప్రభుత్వం ఆమె మృతిపై విచారణ జరిపిస్తోంది.

గజ గజలాడుతున్న అమెరికా

ఉత్తర మిన్నెసోటా, డకోటాల్లో మైనస్ 50 డిగ్రీలు



మిన్నెసోటా : అమెరికాలోని మధ్య పశ్చిమ ప్రాంతంలో చలి ప్రమాదకర స్థాయిలో పెరిగిపోయింది. హిమపాతం కారణంగా మిన్నెసోటాలో ఒక వ్యక్తి మృతి చెందాడు. ఆర్కిటిక్ నుంచి వీస్తున్న చలి కారణంగా చాలా చోట్ల ఉష్ణోగ్రతలు సున్నా డిగ్రీల కంటే కిందకు పడిపోయాయి. రహదారులు మంచుతో కూరుకుపోయాయి. విస్కాన్సిన్ ప్రాంతంలో చలి తీవ్రత మరింత తీవ్రంగా ఉంది. ఇటీవలి కాలంలో ఇదే అత్యంత తీవ్రమైన హిమపాతమని స్థానికులు చెబుతున్నారు. దాదాపు తొమ్మిది కోట్ల మంది ప్రజలు చలితో ఇబ్బందులు పడుతున్నారు. వారిలో దాదాపు 2.5 కోట్ల మంది ప్రజలు -20 డిగ్రీల కంటే తక్కువ ఉష్ణోగ్రతలో జీవిస్తున్నారని అమెరికా జాతీయ వాతారణ సేవల సంస్థ వెల్లడించింది. ఇక ఉత్తర మిన్నెసోటా, డకోటాల్లో -50 డిగ్రీలు, ఇల్లీనాయిస్, గ్రేట్ లేక్స్, మిన్నెపోలీస్, డెట్రాయిట్, షికాగో తదితర ప్రాంతాల్లో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

పలు సేవలకు అంతరాయం

అత్యంత తీవ్రమైన హిమపాతం కారణంగా అమెరికాలో పలు సేవలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. దాదాపు వెయ్యి విమానాలను రద్దు చేశారు. పోస్టల్ సర్వీసులు నిలచిపోయాయి. పాఠశాలలను మూసివేశారు. యునివర్సిటీ ఆఫ్ విస్కాన్సిన్, యునివర్సిటీ ఆఫ్ మిన్నెసోటా తరగతులను రద్దు చేశాయి. షికాగోలో 1985 జనవరి 20న -27 డిగ్రీలు నమోదైంది. ఇప్పటి వరకు అదే రికార్డు. కానీ తాజాగా -29 డిగ్రీల వరకు చలి నమోదు కావచ్చని నిపుణులు

ఎన్నికల వేళ ఇండియాపై మరిన్ని దాడులు ఖాయం

వాషింగ్టన్ : పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదు లు ఇండియాపై మరిన్ని దాడులకు పొంచి ఉన్నారని అమెరికా హెచ్చరించింది. ఇండియాతో పాటు ఆఫ్గనిస్తాన్ పైనా దాడులు చేసేందుకు ఉగ్రవాదులు సిద్ధంగా ఉన్నారని డైరెక్టర్ ఆఫ్ నేషనల్ ఇంటలిజెన్స్ డాన్ కోట్స్ వెల్లడించారు. తాలిబన్లకు వ్యతిరేకంగా అమెరికా జరుపుతున్న పోరాటానికి కూడా పాకిస్తాన్ సరైన సహకా రాన్ని అందించడం లేదని ఆయన ఆరోపిం చారు. తాము సురక్షితంగా ఉండాలని భావిస్తున్న ఉగ్రవాదులు తమ దేశం మద్దతుతో పొరుగు దేశాలపై దాడులకు ప్రణాళికలు రూపొందిస్తున్నారని తెలి పారు. అమెరికా ప్రయోజనాలకు విఘాతం కలిగించేలా జరిగే దాడులను తాము ఎదుర్కొంటామని తెలిపారు. సెనేట్ సెలక్ట్ కమిటీతో సమావేశమైన కోట్స్ సీఐఏ డైరెక్టర్ జినా హాస్పెల్, ఎఫ్బీఐ డైరెక్టర్ క్రిస్టఫర్ వారే, డిఫెన్స్ ఇంట లిజెన్స్ ఏజెన్సీ డైరెక్టర్ రాబర్ట్ ఆష్లే తదితరులతో అంతకుముందు సమావేశ మయ్యారు. ఈ సంవత్సరం మరిన్ని ఉగ్ర దాడులు జరిగే అవకాశాలు ఉన్నాయ ని, వాటిని ఎదుర్కొనేందుకు ప్రపంచ ప్రజలు సిద్ధంగా ఉండాలని అన్నారు.

ఫోన్‌లో అశ్లీల వీడియోలు

ఆస్ట్రేలియాలో భారతీయ యువకుని అరెస్ట్

పెర్త్ : ఆస్ట్రేలియా దేశ నిబంధనలు తెలియక చిక్కుల్లో పడ్డాడో భారతీయ యువకుడు. ఫోన్‌లో అశ్లీల వీడియోలు ఉండడంతో విమానాశ్రయంలోనే అత డిని అరెస్ట్ చేసి జైలుకు తరలించారు. పెర్త్ విమానాశ్రయంలో శనివారం ఈ ఘటన జరిగింది. కౌలాలంపూర్ నుంచి ఆస్ట్రేలియాకు 32 ఏళ్ల భారతీయుడు వెళ్లాడు. పెర్త్ విమానాశ్రయంలో దిగిన అతడిని కస్టమ్స్ అధికారులు తనిఖీ చేశారు. లగేజీలో ఎలాంటి అనుమానాస్పద వస్తువులూ కనిపించలేదు. కానీ అతడి వద్ద ఉన్న రెండు ఫోన్లను ఓపెన్ చేసి చూసిన అధికారులు ఖంగు తిన్నారు. ఆ యువకుడికి సంబంధించిన ఓ ఫోన్‌లో అయిదు వీడియోలు ఉన్నా యి. వాటిల్లో ఓ రెండు చిన్న పిల్లలతో చిత్రీకరించిన అశ్లీల వీడియోలు ఉన్నట్లు అధికా ఖరులు కనుగొన్నారు. వెంటనే అతడిని ఆస్ట్రేలియా బోర్డర్ ఫోర్స్ అధి కారులు అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేశారు. ఆస్ట్రేలియా చట్టాల ప్రకారం, అలాంటి వీడియోలను దేశంలోకి తీసుకురావడం నిషేధం. దీనితో అతడిని అదుపులోకి తీసుకుని ఆదివారం పెర్త్ న్యాయస్థానంలో హాజరు పరిచారు. ప్రస్తుతం పోలీసుల విచారణలో ఉన్న అతడికి దాదాపు 3.75 కోట్ల రూపాయల జరిమానా కానీ, పది సంవత్సరాల జైలు శిక్ష కానీ విధించే అవకా శాలు ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. ఆస్ట్రేలియా చట్టాలను క్షుణ్ణంగా తెలుసుకున్న తరువాతే దేశంలోకి రావాలని అధికారులు చెబుతున్నారు. అశ్లీల వీడియోలను చాలా దేశాల మాదిరిగానే ఆస్ట్రేలియా కూడా నిషేధించిందనీ, ఈ చర్యలకు పాల్పడిన వారికి కఠిన శిక్షలు ఉంటాయని వారు వివరిస్తున్నారు.

మాయా, అఖిలేష్‌లపై అసభ్యకరమైన పోస్ట్

ఫోటో మార్ఫింగ్ చేసిన వ్యక్తిపై కేసు నమోదు

లక్నో : బహుజన్ సమాజ్ పార్టీ అధినేత్రి మాయావతి, సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్‌లపై అసభ్యకరమైన పోస్టును షేర్ చేసిన విశేష్ రాఠీ అనే వ్యక్తిపై మథుర పోలీసులు కేసు నమోదు చేశారు. మాయావతిని అఖిలేష్ భుజాలపై ఎత్తుకున్నట్టు మార్ఫింగ్ ఫోటోను ఆయన పోస్ట్ చేశారు. అంతే కాదు. మాయావతి తనకు భర్త కావాలని డిమాండ్ చేస్తోందని కామెంట్ పెట్టారు. దీంతో, లోహియా వాహిని సంస్థ నేత మున్నా మాలిక్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. తమ నాయకులపై అభ్యంతరకరమైన పోస్ట్ పెట్టడం ద్వారా వారి పరువుకు భంగం కలిగించారని, పార్టీ కార్యకర్తల మనోభావాలను కించపరిచారని ఫిర్యాదులో పేర్కొన్నారు.

ఆలస్యంగా వచ్చిందని భార్యకు తలాక్


- ట్రిపుల్ తలాక్ చెప్పి గెంటేసిన భర్త!
- యూపీలోని ఇటావాలో దారుణం
- పోలీసులను ఆశ్రయించిన వివాహిత
- వేధింపులతో గర్భస్రావమైందని ఫిర్యాదు
- కేసు నమోదు చేసిన అధికారులు



ఇటావా : ట్రిపుల్ తలాక్ ఇవ్వడం నేరమని కేంద్రం చట్టం చేసినా కొందరు వ్యక్తులు మాత్రం మారడం లేదు. చిన్న చిన్న కారణాలకే భార్యకు విడాకులు ఇస్తూ జీవితాన్ని నరకం చేసుకుంటున్నారు. తాజాగా పుట్టింటికి వెళ్లిన భార్య 10 నిమిషాలు ఆలస్యంగా వచ్చిందని ఆగ్రహించిన భర్త ఆమెకు విడాకులు ఇచ్చేశాడు. ఈ విచిత్ర ఘటన ఉత్తర ప్రదేశ్‌లోని ఇటావా నగరంలో చోటు చేసుకుంది. ఇటావాలో ఉంటున్న ఓ మహిళ అదే పట్టణంలో ఉంటున్న తన అమ్మమ్మను చూసేందుకు పుట్టింటికి వెళ్లింది. అయితే, కుటుంబ సభ్యులను కలుసుకుని 30 నిమిషాల్లోగా తిరిగిరావాలని ఆమె భర్త హుకుం జారీ చేశాడు. కాని సదరు వివాహిత మాత్రం భర్త చెప్పినట్లు కాకుండా ఓ 10 నిమిషాలు ఆలస్యంగా ఇంటికి చేరుకుంది. దీంతో కోపంతో ఊగిపోతూ అక్కడి నుంచి బయటకు వెళ్లిపోయిన సదరు వ్యక్తి భార్యకు ఫోన్ చేసి మూడు సార్లు 'తలాక్.. తలాక్.. తలాక్' అని చెప్పి ఫోన్ పెట్టేశాడు. దీంతో షాక్‌కు గురైన బాధితురాలు వెంటనే పోలీసులను ఆశ్రయించింది. గతంలో కట్నం తీసుకురాలేదన్న కారణంతో తనను అత్తి ఇంటివారు తీవ్రంగా వేధించారని బాధితురాలు ఫిర్యాదులో తెలిపింది. ఈ వేధింపులతో తనకు గర్భస్రావం కూడా అయిందని వెల్లడించింది. తన తల్లిదండ్రులు నిరుపేదలు కావడంతో పెద్దగా కట్న కానుకలు ఇచ్చుకోలేకపోయారని ఆవేదన వ్యక్తం చేసింది. తనకు న్యాయం చేయకపోతే ఆత్మహత్యే శరణ్యమని వ్యాఖ్యానించింది. మరో వెపు ఈ వ్యవహారంపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు.

ఫెర్నాండెజ్ రెండు కోరికలను తీరుస్తాం

వెల్లడించిన మాజీ సమతా పార్టీ అధ్యక్షురాలు జయా జైట్లీ



న్యూఢిల్లీ : రక్షణ శాఖ మాజీ మంత్రి జార్జ్ ఫెర్నాండెజ్ (88) మంగళవారం ఉదయం తుదిశ్వాస విడిచిన విషయం తెలిసిందే. చాలా కాలంగా అల్జీమర్స్ వ్యాధితో బాధ పడుతున్న ఆయన స్వైన్ ఫ్లూకు చికిత్స పొందుతూ దివంగతుల య్యారు. ఆయన కోరిక మేరకే అంత్యక్రియలను నిర్వహించనున్నట్టు సామాజిక కార్యకర్త, సమతా పార్టీ మాజీ అధ్యక్షురాలు జయా జైట్లీ తెలిపారు. ఆమె మీడియాతో మాట్లా డుతూ, ఫెర్నాండెజ్ భౌతికకాయాన్ని దహనం చేసి, అస్థికలను పూడ్చి పెడతామని వెల్లడించారు. గతంలో తన భౌతిక కాయాన్ని దహనం చేయాలని చెప్పారని, చివరి రోజుల్లో పూడ్చి పెట్టాలనే కోరికను వెల్లడించారని జయ తెలిపారు. దీంతో ఆయన రెండు కోరికలను తీర్చనున్నట్టు ఆమె వెల్లడించారు. ఫెర్నాండెజ్ కుమారుడు అమెరికాలో ఉంటున్నాడని, ఆయన రాగానే అంత్యక్రియలు నిర్వహించనున్నట్టు జయ తెలిపారు.



కోహ్లి స్థానంలో శుభ్‌మన్‌ను ఆడించాలి : సునీల్ గవాస్కర్

న్యూఢిల్లీ : న్యూజిలాండ్‌తో వన్డే సీరీస్‌ను ఇంకా రెండు మ్యాచ్‌లు మిగిలి ఉండగానే భారత్ 3-0తో చేజిక్కించుకున్న విషయం తెలిసిందే. చివరి రెండు మ్యాచ్‌లకు కెప్టెన్ విరాట్ కోహ్లికి బీసీసీఐ విశ్రాంతి ఇచ్చింది. ఈ నేపథ్యంలో అతడి స్థానంలో యువ ఆటగాడు శుభ్‌మన్ గిల్‌ను ఆడించాలని సునీల్ గవాస్కర్ కోరుతున్నారు. టీమిండియా మేనేజ్‌మెంట్ గిల్‌ను కోహ్లి స్థానంలో నం. 3లో బ్యాటింగ్‌కు పంపించాలని సూచించారు. 'కోహ్లికి విశ్రాంతితో నం. 3 స్థానం ఖాళీగా ఉంది. ఆ స్థానంలో గిల్‌ను ఆడించాలి. అతడికి రెండు మ్యాచ్‌ల్లో అవకాశం కల్పించి ఎలా ఆడుతున్నాడో పరిశీలించాలి' అని గవాస్కర్ అన్నాడు. పృథ్వీ షా నేతృత్వంలో అండర్-19 ప్రపంచ కప్ గెలిచిన జట్టులో గిల్ కూడా ఒకడు. తన ఆట తీరుతో కెప్టెన్ కోహ్లిని మెప్పించిన గిల్‌కు న్యూజిలాండ్ సీరీస్‌తో అరంగేట్రం చేసే అవకాశం వచ్చింది. 19 ఏళ్ల గిల్‌లో గొప్ప ప్రతిభ ఉందని, తాను అదే వయసులో ఉన్నప్పుడు అందులో 10 శాతం ప్రతిభ కూడా లేదని విరాట్ మూడో మ్యాచ్ అనంతరం మీడియాతో మాట్లాడుతూ అన్నాడు.

ప్రపంచ కప్‌కు భారత జట్టు ఇదే : గంభీర్



హైదరాబాద్ : ఐసీసీ ప్రపంచ కప్ 2019 టోర్నమెంట్‌కు సమయం ఆసన్నమైంది. మే 30 నుంచి ప్రారంభం కానున్న క్రికెట్ మహా సంగ్రామం కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇక ఇప్పటికే వరల్డ్ కప్ టోర్నీలో పాల్గొనే జట్లు తమ బలాబలాలను పరీక్షించుకునే పనిలో ఉన్నాయి. ఇంగ్లండ్, వేల్స్ సంయుక్తంగా ఆతిథ్యం ఇస్తున్న ఈ ప్రపంచ కప్ టోర్నీలో ఫేవరైట్‌గా బరిలోకి దిగనున్న టీమిండియాపై భారీ అంచనాలే ఉన్నాయి.

టైటిల్ వేటలో పాల్గొనే టీమిండియా ఆటగాళ్లు ఎవరనేది సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఇప్పటికే కొంత మేరకు అవగాహనకు వచ్చినా ఆటగాళ్ల ఫామ్, గాయాల కారణంగా ప్రపంచ కప్ టోర్నీ ఆరంభం వరకు ఎవరు జట్టులో ఉంటారనేది చెప్పడం కష్టంగా మారింది.

అయితే వన్డే వరల్డ్ కప్ 2019 టోర్నీలో పాల్గొనే భారత జట్టును మాజీ క్రికెటర్ గౌతమ్ గంభీర్ ప్రకటించాడు.

అశ్విన్‌కు అవకాశం... పంత్‌కు నో ఛాన్స్ : మొత్తం 15 మందితో కూడిన తన కలల జట్టులో యువ ఆటగాడు రిషభ్ పంత్‌కు గంభీర్ అవకాశం ఇవ్వలేదు. అంతే కాకుండా పరిమిత ఓవర్ల క్రికెట్‌కు పూర్తిగా దూరమైన స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్‌కు జట్టులో చోటు కల్పించాడు. మహిళల పట్ల అనుచిత వ్యాఖ్యలతో వివాదంలో చిక్కుకున్న హార్థిక్ పాండ్యా, కేఎల్ రాహుల్‌లకు జట్టులో అవకాశం ఇచ్చాడు. ఓపెనర్లుగా శిఖర్ ధావన్, రోహిత్ శర్మ కొనసాగాలని, మూడో స్థానంలో రాహుల్, నాలుగో స్థానంలో విరాట్ కోహ్లి వస్తే బాగుంటుందని సూచించాడు.

ఇక సీనియర్ ఆటగాడు ఎంఎస్ ధోని తప్పకుండా ప్రపంచ కప్‌లో ఆడాలని, అతడు టీమిండియాకు అదనపు బలమని వివరించాడు. ఇక రవీంద్ర జడేజా, యువరాజ్ సింగ్, ఉమేశ్ యాదవ్, పృథ్వీ షాలు గంభీర్ కలల జట్టులో చోటు దక్కించుకోలేకపోయారు.

గంభీర్ ప్రకటించిన జట్టు : విరాట్ కోహ్లి (కెప్టెన్), రోహిత్ శర్మ, శిఖర్ ధావన్, కేఎల్ రాహుల్, అంబటి రాయుడు, కేదార్ జాదవ్, దినేశ్ కార్తీక్, ఎంఎస్ ధోని, హార్థిక్ పాండ్యా, జస్ప్రిత్ బుమ్రా, భువనేశ్వర్ కుమార్, మహ్మద్ షమీ, చహల్, కుల్దీప్ యాదవ్, రవిచంద్రన్ అశ్విన్.

కోలుకుంటున్న జాకబ్ మార్టిన్

టీమిండియా మాజీలు, బీసీసీఐ సాయంతో



బరోడా : టీమిండియా మాజీ క్రికెటర్, బరోడా మాజీ కోచ్ జాకబ్ మార్టిన్ ప్రమాద గాయం నుంచి కోలుకుంటున్నారు. గత నెల 27న రోడ్డు ప్రమాదంలో జాకబ్‌కు తీవ్ర గాయాలయ్యాయి. దీంతో నెల రోజులుగా ఆయన ఐసీయూలో చికిత్స పొందుతున్నారు. జాకబ్‌కు ఆర్థిక సమస్యలు తలెత్తడంతో వైద్యానికి కష్టంగా మారింది. విషయం తెలుసుకున్న టీమిండియా మాజీలు, క్రికెటర్లు, బీసీసీఐ, బీసీఏ (బరోడా క్రికెట్ అసోసియేషన్) సాయం చేసేందుకు ముందుకు వచ్చాయి. ప్రస్తుతం జాకబ్ కోలుకుంటున్నారు. ఆయన ఆరోగ్యం నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు. టీమిండియా మాజీ సారథి సౌరవ్ గంగూలీ, క్రికెటర్ కృనాల్ పాండ్య వంటి క్రికెటర్లు జాకబ్ పట్ల మానవత్వం చూపారు. జాకబ్ కుటుంబానికి గంగూలీ అండగా ఉంటూ తన వంతు ఆర్థిక సాయం చేశారు. మరో వైపు కృనాల్ పాండ్య ఖాళీ చెక్ ఇచ్చిన విషయం తెలిసిందే. జాకబ్ ఆరోగ్య పరిస్థితి గురించి బీసీసీఐ, సీఓఏ అధికారులు ఎప్పటికప్పుడు తెలుసుకుంటున్నారని బరోడా మాజీ ఓపెనర్ రాకేశ్ పారిఖ్ తెలిపారు. బీసీసీఐ రూ. 5 లక్షలు, బీసీఏ రూ. 3 లక్షలు జాకబ్‌కు విరాళంగా ఇచ్చాయి. మార్టిన్ వైద్య ఖర్చుల నిమిత్తం రోజుకు రూ. 70 వేలు ఖర్చవుతున్నాయని సమాచారం.

ఎలా ఉన్న రోహిత్ శర్మ ఎలా మారిపోయాడు



నేపియర్ : రోహిత్ శర్మ.. ఆట పరంగా ఒకప్పుడు ఇతడి జీవితంలో ఎన్నో మలుపులు. అంతర్జాతీయ క్రికెట్ కెరీర్ అయితే ఒకానొక దశలో ప్రశ్నార్థకంగా మారిపోయింది. అలాంటి దశలో ఇతడి ప్రతిభను గుర్తించి ఓపెనర్ బాధ్యతలు కట్టబెట్టిన ఘనత మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోనీదే. మిడిలార్డర్ బ్యాట్స్‌మన్ నుంచి ఓపెనర్ స్థాయికి రోహిత్ చేరుకోవడానికి ధోనీ ఎంతగానో సహకరించాడు. 2013కు ముందు డోలాయమానంలో పడ్డ రోహిత్ కెరీర్‌ను ధోనీ గాడిలో పెట్టాడు. రోహిత్ మీద నమ్మకం పెట్టి అతడిని ఓపెనర్‌గా బరిలోకి దింపాడు. అయితే, రోహిత్ శర్మ సైతం తన ఆత్మస్థైర్యాన్ని కోల్పోలేదు. ధోనీ తన మీద ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకున్నాడు. ఇప్పుడు విజయవంతమైన ఓపెనర్‌గా కొనసాగుతున్నాడు. ఈ క్రమంలో హిట్‌మ్యాన్‌గానూ పేరు తెచ్చుకున్నాడు. పరిమిత ఓవర్ల మ్యాచ్‌ల స్పెషలిస్టుగా పేరుతెచ్చుకున్న రోహిత్ ప్రస్తుతం న్యూజిలాండ్‌తో జరుగుతున్న ఐదు వన్డేల సీరీస్‌లోనూ అద్భుతంగా రాణిస్తున్నాడు. ఇందులో భాగంగా కివీస్‌తో జరగబోయే నాలుగు, ఐదు వన్డేలకు రోహిత్ సారథ్యం వహించనున్నాడు. కెప్టెన్‌గానూ ఇతడికి తిరుగే లేదు. గత ఏడాది

హిట్‌మ్యాన్ ప్రతిభను గుర్తించిన ఘనత ధోనీదే

జరిగిన ఆసియా కప్ టోర్నీకి రోహిత్ సారథ్యం వహించాడు. ఫేవరైట్‌గా బరిలోకి దిగిన టీమిండియాను ఆసియా కప్ విజేతగా నిలబెట్టాడు. రోహిత్ గురువారం తన వన్డే కెరీర్‌లో 200వ వన్డే ఆడనున్నాడు. ఈ సందర్భంగా రోహిత్ తన వన్డే కెరీర్‌లో నెలకొల్పిన మైలురాళ్లు, రికార్డుల వివరాలు చూసుకుంటే...

వన్డేలో అత్యధిక వ్యక్తిగత పరుగులు : వన్డే చరిత్రలో ఒక వన్డే మ్యాచ్‌లో అత్యధిక వ్యక్తిగత పరుగులు చేసిన ఏకైక బ్యాట్స్‌మన్ రోహిత్ శర్మ. 2014లో శ్రీలంకతో కోల్‌కతా ఈడెన్ గార్డెన్స్‌లో జరిగిన వన్డేలో రోహిత్ 264 పరుగులు చేశాడు. మార్టిన్ గప్టిల్ (237), అమీలియా కెర్ (232), బెలిండా క్లార్క్ (229) వీరేందర్ సెహ్వాగ్ (219) తరువాతి స్థానాల్లో ఉన్నారు. అంతే కాకుండా వన్డేల్లో మూడు ద్విశతకాలు చేసిన రికార్డు రోహిత్ మీదే ఉంది.

సిక్స్‌ల వీరుడు : ఒక వన్డేలో మొత్తం 16 సిక్స్‌లు బాదిన ఘనత రోహిత్‌ది. 2013లో బెంగళూరు వేదికగా ఆసీస్‌తో జరిగిన వన్డే మ్యాచ్‌లో రోహిత్ 209 పరుగులు స్కోర్ చేశాడు. అదే మ్యాచ్‌లో రోహిత్ 16 సిక్స్‌లు కొట్టాడు. దీంతో ఏబీ డివిలియర్స్, క్రిస్ గేల్ వంటి దిగ్గజాల రికార్డులను సమం చేశాడు. అంతే కాకుండా ఆస్ట్రేలియా జట్టుపై రోహిత్ ఇప్పటి వరకు 66 సిక్స్‌లు కొట్టాడు. ఒక ప్రత్యర్థి జట్టుపై ఇన్ని భారీ షాట్లు కొట్టిన రికార్డు ఇతడిదే. ఆ జట్టుపై రోహిత్ 65.85 సగటుతో 1778 పరుగులు చేశాడు. ఒక ఏడాది కాలంలో ఎక్కువ సిక్స్‌లు నమోదు చేసిన భారతీయ క్రికెటర్ రోహితే. 2017లో 46 సిక్స్‌లు కొట్టిన ఏబీ డివిలియర్స్ (58), షాహిద్ అఫ్రిది (48) తరువాతి స్థానాల్లో రోహిత్ నిలిచాడు.

బౌండరీ కా బాప్ : 2014లో శ్రీలంకతో కోల్‌కతా వేదికగా జరిగిన వన్డే మ్యాచ్‌లో రోహిత్ ఏకంగా 42 బౌండరీలు బాదాడు. ఇందులో 33 ఫోర్లు, 9 సిక్స్‌లు ఉన్నాయి. తరువాత 2015లో విండీస్‌తో జరిగిన వన్డే మ్యాచ్‌లో న్యూజిలాండ్ ఆటగాడు మార్టిన్ గప్టిల్ మాత్రమే రోహిత్ దరిదాపుల్లోకి రాగలిగాడు.

గప్టిల్ ఆ మ్యాచ్‌లో35 బౌండరీలు బాదాడు. ఇప్పటికయితే అత్యధిక బౌండరీల రికార్డు రోహిత్ శర్మమీదే ఉంది.

షోయబ్ అఖ్తర్ వ్యక్తిగతంగా నాపై దాడి చేస్తున్నాడు



పాక్ క్రికెట్ కెప్టెన్ సర్ఫరాజ్ అహ్మద్

ఇస్లామాబాద్ : దక్షిణాఫ్రికా క్రికెటర్‌పై జాతి వివక్ష వ్యాఖ్యలు చేసిన నేపథ్యంలో, నాలుగు మ్యాచ్‌ల సస్పెన్షన్‌కు పాకిస్థాన్ క్రికెట్ కెప్టెన్ సర్ఫరాజ్ అహ్మద్ గురైన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో దక్షిణాఫ్రికా క్రికెటర్ ఆండిలే పెహ్లుక్వాయోకు సర్ఫరాజ్ క్షమాపణలు కూడా చెప్పాడు. అయినప్పటికీ సర్ఫరాజ్‌పై విమర్శల దాడి కొనసాగుతూనే ఉంది. పాక్ మాజీ పేసర్ షోయబ్ అఖ్తర్ కూడా సర్ఫరాజ్‌పై తీవ్ర విమర్శలు గుప్పించాడు. నాలుగు మ్యాచ్‌ల సస్పెన్షన్ తొందరలోనే అయిపోతుందని ఆయన అన్నాడు. కానీ, పాకిస్తాన్ ఇలాంటి జాతి వివక్ష వ్యాఖ్యలను సమర్థించదని చెప్పాడు. ఆట జరుగుతున్న సమయంలో అప్పటి పరిస్థితులను బట్టి సర్ఫరాజ్ అలాంటి వ్యాఖ్యలు చేసి ఉండవచ్చని, ఏది ఏమైనప్పటికీ ఆయన బహిరంగంగా క్షమాపణలు చెప్పాలని ట్విట్టర్ ద్వారా స్పందించాడు. ఈ నేపథ్యంలో, అఖ్తర్ వ్యాఖ్యలపై సర్ఫరాజ్ స్పందించాడు. అఖ్తర్ తనను కేవలం విమర్శించడం లేదని, నేరుగా తనపై దాడి చేస్తున్నాడని మండిపడ్డాడు. తప్పు చేశాననే విషయాన్ని తాను ఇప్పటికే అంగీకరించానని చెప్పాడు. ఈ వివాదం సమసిపోయేందుకు పాక్ క్రికెట్ బోర్డు చేసిన కృషికి ధన్యవాదాలు తెలునుతున్నానని అన్నాడు. కష్టకాలంలో తనకు అండగా ఉన్నవారికి థ్యాంక్స్ చెబుతున్నానని అన్నాడు.

ఆర్చర్ .. అదిరింది పో...



హోబర్ట్ : కరీబియన్ స్టార్ జోఫ్రా ఆర్చర్ బౌండరీ లైన్ వద్ద అదిరే క్యాచ్‌తో ఔరా అనిపించాడు. బిగ్‌బాష్ లీగ్‌లో భాగంగా మంగళవారం బ్రిస్బేన్ హీట్, హోబర్ట్ హరికేన్స్ మధ్య జరిగిన మ్యాచ్‌లో జోఫ్రా అద్భుత ఫీల్డింగ్ అదరగొట్టాడు. బ్రిస్బేన్ హీట్ ఇన్నింగ్స్‌లో జేమ్స్ ఫాల్క్‌నర్ వేసిన మూడో ఓవర్ ఐదో బంతిని ఓపెనర్ మ్యాక్స్ బ్రియాంట్ లాంగాన్‌లో భారీ షాట్ ఆడాడు. అందరూ పక్కా సిక్స్ అని భావించారు. కానీ ఆ దిశలో ఫీల్డింగ్ చేస్తున్న ఆర్చర్ చిరుతలా పరుగెత్తి బౌండరీ లైన్ వద్ద ఒంటి చేతితో బంతిని అందుకున్నాడు. ఈ సమయంలో సమన్వయం కోల్పోతున్నట్లు గ్రహించిన ఆర్చర్ బంతిని గాలిలోకి విసిరేసి తిరిగి వచ్చి అందుకున్నాడు. రెప్పపాటులో జరిగిన ఈ ఫీట్‌తో మైదానంలో ఆటగాళ్లు, అభిమానులు సంభ్రమాశ్చర్యాలకు లోనయ్యారు. ఇక బ్యాట్స్‌మన్ మ్యాక్స్ బ్రియాంట్ (7) నిరాశగా పెవిలియన్ చేరాడు. ప్రస్తుతం దీనికి సంబంధించిన వీడియో నెట్టింట హల్‌చల్ చేస్తోంది. ఇక ఈ మ్యాచ్‌లో హోబర్ట్ హరికేన్స్ 9 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. ఆర్చర్ ఈ అద్భుత క్యాచ్‌తో పాటు క్రిస్ లిన్ (10), రేన్ షా (0) వికెట్లను పడగొట్టాడు. ఈ మ్యాచ్‌లో టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన బ్రిస్బేన్ హీట్ నిర్ణీత ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 145 పరుగులు చేసింది. అనంతరం బరిలోకి దిగిన హరికేన్స్ 14.2 ఓవర్లలోనే ఒక వికెట్ కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది.

తేనెటీగల దాడి : ఆగిన మ్యాచ్

భారత్ ఏ- ఇంగ్లండ్ లయన్స్ మ్యాచ్‌లో ఘటన

తిరువనంతపురం : భారత్ ఏ, ఇంగ్లండ్ లయన్స్ మధ్య జరుగుతున్న నాలుగో వన్‌డే మ్యాచ్‌లో అనుకొని సంఘటన కలకలం రేపింది. తిరువనంతపురం గ్రీన్ ఫీల్డ్ అంతర్జాతీయ మైదానం వేదికగా మ్యాచ్ జరుగుతుండగా ప్రేక్షకులపైకి ఆకస్మాత్తుగా తేనెటీగలు దాడి చేశాయి. దీనితో అభిమానులంతా లబోదిబోమంటూ మైదానం బయటకు పరుగు తీశారు. తేనెటీగల దాడి నుంచి రక్షించుకోవడం కోసం చొక్కాలు విప్పి మరీ పరుగెత్తారు. ఈ అనుకోని ఘటనతో మ్యాచ్ 15 నిమిషాల పాటు నిలిచిపోయింది. సరిగ్గా మ్యాచ్ 28వ ఓవర్‌లో ఈ ఘటన చోటు చేసుకోగా దీనికి సంబంధించిన వీడియో ప్రస్తుతం నెట్టింట హల్‌చల్ చేస్తోంది. అయితే, తేనెటీగల దాడిలో ఆటగాళ్లకు ఎలాంటి గాయాలూ కాలేదని, అవి అసలు మైదానంలోకే రాలేదని అధికారులు స్పష్టం చేశారు. కేవలం గ్యాలరీలోని ప్రేక్షకులపై దాడి చేశాయన్నారు. తేనెటీగల దాడి సమయంలో భారత్-ఏ కోచ్, మాజీ కెప్టెన్ రాహుల్ ద్రవిడ్ మైదానంలో నడుస్తున్నాడని, వాటి బారిన పడకుండా పరుగు తీశాడని అధికారులు తెలిపారు. గాయపడిన వారిని వెంటనే ఆసుపత్రికి తరలించినట్లు స్పష్టం చేశారు. ఇదో దురదృష్టకరమైన ఘటన అని పేర్కొన్నారు.

టిక్కెట్ల కోసం నేతల మధ్య కోల్డ్‌వార్

- పాత, కొత్త నేతల మధ్య అంతర్యుద్ధం
- టీడీపీ, వైసీపీలకు తప్పని తలనొప్పి
- అధికార పార్టీలోనే ఎక్కువగా కొనసాగుతున్న ఆధిపత్య పోరు....?
- పాత, కొత్త నేతల మధ్య అంతర్గతంగా చిచ్చు
- పాత వైరాలు కారణమవుతున్న వైనం
- పరిస్థితి చెయ్యిదాటితే అసలుకే ముప్పు

(ఏపీ-పొలిటికల్ బ్యూరో) :ప్రత్యర్థి పార్టీని చిత్తుచేయడమే లక్ష్యంగా కొనసాగించిన ఆపరేషన్ ఆకర్ష్‌తో ఆయా పార్టీలు ఇప్పుడు ఎంతవరకు సేఫ్‌గా ఉన్నాయి. వచ్చే ఎన్నికల్లో ఈ వలస నేతల వల్ల టిక్కెట్ల కొరత ఆయా పార్టీలకు తప్పదా..? ఈ ఆపరేషన్ ఆకర్ష్ వల్ల తాత్కాలికంగా కొన్ని ప్రయోజనాలు సాధించిన దీనితో మున్ముందుకు ఏ పార్టీకి నష్టం ఎక్కువగా ఉంది అన్న చర్చ ప్రస్తుతం రాజకీయ వర్గాల్లో సాగుతున్న చర్చ. సంపూర్ణ మెజార్టీ ఉన్నా ఏపీలో టీడీపీ సర్కార్ తన ప్రత్యర్థి అయిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని చిత్తుచేయడమే లక్ష్యంగా ఆపరేషన్ ఆకర్ష్‌ను ప్రారంభించింది. ఏకంగా ఆ పార్టీకి చెందిన 22 మంది ఎమ్మెల్యేలను తన పార్టీ వైపు తిప్పుకోవడమే కాకుండా వారిలో నలుగురికి మంత్రి పదవులు కూడా ఇచ్చింది. ఇంతవరకు బాగానే ఉన్నా ఈ ఆపరేషన్ ఆకర్ష్‌తో టీడీపీ బలపడ్డా పాత, వలసొచ్చిన కొత్త నేతల మధ్య ఎంతవరకు సమన్వయం సాధించింది...? ఆపరేషన్ ఆకర్ష్‌తో పార్టీలో పాత, కొత్త నేతల మధ్య గ్రూపులు ఏర్పడకుండా టీడీపీ నాయకత్వం ఎంతవరకు జాగ్రత్తలు తీసుకొంది...ఒక వేళ తీసుకొన్నా టీడీపీలో గ్రూపులకు ఆస్కారం ఏర్పడిందా అన్నది ప్రస్తుతంఆసక్తికరంగా మారింది. పాత, కొత్త నేతల మధ్య టీడీపీలో గ్రూపులు రోజు రోజుకు పెరుగుతున్నాయన్నది ఆ పార్టీ వర్గాలే పేర్కొంటున్నాయి. మరోవైపు ఈ పాత, కొత్త నేతల మధ్య వివాదంతో టీడీపీ ఉన్న అసంతృప్తి నేతలకు గాళం వేసే ప్రయత్నం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ చేస్తోంది. ఆ పార్టీకి ఈ గ్రూపుల బెడదలేకపోలేదని రాజకీయ వర్గాలు పేర్కొంటున్నాయి. ఇటు తెలంగాణ రాష్ట్రంలోనూ అధికార టీఆర్ఎస్ ప్రత్యర్థి పార్టీలైన కాంగ్రెస్, టీడీపీల నుంచి జోరుగా ఎమ్మెల్యేలను ఆకర్షించింది. అక్కడ కూడా ఇదే తరహాలో పాత నేతలు, కొత్తగా వలస వచ్చిన నేతల మధ్య గ్రూపు రాజకీయాలు సాగుతున్నాయి. దీంతో ఈ గ్రూపుల బెడద కాసత వచ్చే ఎన్నికల్లో టిక్కెటు తమకంటే తమకు అనే రీతిలో పోరాటం సాగే అవకాశముంది. ఈ నేపథ్యంలో రెండు తెలుగు రాష్ట్రాలలోని ప్రధాన పార్టీలన్నీ వివిధ రూపాలలో టిక్కెట్ల కొరత ఎదుర్కోవాలని భావిస్తున్నాయి. కానీ వచ్చే ఎన్నికల నాటికి పరిస్థితి ఎలా ఉంటుంది, ప్రధాన పార్టీలకు టిక్కెట్ల కేటాయింపు సమస్య నుంచి ఆయా పార్టీలు బయటపడగలుగుతాయా అన్నది ప్రస్తుతం చర్చాంశనీయంగా మారింది.


ఏపీలో....?



ఆపరేషన్ ఆకర్ష్‌తో ప్రధాన ప్రతిపక్షమైన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని అలజడికి గురిచేసిన అధికార టిడిపిలోనూ ఈ వలసల వల్ల అంతర్గత పోరు తీవ్రమవుతోందన్న వాదనలు ఆ పార్టీలోనే వినవిస్తున్నాయి. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని బలహీనపరిచే ఏకైక లక్ష్యంగా సాగిన ఈ వలసలు తమ పార్టీకి కూడా మున్ముందు పెద్ద సవాల్‌గా మారే ప్రమాదాలు కనిపిస్తున్నాయని టీడీపీ నేతలు కొందరు వ్యాఖ్యనిస్తున్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ కాంగ్రెస్ పార్టీ నుంచి వలసవచ్చిన ఎమ్మెల్యేలకు టీడీపీలో ఉన్న నేతలు ఎన్నికల్లో ఉన్న సమయంలో తమ ప్రత్యర్థులుగా వ్యవహరించారు. ఆపరేషన్ ఆకర్ష్‌తో టీడీపీలోకి వలసొచ్చిన వైసీపీ నేతలకు అప్పటికే ఆ పార్టీలో ఉన్న తెలుగు తమ్ముళ్లకు మధ్య పొసగని పరిస్థితి నెలకొంది.. ఈ నేపథ్యంలో ఇరు ప్రత్యర్థులు ఒకే వేదికను పంచుకోవడంతో ప్రస్తుతం టీడీపీలో అంతర్గత పోరు, ఆధిపత్యపోరుకు బీజం పడుతోందని తెలుగుదేశం పార్టీ నేతలు కొందరు వాపోతున్నారు. ప్రస్తుతం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి కొనసాగుతున్న ఎమ్మెల్యేల వలసలతో టీడీపీ ఎంతగా బలపడినా పార్టీలో పెరిగే ఆధిపత్యపోరుపై పార్టీ అధినాయకత్వం దృష్టిసారించకపోతే మున్ముందు అవే ప్రమాద ఘటికలుగా మారే అవకాశాలున్నాయని ఆ పార్టీ వర్గాలే పేర్కొంటున్నాయి. ఇప్పటి వరకు వైసీపీ నుంచి టీడీపీలోకి కొనసాగిన ఎమ్మెల్యేల వలసల వల్ల ప్రతి జిల్లాలలో ఒకటి, రెండు చోట్ల మినహా పాత, కొత్త వారి మధ్య ఆధిపత్య పోరుకు బీజం వేస్తోందని తెలుగుదేశం పార్టీ ముఖ్యనేతలు సైతం అంతర్గతంగా అంగీకరిస్తున్నారు. ఈ పోరుపై పార్టీ అధినేత దృష్టిసారించి వాటిని నియంత్రిస్తే తప్పా పార్టీ బాగుపడుతుందని లేకపోతే ఈ వలసలు అసలుకే ఎసరు తెచ్చే ప్రమాదంలేకపోలేదని తెలుగు తమ్ముళ్లు వాపోతున్నారు. అదే సందర్భంలో కాంగ్రెస్‌లో కొనసాగుతున్న నేతలు కొందరు వైసీపీలోకి ఇటీవల వచ్చారు. ఆ నేతల రాకవల్ల ఇప్పటికే వైసీపీలో కొనసాగుతున్న నేతల మధ్య పొరపొచలు ఏర్పడే పరిస్థితులు కనిపిస్తున్నాయి.

స్వపక్షంలోనే వైరీ వర్గం....?

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి ఏకంగా 22 మంది ఎమ్మెల్యేలు టీడీపీలోకి వలస వచ్చారు. ఇంత పెద్ద ఎత్తున్న ఎమ్మెల్యేలు అధికార పక్షంలోకి వలసలు వెళ్లడం ప్రధాన ప్రతిపక్షమైన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఇబ్బందికర వాతావరణమైతే ఈ వలసవచ్చిన నేతలతో అధికార పక్షానికి పెద్ద సవాల్ కూడా అని చెప్పవచ్చు. ఇలా వలస వచ్చిన ఎమ్మెల్యేల వల్ల టీడీపీలో ఒకటి, రెండు చోట మినహా ప్రతిచోట ఆధిపత్య పోరు కొనసాగుతోంది. ఈ వలస వచ్చిన ఎమ్మెల్యేలకు ఇప్పటికే టీడీపీలో ఉండి గత సార్వత్రిక ఎన్నికల్లో వారికి ప్రత్యర్థులుగా పోటీచేసి ఓడిపోయిన వారు ఉండటమే ఇందుకు ప్రధాన కారణం. అంతేకాకుండా కొన్ని జిల్లాలలో వైసీపీ నుంచి వచ్చిన నేతలకు టీడీపీలో ఉన్న నేతలకు పాతగొడవలు కూడా అధికార పార్టీలో ఆధిపత్య పోరుకు బీజం వేస్తున్నాయి. ఇలా జిల్లాల వారీగా చూస్తే ఈ పరిస్థితి మనకు అవగతమవుతుంది. కర్నూలు జిల్లాలో నంద్యాల ఎమ్మెల్యే భూమా నాగిరెడ్డి టీడీపీలో చేరారు. అప్పటికే ఆ ప్రాంతం నుంచి టీడీపీలో ఉన్న శిల్పా మోహన్‌రెడ్డికి ఆయనకు మధ్య ప్రతి విషయంలో ప్రచ్ఛన్న యుద్ధం సాగేది. చివరకు ఈ పోరువల్ల టీడీపీని శిల్పా మోహన్‌రెడ్డి వీడి వైసీపీలో చేరారు. ఇక కర్నూలు ఎమ్మెల్యే ఎస్వీ మోహన్‌రెడ్డి టీడీపీలో చేరికతో అప్పటికే తెలుగుదేశం పార్టీలో కొనసాగుతున్న టి.జి.వెంకటేష్ గుర్రుగా ఉన్నారు. అయితే టి.జి.వెంకటేష్‌కు ఇటీవల రాజ్యసభ సభ్యుడిగా చంద్రబాబు ఎంపిక చేశారు. దీంతో టి.జి.వెంకటేష్ కొంతశాంతించారు అన్న వాదనలు వినిపిస్తున్నాయి. కానీ కర్నూలు నగరంలో ఆధిపత్యం విషయంలో టి.జి. వెంకటేష్, ఎస్వీ మోహన్‌రెడ్డి మధ్య సయోధ్య కుదురుతుందా అన్న దానిపై ఇంకా సందేహాలు లేకపోలేదని కర్నూలుజిల్లా టీడీపీ నేతలు వ్యాఖ్యనిస్తున్నారు. ఇక అనంతపురంజిల్లాలో జె.సి. బ్రదర్స్ రాకతో అటు పరిటాల సునీత, ఇటు ఎమ్మెల్యే ప్రభాకర్ ఛౌదరికి గిట్టడంలేదు. వారి మధ్య గ్రూపు పోరు, ఆధిపత్య పోరు టీడీపీని కుదిపేస్తోంది. ఇటీవల జె.సి.బ్రదర్స్‌కు ఎమ్మెల్యే ప్రభాకర్ ఛౌదరికి మధ్య విభేదాలు తీవ్రమైన విషయం తెలిసిందే. ఇక కడపజిల్లాలో ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి రాకతో ఎప్పటినుంచో టీడీపీలో కొనసాగుతున్న రామసుబ్బారెడ్డికి మధ్య ఆధిపత్య పోరు తీవ్రమైంది. ఈ రెండు కుటుంబాల మధ్య తొలి నుంచి ఫ్యాక్షన్ తగాదాలున్నాయి. దీంతో ఈ విభేదాలు ఇరువురు నేతలు ఒకే పార్టీలో కొనసాగడంతో ఇంకా తీవ్రమయ్యాయని టీడీపీ వర్గాలే



వ్యాఖ్యనిస్తున్నాయి. ఇక గుంటూరు జిల్లా విషయానికి వస్తే రాష్ట్రవిభజన అనంతరం కాంగ్రెస్‌ను వీడి టీడీపీలోకి వచ్చిన ఎంపీ రాయపాటి సాంబశివరావు పదవుల విషయంలో పార్టీ నాయకత్వంపై అసంతృప్తి వ్యక్తంచేశారు. టీటీడీ ఛైర్మన్ పదవుల విషయంలో రాయపాటి సాంబశివరావుకు టీడీపీ సీనియర్‌నేత మురళీ మోహన్‌కు మధ్య వివాదం మొదలైంది. ప్రతిష్టాత్మక తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) బోర్డు ఛైర్మన్ పదవి కోసం తెలుగుదేశం పార్టీలో వీరి మధ్య చిచ్చు మొదలైంది. ఛైర్మన్ పదవి తనకే ఇవ్వాలని ఎంపీ రాయపాటి సాంబశివరావు పట్టుబట్టారు. చివరకు ఆయన తన ఎంపీ పదవికి కూడా రాజీనామా చేసేందుకు సిద్ధం అయ్యారు. కడప జిల్లా టీడీపీలో లింగారెడ్డి, వరదరాజులరెడ్డి గ్రూపులు ఉన్నాయి. వరదరాజులరెడ్డి కాంగ్రెస్ పార్టీని వీడి టీడీపీలో చేరిన విషయం తెలిసిందే. అదే విషయంలో అనంతపురంజిల్లా కదిరి ఎమ్మెల్యే చాంద్‌భాషాకు అదే నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ కొనసాగిన వ్యక్తికి విభేదాలు తీవ్రమయ్యాయి. చాంద్‌భాషా కూడా వైసీపీని వీడీ టీడీపీలో చేరిన విషయం తెలిసిందే. ఇలా ప్రతిజిల్లాలో టీడీపీలో ఇప్పటికే కొనసాగుతున్న నేతలకు వైసీపీ నుంచి వలస వచ్చిన ఎమ్మెల్యేలకు మధ్య ఆధిపత్య పోరు కొనసాగుతోంది.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.22, DOOR NO. 8-2-293/82/A/22, ROAD NO. 5, JUBILEE HILLS, HYDERABAD-33, TELANGANA. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO 22, DOOR NO.8-2- 293/82/A/22, ROAD NO. 5, JUBILEE HILLS HYDERABAD-33, TELANGANA. PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.22, DOOR NO. 8-2- 293/82/A/22,ROAD NO. 5, JUBILEE HILLS, HYDERABAD-33, TELANGANA. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044·